


www.voodayam.com
Estd.1999

# వుదయం




హైదరాబాద్ | శనివారం, డిసెంబర్ 6, 2025 | VOODAYAM TELUGU DAILY | సంపుటి : 26 | సంచిక : 270 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal www.voodayam.com Followus on Social Media : /voodayam

## భారత్‌కు ఇంధన సరఫరా కొనసాగిస్తాం



- సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతాం
- 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే..
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

12లో

ఉగ్రవాదంపై పోరుకు కలిసి నడుస్తాం ప్రధానమంత్రి నరేంద్రమోదీ

## పుతిన్‌తో విందుకు థరూర్‌కు పిలుపు !

### రాహుల్‌కు అందని ఆహ్వానం

**న్యూ ఢిల్లీ :** భారత్‌లో పర్యటిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విందు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలకు ఆహ్వానం లభించలేదు. కానీ, ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌కు ఆహ్వానం అందడం గమనార్హం. దీనిపై థరూర్ స్పందిస్తూ.. విపక్ష నేతను ఆహ్వానించని విషయం తనకు తెలియదని, తాను తప్పకుండా హాజరవుతానన్నారు. ఏ ప్రాతిపదికన ఆహ్వానం పంపించారోననే విషయం కూడా తనకు తెలియదన్నారు. =ఇటీవల కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా ఆయన వ్యాఖ్యలు చేస్తుండ డంతో సొంత పార్టీ నుంచి విమ ర్శ లు వ స్తున్నాయి. అయితే, గతంలో ఐ క్యరాజ్య స మి తిలో దౌత్యవేత్తగా విధులు నిర్వర్తించిన థరూర్‌కు రష్యా అధికారులతో అనుబంధం ఉండడంతోనే ఈ విందుకు ఆహ్వానం అంది ఉండవచ్చని తెలుస్తోంది.



12లో

## కేటీఆర్ కడుపునిండా విషమే



- సిరీస్ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆర్ కాదా?
- అయ్య ముఖ్యమంత్రిగా, కొడుకు మంత్రిగా వేల ఎకరాలు ధారాదత్తం చేశారు
- హిల్ట్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి కౌంటర్

12లో

## ఫ్యూచర్ సిటీలో ఏఐ యూనివర్సిటీ

### ఏఐ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుకు ఆస్ట్రేలియాతో కీలక ఒప్పందం

- సీఎం రేవంత్‌రెడ్డి కృషితోనే రాష్ట్రానికి విదేశీ విశ్వవిద్యాలయం
- 'డిజిటల్ ఇండియా'కు తెలంగాణ ముఖ ద్వారం
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

12లో



## ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సందేశం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందనలు

12లో





# ఉస్మానియాకు అడుగులు

### అభివృద్ధి పనుల్లో విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యం

### ఈ నెలాఖరు నాటికి అభివృద్ధి పనులపై తుది నిర్ణయం

- చారిత్రక భవనాలను సంరక్షిస్తూనే నూతన భవనాల నిర్మాణం
- ఓయూ అభివృద్ధి పనులపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- 10న యూనివర్సిటీని సందర్శించనున్న ముఖ్యమంత్రి

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

ఉస్మానియా యూనివర్సిటీలో (ఓయూ) చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, బోధన సిబ్బంది అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఓయూ అభివృద్ధి పనులపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తొలుత అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం పనులకు సంబంధించిన వివిధ మోడళ్ల పవర్ పాయింట్ ప్రజంటేషన్స్‌ను సీఎం వీక్షించారు. హాస్టల్ భవనాలు, రహదారులు, అకడమిక్ బ్లాక్స్, ఆడిటోరియం నిర్మాణాలకు సంబంధించి పలు మార్పులు చేర్పులను సీఎం సూచించారు. యూనివర్సిటీ పరిధిలోని అటవీ ప్రాంతంలో పనులకు అర్బన్ ఫారెస్ట్రీ నిధులు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం సూచించారు. యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికే ఉన్న జల వనరులను సంరక్షిస్తూనే నూతన జల వనరుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. హాస్టల్, అకడమిక్ భవనాల నిర్మాణం విషయంలో వంద మంది విద్యార్థులుంటే అదనంగా మరో పది శాతం విద్యార్థులకు వసతులు ఉండేలా చూడాలని సీఎం తెలిపారు. విద్యార్థులు, సిబ్బంది భవిష్యత్తులోనూ ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంత మొత్తమైనా ఖర్చు చేసేందుకు వెనుకాడమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని చారిత్రక, వారసత్వ భవనాలను సంరక్షించాలని సీఎం సూచించారు. చారిత్రక ప్రాధాన్యం లేని పురాతన భవనాలకు భారీ మొత్తాలు వెచ్చించి..

మిగతా 12లో...

# విజన్‌కు రూపకల్పన

### 2047 డాక్యుమెంట్ పనులు వేగవంతం

తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో తయారీ సీఎస్ నేతృత్వంలో కసరత్తు



**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌లో సుమారు వెయ్యి మంది ప్రతినిధులకు 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధిని సూచించే ఈ డాక్యుమెంట్ రూపకల్పన వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణరావు నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం, వివిధ శాఖల నుంచి ఇన్ పుట్స్ ఆధారంగా డాక్యుమెంట్‌ను తయారు చేసే ప్రక్రియ వేగవంతం చేశారు. డాక్యుమెంట్ డిజైన్‌కు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈ డాక్యుమెంట్ ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో సిద్ధం చేస్తున్నారు. దీనికి సంబంధించిన సాఫ్ట్ కాపీలు త్వరలో ప్రభుత్వ వెబ్‌సైట్లలో అందుబాటులోకి రానున్నాయి. వివిధ రంగాల, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొనే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో విజన్ డాక్యుమెంట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. దీని కవర్ పేజీలో భవిష్యత్ లో భారత్ ఫ్యూచర్ సిటీలో రూపుదిద్దుకోనున్న సూచనాత్మక నగరం ప్రతిబింబించేలా రూపొందిస్తున్నారు. తెలంగాణను 2047 నాటికి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ఈ విజన్ డాక్యుమెంట్ ప్రధాన ఉద్దేశం. యువత, రైతులు, మహిళల సాధికారత ద్వారా 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకునే దిశగా వ్యూహాలు రచిస్తున్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి ప్రతిభా కేంద్రంగా మార్చేందుకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో పాటు...

మిగతా 12లో...

# వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా

### వాహన, గృహ రుణదారులకు ఊరట..

వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ

రెపో రేటును 0.25 శాతం తగ్గింపు

- 5.5 శాతం నుంచి 5.25 శాతానికి చేరిన వడ్డీ రేటు
- ఆర్థిక వ్యవస్థలోకి లక్ష కోట్ల నగదు పంపిణీకి నిర్ణయం
- దేశ జీడీపీ వృద్ధి అంచనా 7.3 శాతానికి పెంపు
- విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లకు చేరిక




**వుదయం, బిజినెస్ బ్యూరో**

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమిచ్చే దిశగా భారత రిజర్వ్ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. కీలకమైన రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (0.25%) తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ద్రవ్య పరపతి కమిటీ (ఎంపీసీ) సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ తగ్గింపుతో రెపో రేటు 5.5 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గింది. ఈ సందర్భంగా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడు తూ.. ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యతను పెంచేందుకు మరిన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్ల ద్వారా లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. దీనికి అదనంగా 5 బిలియన్ డాలర్ల విలువైన డాలర్-రూపాయి స్వాప్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి 8.2 శాతానికి చేరడం, ద్రవ్యోల్బణం 1.7 శాతానికి పడిపోవడం భారత ఆర్థిక వ్యవస్థకు 'గోల్డెన్ పీరియడ్' అని ఆయన అభివర్ణించారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం వల్లే వృద్ధికి మద్దతుగా వడ్డీ రేట్ల కోతకు అవకాశం లభించిందని వివరించారు. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో దేశ జీడీపీ వృద్ధి అంచనాను కూడా 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. ద్రవ్య విధానంలో తటస్థ వైఖరిని కొనసాగించాలని నిర్ణయించినట్లు మల్హోత్రా స్పష్టం చేశారు. ఆగస్టు, అక్టోబర్ నెలల్లో జరిగిన సమీక్షల్లో ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదని గుర్తుచేశారు. దేశ విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయని, ఇది 11 నెలల దిగుమతులకు సరిపోతుందని తెలిపారు. అయితే, ప్రపంచ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూల అంశాలుగా కొనసాగుతున్నాయని హెచ్చరించారు. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం వల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రయోజనాలను వాణిజ్య బ్యాంకులు...

మిగతా 12లో...



## గ్లోబెల్ సమ్మిట్‌కు విద్యుత్ శాఖ విస్తృత ఏర్పాట్లు

- 2 కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ కేబుల్స్ ఏర్పాటు
- అదనంగా 5 ట్రాన్స్ ఫార్మర్లు... ఒక మొబైల్ డీటీఆర్
- శనివారం నుంచి సదస్సు ముగిసే వరకు దాదాపు 150 మంది సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 వ తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ సజావుగా సాగేందుకు అవసరమైన విద్యుత్ సరఫరా అందించేందుకుగాను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ విస్తృత ఏర్పాట్లు చేసిందని ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ తెలిపారు. 33 /11 కేవీ మీర్ ఖాన్ పేట్ సబ్ స్టేషన్ నుంచి సదస్సు జరిగే ప్రాంతానికి ప్రత్యేకంగా రెండు కిలో మీటర్ల నిడివి కలిగిన డబుల్ సర్క్యూట్ అండర్ గ్రౌండ్ కేబుల్ ను ఏర్పాటు చేసారు. ఒక 100 కేవీఏ, రెండు 160 కేవీఏ, రెండు 315 కేవీఏ కెపాసిటీ లు కలిగిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లను ప్రాంగణం లోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పటు చేసారు. దీనికి తోడు ఒక 315 కేవీఏ కెపాసిటీ కలిగిన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ ను కూడా అందుబాటులో ఉంచారు. సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ డా. నర్సింహులు గారిని సదస్సు కు ఇంచార్జిగా..

మిగతా 12లో...



## వుదయం సంపాదకీయం

# రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?

డాలర్ పడిపోతున్న తరుణంలో ఆ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోవడం అంటే ఆర్థిక దారుణమేనా? డాలర్ బలంగా ఉండి అన్ని దేశాల కరెన్సీలు పడిపోతున్నాయి, ఆ క్రమంలో మన రూపాయి కూడా పడిపోతోందని అనుకున్నా ఒక అర్థం ఉంది.కానీ డాలర్ పతనం అవుతున్నా,
మన రూపాయి విలువ పెరగక పోవడాన్ని ఏ విధంగా చూడాలి? అన్నదే చర్చగా ఉంది. అసలు ఈ విలువ పతనానికి కారణాలు విశ్లేషించడానికి ఆర్థిక నిపుణులకు ధైర్యం చాలడం లేదు. యూపీఏ హయాంలో మన్మోహన్ వంటి ఆర్థిక నిపుణుడు ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో.. రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకును రంగంలోకి దింపి విదేశీ కరెన్సీ విక్రయాలు చేసి రూపాయిని కాస్త బలం పుంజుకునేలా చేశారు. కనీసం పడిపోకుండా ఆపే ప్రయత్నం చేశారు. కానీ ప్రస్తుతం అలాంటి విధానాలను పట్టించుకోవడం లేదు. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపారాలపై ప్రభావం చూపిస్తోంది. పాలకుల వద్ద దీనికి పరిష్కారం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ స్థైర్యాన్ని కొలిచే కీలక సూచీలో ఒకటి కరెన్సీ విలువ.

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్ల ఒత్తిడికి, దేశీయ విధాన పరమైన వైఫల్యాలకు, రాజకీయ–ఆర్థిక అనిశ్చితులకు రూపాయి బలి అవుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. మొన్న రూపాయి విలువ భారీగా పతనం అయింది. డాలర్‌తో పోలిస్తే 90 రూపాయలు క్షీణించి ఆల్ టైం రికార్డ్‌గా నమోదైంది. ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు.

అయినా మన పాలకులు రూపాయి ఎందుకు పడిపోయిందో గుర్తించి కట్టడి చేయాలని ఎందుకు అనుకోరు? విదేశీ మదుపుదారులు స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుం టున్నారు. వాటిని ఇతర చోట్లకు తరలిస్తున్నారు. వారంతా డాలర్ల రూపంలోనే లావాదేవీలు చేస్తారు కాబట్టి డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతోంది. ట్రంప్ బెది రింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా పలు దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవు తున్నాయి. మనపైనా అదే ప్రభావం చూపిస్తోంది. రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌బీఐ చెబుతున్నప్పటికీ అవన్నీ ఉత్తుత్తి ప్రయత్నాలే.. గతంలో రూపాయి పతనం అయిన ప్రతీసారి రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి ఫారిన్ ఎక్సేంజ్‌ని మార్కెట్‌లో రిలీజ్ చేసి రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేది. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆర్‌బీఐ మార్కెట్‌లో ఫారిన్ ఎక్సేంజ్‌గా విడుదల చేసే మొత్తం 11 బిలియన్ డాలర్లకు పడి పోయింది. ఆర్బీఐ విధానాన్ని పరోక్షంగా ప్రభుత్వ విధానంగా చెప్పుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్బీఐ దగ్గర 684 బిలియన్ డాలర్ల ఫారిన్ ఎక్సేంజ్‌లు ఉన్నాయి. అయినా ఆర్‌బీఐ ఇప్పుడు జోక్యం చేసుకోవడం లేదు. ఈ రూపాయి విలువ పతనంలో ఆర్‌బీఐ చర్యలు తీసుకోలేక చేతులు ఎత్తేసింది. ఈ ఏడాది అక్టోబర్ 27తో పోలిస్తే ఇండియన్ రూపీ 3.5 శాతం పడిపోయింది. రూపాయి పతనం చెందుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం రివర్స్‌లో ఆలోచిస్తుంది. నిర్మలా సీతా రామన్ రూపాయి బలహీనపడడం కాదు, డాలరే బలహీన పడుతుందని ప్రకటించారు. పైగా మన దేశ ఎకానమీ ఫండమెంటల్స్ బలంగా బాగానే ఉన్నాయి. గ్లోబల్ పరిస్థితుల వలన రూపాయి పడిపోతున్నదని వాదిస్తున్నారు. అదే నిజమైతే గ్లోబల్‌గానే డాలర్ పరిస్థితి బాగా లేదు. డాలర్ కూడా పతనం చెందుతుంది. మరి ఇలాంటి సందర్భంలో మన రూపాయి విలువ ఎందుకు పడిపోతుందో చెప్పకుండా దాట వేస్తున్నారు. డాలర్‌తో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీ పెరుగుతుంటే, డాలర్ తగ్గుతుంటే ఇండియా రూపాయి మాత్రం ఎందుకు తగ్గుతోంది? దీనిని ప్రభుత్వం ఎందుకు ప్రస్తావించడం లేదు. ఎగుమతులు చేస్తే డాలర్లు వస్తాయి. దిగుమతుల వల్ల డాలర్లు రావు, డాలర్స్ సంపాదిస్తున్న దానికి ఖర్చు పెడుతున్న దానికి ఇన్‌బ్యాలెన్స్ వల్లన డిమాండ్ సప్లై మిస్ మ్యాచ్ అయ్యి రూపాయి పతనం చెందుతుంది. ఈ అసమతుల్యత వల్ల కూడా రూపాయి పతనం అవుతోంది. డాలర్ విలువ పెరుగుతున్న ప్రతిసారీ, భారత్ చెల్లించాల్సిన ఇంధన బిల్లులు అమాంతం పెరుగుతాయి.

దాని ప్రభావం పెట్రోల్, డీజిల్ ధరల రూపంలో ప్రజల జేబులకు నేరుగా తాకుతుంది. ట్రాన్స్‌పోర్టు ఖర్చు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మరింత ముదురుతుంది.

కూరగాయల నుంచి నిర్మాణ సామగ్రి వరకు అన్ని రంగాల ధరలు పైకెక్కుతాయి. రూపాయి పతనం ఒక సంఖ్య మార్పు కాదు. దేశ ప్రజల మీద అదనపు భారం పడుతుంది. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపా రాలపై ప్రభావం చూపిస్తోంది. సామాన్యులకు జేబు గుల్ల అవుతుంది. దిగుమతుల మీద ఆధారపడిన వస్తువుల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. దానివల్ల వాటి రేట్లు పెంచాల్సి వస్తుంది. రూపాయి పతనం వలన ద్రవ్యోల్బణం, దాంతో ధరల పెరుగుదలకు దారితీస్తుంది కొనుగోలు శక్తి తగ్గుతుంది. బలహీనమైన రూపాయి కారణంగా దిగు మతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది. దీనికితోడు ఉపాధి అవకాశాలు కుదించుకుపోవడం, తలసరి ఆదాయం పెరగకపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పోతుండటం, జీవన ప్రమాణాలు పడిపోవడం వంటి మోడీ ప్రభుత్వ విధానాల ఫలితాలు కూడా దేశీయ ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభం వైపు నెడుతున్నాయి. ఈ విధానాలను ప్రతిఘటించి, ప్రత్యామ్నాయం వైపు మళ్లడమే అన్ని సమస్యలకు పరిష్కారం.

# ట్రాన్స్‌జెండర్లు కూడా మనుషులే..!



ఇటీవల సోషల్ మీడియాలో ట్రాన్స్‌జెండర్లు గృహప్రవేశం చేసుకుంటున్న ఒకతన్ని డబ్బులు డిమాండ్ చేసి, ఇవ్వనందుకు అతని తల పగలగొట్టినట్లు చూశాను. అయితే ఆ వీడియో కింద కామెంట్లు చేసిన వారిని చూస్తే మనలో కోపం మాత్రమే కాదు, సమాజం ఎంత వెనుకబడి పోయిందో అర్థమయ్యేలా చేస్తున్నాయి.. తప్పు చేసిన వ్యక్తిని తప్పుపడితే తప్పులేదు. కానీ ఆ ఒక్క సంఘటనను కారణంగా తీసుకుని ఒక మొత్తం వర్గాన్ని అవమానించడం, తిట్టడం, అవమానపడేలా మాట్లాడటం మాత్రం మన వైఫల్యం. ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్ల విషయంలో ఈ ద్వేషం చూస్తే హృదయం కలిచివేసినట్లుంది. వారి జీవితం, వాళ్లు పడే అవమానం, చిన్నప్పటి నుంచే ఎదుర్కొనే బాధలు మామూలు కాదు.. వాళ్ల జీవితంలో ప్రతి మెట్టు పోరాటమే.. నేను వాళ్లు చేసిన పనిని సమర్థించడం లేదు కానీ మనం ఎట్లా ఆలోచించాలి అనేదే ప్రశ్న. చాలామంది.. వాళ్లు ఎందుకు అడుక్కుంటారు, ఏదో ఒక పని చేసుకోవచ్చు కదా? అంటున్నారు.. ఒకవేళ అడుక్కున్నా, వారు ఎందుకట్ల డిమాండ్ చేస్తర.. ఎందుకట్ల అసహ్యంగా ప్రవర్తిస్తరు అని తిట్టుకుంటరు.. నిజమే వారు ఉద్యోగం చేయాలంటే చదువుకోవాలి. కానీ వారికి 10, 12 ఏళ్ల వచ్చేసరికి వాళ్ల ప్రవర్తనను చూసి స్కూల్లో తోటి పిల్లలు వెక్కిరించడం, వాళ్ల శరీరంలో జరిగే మార్పులను అర్థం చేసుకోలేక ఎవరికి వాళ్లు వెక్కిరిస్తే ఏం సమాధానం చెప్పాలో తెలియక ఆ చిన్నపిల్లలు ఎంత బాధ పడతారో ఒకసారన్న ఆలోచించారా? ఇంట్లో తల్లిదండ్రులు సైతం వారిని అర్థం చేసుకోకుండా అవమానకరంగా ఫీల్ అయ్యి వీళ్లనే విసుక్కొని, తిట్టి, కొట్టి ఎంత హింసిస్తారో తెలుసా? ఇలాంటి పరిస్థితుల్లో వాళ్లు చదవగలుగుతారా? ఇదంతా ప్రైమరీ స్కూల్లోనే. ఇంక హై స్కూల్, కాలేజీ వయసు వచ్చేసరికి వాళ్లేంటో వాళ్లకు అర్థమయ్యి అమ్మాయిలాగా తయారైతే తల్లిదండ్రులే బయటికి గెంటేసి ఇంటి నుంచి వెళ్లిపోయేటట్లు చేస్తరు.. ఒకరిని ఇద్దరిని అర్థం చేసుకున్నా, మన స్కూల్, కాలేజీలు వీళ్లను చదవనిస్తాయా? ఇంక బతకడానికి వాళ్లకున్న.. చిన్న చితకా పనులు చేయడం, అడుక్కోవడం లేదా వేశ్య వృత్తి చేయడం. వాళ్ల మొహం చూడడానికే ఇష్టం లేనప్పుడు, వాళ్లకు పని ఎవరిస్తారు? పని దొరకని అడుక్కుంటే, ఎంతమంది డబ్బులిస్తారు? దీంతో గతిలేక వారు మనల్ని ఇబ్బంది పెట్టి చేష్టలు చేసి ఎట్లో ఒకట్ల వాళ్లు డబ్బులు సంపాదించుకుంటారు. అది కూడా కుదరనప్పుడు బెదిరించడం, దబాయించడం చేస్తారు.. ఇది కుదరని వాళ్లు వేశ్య వృత్తి చేస్తారు. మరి తప్పెవరిది? అట్ల పుట్టడం వాళ్ల తప్పు కాదు. ఆడ మగ పుట్టినట్టే వాళ్లు కూడా ప్రకృతి సహజంగా పుట్టారు. కాకపోతే వాళ్లు అల్పసంఖ్యాకులు కాబట్టి వివక్షకు గురవుతారు. వాళ్లని మామూలు మనుషుల్లాగా యాక్సెప్ట్ చేయకుండా, చదువుకోనివ్వకుండా, పనివ్వకుండా ఉన్నంతవరకు వాళ్లను తిట్టే హక్కు ఎవరికీ లేదు. వారిపై ఈ వివక్షను తగ్గించాలంటే, తల్లిదండ్రులు.. పిల్లలకు చిన్నప్పటి నుంచే వాళ్లు కూడా మామూలు మనుషులేనన్న స్పృహ కలిగించాలి. పాఠ్య పుస్తకాల్లో సెక్స్‌కి తోడుగా జెండర్ గురించి కూడా పూర్తి అవగాహన కలిగించాలి. వాళ్ల తల్లిదండ్రులకు కూడా కౌన్సెలింగ్ చేయాలి. వాళ్లని మామూలు మనుషులుగా చూడటం జనాలకు అలవాటవ్వాలి. దానికోసం వాళ్లకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. వారికి స్కూల్లో, కాలేజీల్లో, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉండాలి. ఉద్యోగాలు కల్పిస్తున్న ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వాలు రాయితీలు కల్పించాలి. అలాగే వాళ్ల కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థలను ఎక్కువ ప్రోత్సహించాలి. ఇవన్నీ మొదలు పెట్టడానికి కొన్నేళ్లు పడుతుంది. మొదలుపెట్టిన తర్వాత మామూలైపోయి సమాజంలో కలిసి పోవడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది. కానీ మొదలు పెట్టడం ముఖ్యం. చిన్నప్పుడు దొంగతనం చేసి, పెద్దైనాక గజదొంగగా మారిన సినిమాలు తీస్తే ఆ క్యారెక్టర్‌ని సింపతీతో ఆదరిస్తారు కానీ, లేత వయసు నుంచే అందరి చేత వివక్షకు, దూషణలకు గురై, బతకడానికి గతి లేక ఇలాంటి పనులు చేసే మనుషులను సోషల్ మీడియాలో తన్ని తరిమేయాలని, వీళ్లంతా ఇంతేనని జనాలు కామెంట్స్ పెట్టడం విషాదం. వాళ్లు కూడా మనుషులే, మానవత్వానికి అర్హులే. ప్రకృతి వైవిధ్యాన్ని మాత్రమే సృష్టిస్తుంది. మనుషులే వివక్షను సృష్టిస్తారు.

# కార్మిక చట్టాల ప్రక్షాళన నిజమెంత?

కొత్తగా ప్రారంభించిన టాల్కం పౌడర్ కంపెనీ యాడ్‌లాగా 29 కార్మిక చట్టాలు ముసలివైపోయాయి. కాబట్టి వాటి స్థానంలో ఈ నాలుగు కొత్త ‘కోడ్’లను ముస్తాబు చేసినట్లు సర్కార్ వారి ప్రవచనాలను ప్రతిధ్వనిస్తున్నారు. దాని పొట్ట విప్పి చూస్తే లోపల ఎన్ని పురుగులున్నాయో, వారి వాదన ఎంత బోలైనదో తెలుస్తుంది. ప్రధాన విషయమేమిటంటే, ‘‘పాశ్చాత్య ఆలోచనలను’’ మోడీ సర్కార్ ప్రక్షాళన చేసిందని అధికారగణం చెప్పేది కేవలం ‘మనువు’ కోసమే! లేబర్ కోడ్‌లు అమలైన తర్వాతుండే మన పరిస్థితే నేడు పశ్చిమ దేశాల్లో, వాటికి పశ్చిమానున్న అమెరికాలో ఉండేది. ప్రజాస్వామ్య దేశాలని వాటికున్న ‘‘టాగ్‌లైన్’’ వల్లా, విస్తారంగా కార్మికులు పాల్గొనేలా చేయగలగడం వల్ల కొన్ని హక్కులు సాధించుకోగలుతున్నారు. నిలబెట్టుకోగలుగుతున్నారు. ప్రభుత్వ అధికార్లు ప్రభుత్వం చెప్పినట్లే వినాల్సి రావచ్చు. అంత మాత్రం చేత సాష్టాంగ పడాల్సిన పనిలేదు. ఇటువంటి ఒక ‘వకాల్తాదారు’ గురించి రెండు మాటలు. పాలకులతోపాటు ఇటువంటి ఛోటా, బడా అధికారులంతా కలిసి ఎంతోమంది కార్మికులకు కుతర్కం బోధిస్తున్నారు. మను ధర్మమనేది మనందరి ధర్మంగా అర్థం చేయించాలని చూస్తున్నారు. 1980 దశకం చివరిలో ఇద్దరు, ముగ్గురు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) ఐఏఎస్ అధికారులైన లేబర్ కమిషనర్లు తమది కార్మిక శాఖే గాని యజమానులశాఖ కాదని బల్లగుద్ది చెప్పి మరీ కార్మికుల పక్షాన నిలబడ్డ తీరు ఈ రచయిత సొంత అనుభవం. ఉదారవాద విధానాల రాకతో ఈ స్థితి లేకుండా పోయింది. మోడీ సర్కార్ ‘పాశ్చాత్య ఆలోచనల’ను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ లేబర్ కోడ్‌లు తెచ్చిందట! కార్మికోద్యమాల గురించి అలాంటి నిరక్షరాశ్యులైన అధికారులకు తెలుస్తుందని అనుకోలేం! చరిత్ర గురించిగాని, కనీసం భూగోళం గురించిగాని వీరికి తెలియకపోవడం మన ప్రారబ్ధం! పారిశ్రామిక విప్లవం తరువాత క్రమంగా ఆధునిక పరిశ్రమలు వెలిసింది ఐరోపాలోనే. అంటే మనకి పశ్చిమానే! తమ ఉపాధిని దెబ్బతీసే (కార్డింగ్) యంత్రాల విధ్వంసేసిన ‘లుడ్డైట్’ ఉద్యమం దాదాపు అర్ధశతాబ్దం పాటు కుదిపేసింది ఇంగ్లండ్‌ని! తమ సీఆర్‌పీసీని సవరించి మరీ యంత్ర విధ్వంసాన్ని కూడా ఉరిశిక్ష కేటగిరీలో చేర్చింది. డజన్ల మంది ఆ ఉపాధి పోయిన కార్మికులను ఉరేసింది. కార్మికులు సుదీర్ఘ మిలిటెంటు పోరాటాలు జరిపి రక్తమోడ్చారు. చట్టాలు సాధించారు. ఆ పశ్చిమాదినే! ఆ తర్వాత తమ ప్రధాన శత్రువులు యంత్రాలు కాదు, యంత్ర యజమానులని కార్మిక వర్గం గుర్తించింది ఆ పశ్చిమాదినే! 8 గంటల పని దినం కావాలని పోరాడితే అనేక మంది బలైంది మనకి పశ్చిమానున్న అమెరికాలోనే! ఆస్తితో సంబంధం లేకుండా సార్వత్రిక ఓటు హక్కు కావాలని దాదాపు 30 ఏండ్లు పోరాడి అమల్లోకి తెచ్చుకుంది ఇంగ్లండులోని ‘ఛార్టిస్టు’ ఉద్యమం. అందుకే లాలాలజపతి రాయైనా, బాలగంగాధర తిలక్ అయినా ఆ పోరాట స్ఫూర్తితోనే మన దేశంలో కార్మిక హక్కుల కోసం పోరాడారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మన దేశంలో పారిశ్రామికీకరణ వేగంగా విస్తరించింది. ఏ శిక్షణాలేని వారిని నేరుగా పొలాల్నుండి తెచ్చి ఫ్యాక్టరీల్లో రిక్రూట్ చేసుకున్నారు. ప్రమాదాల్లో అంగ వైకల్యామో, మరణాలో సంభవించేవి. పరిహారం కోసం పెద్దఎత్తున పోరాటాలు జరిగాయి. పర్యవసానంగా వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చట్టం (1923) వచ్చింది. దీనికి స్ఫూర్తి ఇదే పేరుతో ఇంగ్లండులో ఉన్న 1897 నాటి చట్టం, జర్మనీలోని సాంఘిక బీమా చట్టాలు. అందుకే భారత కార్మిక వర్గం పడమటికి చూసింది. చూసి నేర్చుకుంది. నేర్చుకుని పోరాడింది. బుడిబుడి నడకల భారత కార్మికోద్యమం సాధించిన మొదటి కార్మిక చట్టం అది. ఒక్క పడమటి కేంటి, కార్మికవర్గ పోరాటాలు విజయం సాధించిన దిక్కుకెల్లా భారతదేశ కార్మికవర్గం చూసింది. కార్మికవర్గమే అధికారంలోకి వచ్చిన సోవియట్ వైపు రవీంద్రనాథ్ టాగూర్ నుండి నెహ్రూ వరకూ ఆ కార్మికవర్గ రాజ్యం వైపే ఆశతో చూశారు. 1920 ఏఐటియుసి ఆవిర్భావ సభలో లాలాలజపతిరాయి ప్రారంభోపన్యాస పాఠం చదివిన వారికి ఆయన మీదా అప్పుడే పుట్టిన సోవియట్ కార్మికవర్గ రాజ్య ప్రభావముందని తెలుసుకోగలరు. ఆయన నిర్దిష్టంగా సోవియట్ పేరు ఎత్తకపోయినా, ‘ప్రాచీన భారత వర్ష’ లాంటి మాటలు వాడినా మనుధర్మం గురించో, శుక్రనీతి గురించో మాట్లాడలేదు. స్పష్టమైన వర్గభాషే లాలాజీ వాడారు. భారతీయ పెట్టుబడి కార్మికుల ప్రయోజనాలు పట్టించుకోకుండా, వారి పేదరికం పట్టించుకోకుండా, వారి పిల్లల చదువుగురించి పట్టించుకోకుండా ఉంటే ప్రజల మద్దతు దొరకదు. ‘దేశభక్తి’ గురించి చేసే ఉపన్యాసాలన్నీ నిరుపయోగ మవుతాయి అన్నారు లజపతిరాయి. అందుకని, మైడియర్ కార్మికశాఖాధికారీ! మీరు ‘ప్రక్షాళన’ చేయాలనుకుంటున్నది ఏ పాశ్చాత్య ఆలోచనలను? మీకు అర్థం కావాల్సింది మరో ముఖ్యమైన పాయింటుంది. మోడీ అండ్ కో కూడా తమ స్ఫూర్తి కోసం, పశ్చిమ దిక్కుకే చూస్తున్నారు. అయితే ఆ చూపు ‘ఫ్యూరర్’ జర్మనీ వద్దా, బెనిటిలో ముస్సోలినీ వద్దే ఆగిపోయాయి. మోడీకి వారిద్దరూ ఆదర్శమూర్తులు. ముస్సోలినీ ఖాకీ నిక్కర్లు, హిట్లర్ గ్యాస్ ఛాంబర్లు అనుసరణీయ నమూనాలు. అటువంటి ‘పాశ్చాత్య ఆలోచనలను’ భారత కార్మికవర్గం ప్రతిఘటిస్తుంది. కార్మికశాఖ అధికారులు కొందరు తమ మెదళ్లను కోల్డ్ స్టోరేజీలో పెట్టి ప్రభుత్వ ‘కమాండ్లను’ మాత్రం ‘రిసీవ్’ చేసుకునే రోబోల్లాగా ప్రవర్తిస్తున్నారు. ‘ఏఐ’ కాలంలో ఉన్నాం కదా! కనీస వేతనాలను నిర్ధారించారట! అవి గౌరవప్రదమైన జీవనానికి దారితీస్తాయట! సకాలంలో వేతనాలు, బోనసులు చెల్లిస్తారట. ఆశ్చర్యకరమైన విషయమేమంటే వాళ్లే తుమ్మి, వాళ్లే శతాయిస్సు అనుకోవడం చూస్తే దేంతో నవ్వాలో తెలీడం లేదు. కేంద్రం నిర్ణయించిన జాతీయ స్థాయి కనీస వేతనం కన్నా తక్కువ ఏ రాష్ట్రంలో ఇవ్వ కూడదట! నేషనల్ ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్ రోజుకి రూ.178. అంటే నెలకు రూ.5,340. ఒక కార్మికుడి కుటుంబంలో నలుగురు సభ్యులుంటే రోడ్డు పక్కన బండి మీద రెండు పూటలా ఒక్క ప్లేటు ఇడ్లీ తిన్నా నెలకు రూ.8,400 అవుతుంది. ఇడ్లీలు మాత్రమే తినే కార్మికులు ఏమి చాకిరీ చేయగలరు? వారి పిల్లలు ఏమి చదువులు చదువగలరు. ఏ రాష్ట్రమూ ఆ రూ.178 కంటే తక్కువియ్యకూడదంటే రూ.180 ఇచ్చినా అంతకంటే ఎక్కువే కదా?! వాస్తవానికి 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (1957)లో నిర్ణయించిన వేతనానికి ఒక పునాది ఉంది. ఆ తర్వాత రాప్టకాస్ బ్రెట్ట్ కేసులో ‘సుప్రీం’ తీర్పునకు ఒక అర్థముంది.

ఇపుడీ రూ.178కి పునాదేమిటో ఆ ‘బ్రహ్మదేవుడికే’ తెలియాలి. ఇదంతా గౌరవప్రదమైన జీవితానికి ఎలా దారితీస్తుందో ఆ కార్మిక శాఖ అధికారికే తెలియాలి. ఓవర్‌టైమ్ వేతనం రెట్టింపు కట్టివ్వాలని ఇపుడేదో ఈ కోడ్‌లలో ఉన్నట్టు చెప్పడం మరీ ఆశర్యం. ఇప్పటికే ఉన్న ఈ రూల్‌ను ఎన్ని యాజమాన్యాలు అతిక్రమించడం లేదు? వారికేమి శిక్షలు విధించారో అటు కేంద్ర సర్కారు వద్దగాని, ఇటు భజన చేసే

# కులవ్యవస్థను ధిక్కరించిన ధీశాలి



స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో ‘‘భామ్ జయంతి’’ లేదా ‘‘సమానత్వ దినం’’ పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. 14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు.

29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి ‘‘బాబా సాహెబ్’’ అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి ‘‘బహిష్కృత్ హితకరిని సభ’’ అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు.

దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు. అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం.

కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను అర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

# భారత రాజ్యాంగ పితామహుడు - డా: బి ఆర్ అంబేద్కర్

స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో “భామ్ జయంతి” లేదా “సమానత్వ దినం” పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. డాక్టర్: బి ఆర్ అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం:

14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు.

భారత రాజ్యాంగ పితామహుడు:

భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

అసాధారణ సామాజిక కార్యకర్త అంబేద్కర్: భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి “బాబా సాహెబ్” అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి “బహిష్కృత్ హితకరిని సభ” అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు. అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం. కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను అర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

# ఉప్పు సత్యాగ్రహంలో తొలి భారతీయ మహిళ ఆచంట రుక్మిణమ్మ

*డిసెంబర్ 6...ఆచంట రుక్మిణమ్మ (రుక్మిణీ లక్ష్మీపతి) వర్ధంతి*

.................................

.ఆచంట రుక్మిణమ్మ, రుక్మిణీ లక్ష్మీపతి పేరుతో ప్రసిద్ధి చెందిన ఆమె, భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ మహిళా యోధురాలిగా, సామాజిక సేవకురాలిగా, మరియు రాజకీయ నాయకురాలిగా తన స్థానాన్ని ఏర్పరచుకున్నారు. సామాజిక న్యాయం, మహిళా సాధికారత, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైంది.

### ప్రారంభ జీవితం

రుక్మిణీ లక్ష్మీపతి 1892 డిసెంబర్ 6న, తమిళనాడులోని మధురైలో జన్మించారు.

ఆమె ఒక జమీందారీ కుటుంబంలో పుట్టి పెరిగారు. చెన్నైలోని ప్రెసిడెన్సీ గర్ల్స్ స్కూల్‌లో చదువుకొని, మద్రాసు క్రైస్తవ కళాశాల (మద్రాసు క్రిస్టియన్ కాలేజీ) నుండి బి.ఎ డిగ్రీ పొందారు. రుక్మిణీ లక్ష్మీపతి వివాహం లక్ష్మీపతితో జరిగింది, ఈ కారణంగా ఆమె పేరు "రుక్మిణీ లక్ష్మీపతి"గా మారింది.

### స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్ర...

మహాత్మా గాంధీ, సరోజినీ నాయుడు, రాజగోపాలాచారి వంటి నేతల ప్రభావంతో రుక్మిణీ లక్ష్మీపతి స్వదేశీ ఉద్యమంలో చేరారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న మొదటి భారతీయ మహిళగా చరిత్రకెక్కారు. ఈ సందర్భంగా ఆమె అరెస్ట్‌కు గురయ్యారు. ఖాదీ వాడకాన్ని ప్రోత్సహిస్తూ, విదేశీ వస్త్రాలపై బహిష్కరణ ఉద్యమాన్ని విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు.

### రాజకీయ ప్రస్థానం

1923లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.1934లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికయ్యారు.**సామాజిక సేవ మరియు సంస్కరణలు**

బాల్యవివాహాల రద్దు, స్త్రీ విద్యావృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. వితంతు

వివాహాలను ప్రోత్సహిస్తూ సమాజంలో స్త్రీలకు కొత్త ఆశలు నింపారు. నిరుపేదల కోసం ఆస్పత్రులు, విద్యాసంస్థలు నెలకొల్పడంలో ముఖ్య పాత్ర పోషించారు.

### ముఖ్య ఘట్టాలు

ఉప్పు సత్యాగ్రహంలో తొలి భారతీయ మహిళగా, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమంలో తొలి మహిళగా అరెస్టైన రుక్మిణీ లక్ష్మీపతి పేరు చరిత్రలో నిలిచి పోయింది. తమిళనాడు రాజకీయాల్లో తొలి మహిళా నేత: మద్రాసు శాసనసభకు ఎన్నికైన మొదటి మహిళల్లో ఒకరు. చేనేత మరియు ఖాదీ పరిశ్రమల అభివృద్ధికి విశేష కృషి చేశారు.


### మరణం

1951లో రుక్మిణీ లక్ష్మీపతి మరణించారు. కానీ ఆమె విజయాలు, సాధనాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. చెన్నైలోని ఎగ్మోర్ ప్రాంతంలో ఉన్న మార్షల్ రోడ్డుకు ఆమె పేరు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమె జన్మదినాన్ని అధికారికంగా గుర్తించి, కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

రుక్మిణీ లక్ష్మీపతి భారతదేశానికి మాత్రమే కాదు, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన ఓ మహానుభావురాలు. స్వాతంత్ర్యం కోసం ఆమె చేసిన త్యాగాలు, సామాజిక సేవల కోసం చూపిన నిబద్ధత, మహిళల కోసం చేసిన కృషి మనకు ఎప్పటికీ ప్రేరణ. తరతరాల వారికి ఆమె జీవితం పాఠం, మార్గదర్శనం.

**రామ కిష్టయ్య సంగన భట్ల..**

# ప్రతి పౌరునికి సమన్యాయం జరగాలి



రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగబద్ధం చేశారు. భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించుకున్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయా లను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితం గానే ప్రపంచం లోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి. కృపలానీ, డా.రాజేంద్రప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారు చేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతి రాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్థ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయ వవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగు తున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకుపునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలామంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయవాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించగలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచం లోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్య యుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల

# సుదీర్ఘ ప్రయాణానికి చైనా ఎయిర్‌లైన్స్ శ్రీకారం




చైనా ఎయిర్‌లైన్ విమానం గురువారం ఉదయం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. గ్లోబల్ టైమ్స్ అందించిన వివరాల ప్రకారం చైనా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ విమానం ఎంయూ745 షాంఘై పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ వైపు బయలుదేరింది. చివరికి అది అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్ చేరుకుంటుంది. సుమారు ఇరవై వేల కిలోమీటర్లు ప్రయాణించే ఈ విమానం తూర్పు, పశ్చిమ గోళార్థాలతో పాటు ఉత్తర, దక్షిణ గోళార్థాలను కూడా దాటుతుంది. ప్రపంచంలో ఒక వైపు (వన్ వే) సుదీర్ఘ ప్రయాణం సాగించే విమానంగా ఇది రికార్డు సృష్టించబోతోంది. దీని ద్వారా చైనా, దక్షిణ అమెరికా మధ్య ప్రయాణ కాలం నాలుగు గంటలకు పైగా తగ్గుతుంది. వారానికి రెండు సార్లు ప్రయాణించేలా దీని షెడ్యూల్‌ను రూపొందించారు. షాంఘై నుంచి దక్షిణ అమెరికాలోని ప్రధాన నగరాలకు ఇప్పటి వరకూ నేరుగా విమాన సర్వీసులు లేవు. ఆ లోటును ఈ విమానం భర్తీ చేస్తుంది. విమానం తన ప్రయాణంలో మూడు ఖండాలను అనుసంధానించడం విశేషం. ఈ కొత్త మార్గం దక్షిణ కారిడార్‌ను ఉపయోగించుకొని మధ్యలో ఆక్లాండ్‌లో ఆగుతుంది. మొత్తంమీద ఈ మార్గం ప్రయాణ సమయాన్ని 30 నుంచి 25 గంటలకు తగ్గిస్తుంది.

## ఆ విషయంలో ప్రపంచ దేశాలు మమ్మల్ని అనుసరించాలి

పదహారేళ్ల కన్నా తక్కువ వయసున్న వారు సోషల్ మీడియా వాడకుండా నిషేధిస్తూ చట్టం తెచ్చిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. డిసెంబర్ 10 నుంచి అమలుకు సిద్ధమైన విషయం తెలిసిందే. గడువుకు ముందే ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మొదలైన సోషల్ మీడియాల్లో అక్కడి పిల్లలను మెటా బ్లాక్ చేస్తోంది. పిల్లలను సోషల్ మీడియాలకు దూరంగా ఉంచడానికి తాము తీసుకుంటున్న చర్యలను ప్రపంచ దేశాలు అనుసరించాలని ఆస్ట్రేలియా ఇంటర్నెట్ రెగ్యులేటరీ సూచించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలనే నిర్ణయం గురించి మొదట తాను ఆందోళన చెందానని.. కానీ ఈ విధానాన్ని చాలామంది తల్లిదండ్రులు ఆహ్వానిస్తుండడంతో తన ఆలోచనను మార్చుకున్నానని ఇ-సేఫ్టీ కమిషనర్ జూలీ ఇన్మాన్ గ్రాంట్ పేర్కొన్నారు. దేశంలోని పిల్లలపై సోషల్ మీడియా బ్యాన్ విధించడాన్ని ప్రపంచదేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని.. ఈ విషయంలో అన్ని దేశాలకు ఆస్ట్రేలియా ఉదాహరణగా నిలవనుందన్నారు. పిల్లల ఖాతాలు బ్లాక్ చేస్తున్న నేపథ్యంలో అందులో ఉన్న ఫొటోలు, ఇతర డేటాను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా సోషల్ మీడియా సంస్థలు వారికి సూచించాయి.

# అగ్ర దేశంలో టెర్రర్ అటాక్‌కు స్కెచ్.. కారు నిండా గన్స్‌తో పాక్ సంతతి వ్యక్తి

భారతదేశ రాజధాని ఢిల్లీలో టెర్రర్ అటాక్ మాదిరిగానే అగ్రరాజ్యం అమెరికాలో అతి పెద్ద ఉగ్ర కుట్ర బయటపడింది. డెలావేర్ యూనివర్సిటీలో చదువుతున్న పాకిస్తాన్‌కు చెందిన లుఖ్మాన్ ఖాన్ (25) అనే వ్యక్తి కాల్పులకు పక్కా స్కెచ్ చేశాడు. అతని కారులో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, ప్లాన్ అమలు చేసేందుకు సిద్ధం చేసుకున్న నోట్‌బుక్ స్వాధీనం చేసుకున్నట్లుగా యూఎస్ న్యాయశాఖ అధికారికంగా ప్రకటించింది. కాగా, యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్ విద్యార్థి అయిన లుఖ్మాన్ ఖాన్ నవంబర్ 24న తన కారులో అనుమానాస్పదంగా కూర్చుని ఉండడాన్ని అక్కడి స్థానిక పోలీసులు గుర్తించారు. దీంతో అతని దగ్గరకు వెళ్లి విచారించి అతడి కారును చెక్ చేయగా కళ్లు బైర్లు కమ్మాయి. డిక్కీలో 357 క్యాలిబర్ హ్యాండ్‌గన్, 27 రౌండ్లతో లోడ్ చేసిన మూడు అదనపు మ్యాగజైన్లు, 9ఎంఎం గ్లాక్ మ్యాగజైన్, ఒక బాలిస్టిక్ ప్లేట్, ఒక చేతితో రాసిన నోట్‌బుక్ లభించాయి. హ్యాండ్‌గన్‌కు మైక్రో ప్లాస్టిక్ కన్వర్షన్ కిట్ అమర్చబడి ఉండటంతో అది సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌లా పని చేస్తుందని పోలీసులు గుర్తించి లుఖ్మాన్ ఖాన్‌ను అరెస్ట్ చేశారు. స్పాట్‌లో దొరికిన ఓ నోట్‌బుక్‌లో సంచలన విషయాలు తెలిశాయి. నిందితుడు లుఖ్మాన్ ఖాన్ అటాక్ ఎలా చేయాలో అందులో క్లియర్‌గా రాశాడు. దాడికి ఉపయోగించే ఆయుధాలు, దాడి తర్వాత ఎలా తప్పించుకోవాలి లాంటి విషయాలను అందులో నోట్ చేసుకున్నాడు.

# ఉక్రెయిన్ చిన్నారులపై 'ఐరాస'లో తీర్మానం..

యుద్ధం మొదలు ఉక్రెయిన్ నుంచి బలవంతంగా తరలించిన చిన్నారులను రష్యా వెంటనే తిరిగి అప్పగించాలంటూ ప్రవేశపెట్టిన ఓ ముసాయిదా తీర్మానాన్ని ఐరాస జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. యూఎన్‌జీఏలో మొత్తం 193 సభ్యదేశాలు ఉండగా.. 91 దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా.. 12 వ్యతిరేకించాయి. భారత్, బ్రెజిల్, చైనా, ఈజిప్టు తదితర 57 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.

చిన్నారులపై యుద్ధ ప్రభావాల గురించి తీర్మానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 2014 నుంచి కుటుంబాలకు దూరమైన ఉక్రెయిన్ పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించింది. రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌కు, రష్యాకు బలవంతంగా తరలించిన పిల్లల గురించి ప్రస్తావించింది. వారిని వెంటనే సురక్షితంగా, బేషరతుగా తిరిగి అప్పగించాలని, ఇటువంటి కార్యకలాపాలను వెంటనే నిలిపేయాలని రష్యాను డిమాండ్ చేసింది. బలవంతపు తరలింపులకు కారణమైన వారిపై అంతర్జాతీయ చట్టం ప్రకారం దర్యాప్తు చేయాలని పేర్కొంది. ఉక్రెయిన్ ఉప విదేశాంగశాఖ మంత్రి మరియానా బెత్సా ఈ ముసాయిదా తీర్మానాన్ని యూఎన్‌జీఏలో ప్రవేశపెడుతూ.. ఈ ఏడాది అక్టోబరు నాటికి 6,395 మంది చిన్నారులను బలవంతంగా తరలించారని ఆరోపించారు.

20 వేలకుపైగా ఈ తరహా కేసులపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ తీర్మానాన్ని రష్యా ఖండించింది. ఇది అబద్ధాలతో నిండి ఉందని రష్యా ప్రతినిధి మరియా జబోలోత్స్కాయ విమర్శించారు. తాము అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించినట్లు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# మోదీ–పుతిన్ ఫార్చునర్ ప్రయాణం.. ఆంక్షలకు వ్యతిరేక రాజకీయ సందేశం



భారత ప్రధాని నరేంద్ర మోదీ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన ఇటీవలి సమావేశంలో, వారి టయోటా ఫార్చునర్ కారులో ప్రయాణించడం ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తికర చర్చలకు దారి తీసింది. ఈ సంఘటన రాజకీయ వ్యూహాలు మరియు ఆర్థిక ఆంక్షల మధ్య దృష్టి సారించింది. సాధారణంగా లగ్జరీ వాహనాల్లో ప్రయాణించే నాయకులు ఈసారి సర్దుకున్న ఎంపిక ప్రత్యేకంగా గమనార్హమైంది. ఈ ప్రయాణం కేవలం ఒక సాధారణ ఘటనగా కాకుండా, అంతర్జాతీయ సంబంధాల్లో ఒక ముఖ్యమైన సూచనగా మారింది. ఇది భారత–రష్యా సంబంధాల బలాన్ని మరింత హైలైట్ చేస్తుంది. లగ్జరీ కార్ల సాంకేతికతలో ముందంజలో ఉన్న రేంజ్ రోవర్, మెర్సిడెస్ బెంజ్ వంటి వాహనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, మోదీ మరియు పుతిన్ టయోటా ఫార్చునర్‌ను ఎంచుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ఎస్‌యువి మోడల్ దృఢత్వం మరియు విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందినది, కానీ లగ్జరీ కేటగిరీలో ఇది మరింత సాధారణంగా భావించబడుతుంది. ఈ ఎంపిక వారి సర్దుకున్న వైఖరిని ప్రతిబింబిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, ఈ కారు జపాన్‌కు చెందినది కావడం వల్ల, యూరపియన్ బ్రాండ్‌లకు దూరంగా ఉండటం ఒక రాజకీయ కోణాన్ని సూచిస్తుంది. ఇది గ్లోబల్ ఆటంకాల మధ్య భారతం యొక్క డిప్లొమసీని బలపరుస్తుంది. 2022లో ఉక్రెయిన్‌తో రష్యా మధ్య ప్రారంభమైన యుద్ధం గ్లోబల్ రాజకీయాలను బలహీనపరిచింది, దీంతో అమెరికా మరియు యూరప్ దేశాలు రష్యాపై కఠిన ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షలు ఆర్థిక, వాణిజ్య మరియు సాంకేతిక రంగాలను ప్రభావితం చేశాయి, ముఖ్యంగా యూరపియన్ ఆటోమొబైల్ ఇండస్ట్రీని తాకింది. రష్యాలో లగ్జరీ కార్ల దిగుమతులు ఆగిపోయాయి, దీంతో స్థానిక మార్కెట్ ఇతర దేశాల వైపు మళ్లింది. ఈ సందర్భంలో జపాన్ వంటి మూడవ పక్ష దేశాల వాహనాలు ప్రాధాన్యత పొందాయి. ఇలాంటి ఆంక్షలు అంతర్జాతీయ సంబంధాల్లో కొత్త డైనమిక్స్‌ను సృష్టించాయి.

# భారత్–రష్యా ఇంధన సంబంధాలు ఆంక్షలకు మించి మెరుస్తున్నాయి



న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఇంధన కొనుగోళ్ల విషయంలో తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఇటీవల ఇండియా టుడే ఇచ్చిన ఇంటర్వ్యూలో, పుతిన్ అమెరికా ప్రస్తుత ఇంధన విధానాలను ఎండగట్టి, ద్వంద్వార్థకతలను ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ శక్తి రాజకీయాల్లో కొత్త చర్చను రేకెత్తించాయి. పుతిన్ మాటలు భారత్‌తో రష్యా సంబంధాల బలాన్ని మరింత హైలైట్ చేశాయి. ఈ సందర్భంలో, పాశ్చాత్య దేశాల ఆంక్షలు రష్యా–భారత్ భాగస్వామ్యాన్ని ప్రభావితం చేయలేకపోతున్నాయని స్పష్టమైంది. పుతిన్ ఇంటర్వ్యూలో అమెరికా తమ అణు విద్యుత్ కేంద్రాల కోసం రష్యా నుంచి యురేనియం కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. 'అమెరికా మా దేశం నుంచి ఇంధనం కొనే హక్కు ఉంటే, భారత్‌కు అలాంటి అవకాశాలు ఎందుకు దక్కకూడదు?' అని ప్రశ్నించారు. ఈ ప్రశ్న ట్రంప్ ప్రభుత్వం విధానాల్లోని అస్థిరతను బహిర్గతం చేస్తోంది. పుతిన్ ఈ విషయంలో భారత్‌పై ఆధారపడే అవసరం లేకుండా, రష్యా స్వయం సమృద్ధి సాధిస్తోందని కూడా సూచించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా–రష్యా సంబంధాల్లో ఉద్రిక్తతను మరింత పెంచే అవకాశం ఉంది. భారత్‌తో రష్యా మధ్య ఇంధన భాగస్వామ్యం మరింత బలపడుతోందని పుతిన్ స్పష్టం చేశారు. పాశ్చాత్య దేశాలు విధించిన ఆర్థిక ఆంక్షలు ఈ సంబంధాన్ని ఎట్టి ప్రభావం చూపలేదని, రెండు దేశాల మధ్య వాణిజ్యం స్థిరంగా సాగుతోందని చెప్పారు. భారత్ రష్యా నుంచి పెట్రోలియం, యురేనియం వంటి ముఖ్యమైన ఇంధనాలను ఆదా చేస్తూనే ఉంది. ఈ భాగస్వామ్యం రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు మార్గదర్శకంగా మారుతోంది. పుతిన్ మాటలు భారత్‌కు మరింత ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి. ఈ ఇంటర్వ్యూ అంతర్జాతీయ మీడియాల్లో విస్తృత చర్చను రేకెత్తించింది. పుతిన్ వ్యాఖ్యలు ట్రంప్ ప్రభుత్వం ఇంధన విధానాల్లోని లోపాలను బహిర్గతం చేస్తూ, భారత్–రష్యా సంబంధాల బలాన్ని ప్రపంచానికి తెలియజేశాయి. భవిష్యత్తులో ఈ భాగస్వామ్యం మరింత బలపడి, అణు శక్తి మరియు ఇంధన రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించవచ్చు. పాశ్చాత్య ఆంక్షలు ఎదుర్కొన్నా, రష్యా–భారత్ మిత్రత్వం మెరుస్తూ, ప్రపంచ శక్తి రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

# ఇండిగో రద్దులతో విమానయాన ధరలు ఆకాశానికి..

న్యూఢిల్లీ: దేశీయ విమానయాన రంగంలో తీవ్ర కలకలం రేగుతోంది. ఇండిగో ఎయిర్‌లైన్స్ సర్వీసులు వందల సంఖ్యలో రద్దు చేయబడటంతో, టికెట్ ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఈ అప్రత్యాశిత రద్దులు ప్రయాణికులను గందరగోళానికి గురిచేశాయి. సాధారణ ప్రయాణాలు కూడా ఇప్పుడు భారీ ఖర్చుతో మారాయి. ఈ పరిస్థితి విమానయాన రంగంలోని పోటీని ప్రభావితం చేస్తూ, ప్రయాణికులకు అదనపు భారాన్ని మోపుతోంది. దేశవ్యాప్తంగా ఈ సమస్య విస్తరిస్తున్న నేపథ్యంలో, ప్రయాణ సేవలు దెబ్బతిన్నాయి. వివిధ మార్గాల్లో టికెట్ ధరలు గణనీయంగా పెరిగాయి. ఉదాహరణకు, ఢిల్లీ నుంచి లండన్‌కు టికెట్ ధర రూ.25,000లకు చేరింది. అదే విధంగా, ఢిల్లీ నుంచి కొచ్చినకు టికెట్ ధర రూ.40,000కు ఎగజెట్ అయింది, ఇది సాధారణంగా రూ.5,000 నుంచి రూ.10,000 మధ్య ఉండేది. ఢిల్లీ–ముంబై మార్గంలో కూడా ధర రూ.40,452కు చేరింది. ఈ ధరల పెరుగుదల ఆర్థిక భారాన్ని పెంచుతూ, మధ్యస్థ తరగతి ప్రయాణికులను ఇబ్బంది పెడుతోంది. ఈ మార్పులు విమానయాన కంపెనీల ప్రణాళికల్లో భాగమా అనేది ప్రశ్నార్థకమే.

# గుత్తాధిపత్య విమర్శలతో ప్రజల ఇబ్బందులు హైలైట్



న్యూఢిల్లీ: ఇటీవల ఇండిగో ఎయిర్‌లైన్స్ సర్వీసుల్లో విస్తృతఆలస్యాలు మరియు రద్దులు సంభవిస్తున్నాయి, దీనివల్ల దేశవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలు ఎయిర్‌లైన్స్ ఆంతరిక సమస్యల వల్లనే కాకుండా, విమానయాన రంగంలోని పోటీ లోపాల వల్ల కూడా తీవ్రతరమవుతున్నాయని విమర్శకులు చెబుతున్నారు. ఈ పరిస్థితి ప్రజల రోజువారీ జీవితాలను ప్రభావితం చేస్తూ, వ్యాపారాలు, విద్యార్థుల ప్రయాణాలు, కుటుంబ సమావేశాలు అంతా ఆటకూర్చుకుంటున్నాయి. ఈ క్రైసిస్‌లో భాగంగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన సోషల్ మీడియా ద్వారా తీవ్రంగా స్పందించారు, దీనిని ప్రభుత్వ విధానాలతో లింక్ చేశారు. రాహుల్ గాంధీ తన ట్విటర్‌లో పోస్ట్ చేసిన సందేశంలో, ఇండిగో వైఫల్యాన్ని 'ప్రభుత్వ గుత్తాధిపత్య నమూనాకు చెల్లించిన మూల్య'గా వర్ణించారు. ఈ రద్దులు మరియు ఆలస్యాల వల్ల సాధారణ ప్రజలు మరోసారి ఆర్థిక, మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఇది తమ జీవితాల్లోకి గందరగోళాన్ని తీసుకురావడమే కాకుండా, విశ్వాసాన్ని కూడా కోల్పోయేలా చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా, ఎయిర్‌లైన్స్ ప్రయాణికులు విమానాశ్రయాల్లో గంటల తరబడి, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ఆందోళన చెందుతున్న చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాహుల్ ఈ పరిస్థితిని ప్రభుత్వ బాధ్యతగా చూపిస్తూ, ప్రజల సమస్యలను ఎత్తిచూపారు. విమానయాన రంగంలో నాణ్యమైన పోటీ లేకపోవడం, ఒకే ఒక ఎయిర్‌లైన్స్ ఆధిపత్యం చెలరేగడం వల్లే ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'మ్యాచ్ ఫిక్సింగ్ లాంటి గుత్తాధిపత్యాలు కాదు, పోటీ ఆధారిత వ్యవస్థ ఉండాలి' అని వారి సందేశం ప్రతి రంగంలోనూ నిజాయితీ, పారదర్శకతను కోరుకుంటోంది. ఈ విమర్శలు ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తుతూ, రెగ్యులేటరీ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని సూచిస్తున్నాయి. దీని ఫలితంగా, ఈ ట్వీట్ సోషల్ మీడియాలో విస్తృత చర్చనీయాంశమై, ప్రజల నుంచి మద్దతు స్వరాలు వినిపిస్తున్నాయి.

## శబరిమలలో తీవ్ర ఉద్రిక్తత.. భక్తుడి తల పగలగొట్టిన వ్యాపారి



శబరిమల: కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు అయ్యప్ప దర్శనం కోసం భారీగా తరలి వస్తున్నారు. ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగుతుంది. ఇదిలా ఉంటే.. శబరిమలలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. స్థానిక వ్యాపారి తెలుగు రాష్ట్రానికి చెందిన ఓ భక్తుడి తల పగలగొట్టిన ఘటన తీవ్ర కలకలం రేపింది. అయితే.. వాటర్ బాటిల్ ధర ఎక్కువగా ఉందని భక్తుడు ప్రశ్నించడంతో వ్యాపారి కోపంతో ఊగిపోయాడు. ఈ క్రమంలోనే భక్తుడి తలపై గాజు సీసాతో దాడి చేశాడు. అంతటితో ఆగకుండా హైదరాబాద్ నగరానికి చెందిన ఒక భక్తుడి మాలను తెంపేశాడు. దీంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు షాపు వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. ఈ తరుణంలో స్థానిక వ్యాపారులు సైతం ఎదురు దాడికి దిగడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు భక్తులను, స్థానిక వ్యాపారులను అడ్డుకున్నారు.

## నిత్యావసర వస్తువులపై సెస్సు లేదు

న్యూఢిల్లీ: పాన్‌మసాలా వంటి అయోగ్య (డీమెరిట్) ఉత్పత్తులపై తప్పిస్తే నిత్యావసర వస్తువులపై ప్రతిపాదిత 'ఆరోగ్య– జాతీయ భద్రత సెస్సు'ను విధించబోమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తేల్చిచెప్పారు. కొన్నింటిపై వచ్చే సెస్సు ఆదాయాన్నీ రాష్ట్రాలతో పంచుకుంటామని, ఆరోగ్య సంబంధిత పథకాలపై ఖర్చుచేసేందుకు అది ఉపయోగపడుతుందని తెలిపారు. 'ఆరోగ్య భద్రత, జాతీయ భద్రత సెస్సు బిల్లు–2025'ను గురువారం ఆమె లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దేశానికి ముఖ్యమైన ఆరోగ్యం, జాతీయ భద్రతలకు ప్రత్యేకంగా వనరులు అందుబాటులో ఉండేలా చూడటమే బిల్లు ఉద్దేశమని వివరించారు. ''ఇదొక సెస్సు. నిత్యావసర వస్తువుల్లో దేనిపైనా ఇది పడదు. ఆరోగ్యానికి ముప్పుతెచ్చేవాటిపైనే వేస్తాం.అదికూడా ఎందుకంటే.. అలాగైనా వాటిని ప్రజలు వాడకుండా చూడాలనే. పాన్‌మసాలా తయారుచేసే కర్మాగారాల్లో యంత్రాల ఉత్పత్తి సామర్థ్యంపై దీనిని విధిస్తాం. ఇది ప్రతి కర్మాగారానికి వేరుగా ఉంటుంది'' అని నిర్మల చెప్పారు. పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం విధించడానికి ఉద్దేశించిన 'సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు'కు పార్లమెంటు ఆమోదం లభించింది.

# బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి



న్యూఢిల్లీ: 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది 2025 జనవరి నుంచి ఇప్పటివరకు 3,258 మందిని వెనక్కి పంపినట్లు తెలిపింది. ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.మంత్రి అందించిన వివరాల ప్రకారం 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు పంపించారు.ఈ బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు.ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.




# విజయవంతంగా జరిగిన మెగా జాబ్ మేళా



పెద్దపల్లి, డిసెంబర్-05(వుదయం ప్రతినిధి) :టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శుక్రవారం పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా భారీ స్పందన వచ్చిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.ఈ సందర్భంగా ★జిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ,★నిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా

యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, అందులో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలిపారు. మెగా జాబ్ మేళా కార్యక్రమానికి 16 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రత్యేకత ఏర్పాటు చేసారని, ముందస్తుగానే ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ వృత్తి నైపుణ్యం కళాశాలలకు జాబ్ మేళా నిర్వహణపై సమాచారం అందించడంతో మొత్తం 931 మంది నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మెగా జాబ్ మేళా కు హాజరై అయ్యారని తెలిపారు.వివిధ కంపెనీలు , నిరుద్యోగ యువతీ, యువకుల నైపుణ్యాలు విద్యా అర్హతలను పరిశీలించి 81మందికి సెలెక్ట్ చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు.పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి అధికారి సూచించారు.వివిధ కంపెనీల నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఉద్యోగ నియామక పత్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# నర్సయ్యపల్లె గ్రామ పంచాయతీలో సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి పోతంశెట్టి నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

ధర్మపురి డిసెంబర్ 05(వుదయం విలేకరి):మండలంలోని నర్సయ్యపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతంశెట్టి నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మొత్తం ఎనిమిది వార్డులు కలిగిన ఈ పంచాయతీలో ఐదు వార్డులు ముందస్తుగానే ఏకగ్రీవం కాగా, మిగతా మూడు వార్డుల్లో మాత్రమే ఎన్నికల పోటీ జరగనుం ది. గ్రామ ప్రజలు శాంతియుతంగా, సమగ్రంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొననున్నారు.గత ఎన్నికల్లో డ్రా లో ఓటమి చెందిన నర్సయ్య, ఈసారి గ్రామ ప్రజల ఆదరణతో ఎలాంటి పోటీ లేకుండా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించబోతుండటం ప్రత్యేకతగా నిలిచింది.ఈ సంద ర్భంగా పోతంశెట్టి.నరసయ్య మాట్లాడుతూ అభివృద్ధి,పారదర్శక పరిపాలన,నీటి సరఫరా,రహదారి విస్తరణ,మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని వెల్లడించారు.ఏకగ్రీవ ఎన్నిక నేపథ్యంలో గ్రామంలో ఆనందం నెలకొంది.స్థానికులు,నాయకులు నర్సయ్యకు అభినందనలు తెలుపుతూ..ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందనే



నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# 7న జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల,బాలికల సాఫ్ట్‌బాల్

.పెద్దపల్లి,డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో ఈ నెల 07వ తేదీ ఆదివారం జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల సాఫ్ట్‌బాల్ పోటీలు జరుగనున్నాయని సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట ఉమాపతి, కార్యనిర్వహణ కార్యదర్శి భాషబోయిన వాసు, కోచ్ అనూష తెలిపారు.పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు మైదానానికి హాజరుకావాల్సిందిగా సూచించారు. ఈ పోటీలకు అర్హత కలిగిన వారు 01-01-2011 నుండి 31-12-2013 మధ్య జన్మించిన క్రీడాకారులై ఉండాలని నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.



# అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టివిద్య,**

**ఖమ్మం వుదయం ప్రతినిధి డిసెంబర్- 05** భద్రత, నైపుణ్యాభివృద్ధి కోసం ఆధునిక వసతులతో ప్రత్యేక స్కూల్ నిర్మాణంఅంధ విద్యార్థుల అవస అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక అంధుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహారీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, ఆర్కిటెక్చర్ ఆకృతిని విషయ నిర్ధారణతో మానిటర్ చేశారు. తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ పార్క్, సదుపాయాల నమూనా మ్యాప్‌లు, డిజైన్ ఫోటోలను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితత్వంలో ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంధుల విద్యా అవకాశం దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యత



ఇస్తూ, పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల అంతటా టాక్టైల్ పాత్‌లు, గైడింగ్ రైలింగ్స్, రఫ్-సర్ఫేస్ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. హైదరాబాద్ లాంటి ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన నైపుణ్యం, కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా వాతావరణం ఉండాలన్నారు.విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకుండా చైల్డ్-సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్, అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు.అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు వినియోగించాలన్నారు.అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలువాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆశాభావం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టును పట్టణ పరిధిలో నిర్మించాలి

**అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదు.**

పెద్దపల్లి డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి)పెద్దపల్లి పట్టణ పరిధిలోనే జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలోని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదని, ఆయనను తొలగించలేదని, తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాదికాలం పాటు సస్పెన్షన్ వేటు వేశామని వివరణ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా సభ్యులకు సరైన సమాచారంలేకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి లకిడి భాస్కర్ ను అధ్యక్ష పదవి నుండి తప్పించడం జరిగిందని తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మాణంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, మొదటి నుండి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అసోసియేషన్ తో సంబందంలేని వ్యక్తులతో సంతకాలు చేయించి తీర్మాణాన్ని జిల్లా కలెక్టర్ తో



పాటు ఇతర అధికారులకు మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ సమర్పించారని పేర్కొన్నారు. అసత్య ప్రచారలు చేస్తే శాశ్వత బహిష్కారానికి గురికావల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఎక్కడైనా కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని రాఘవాపూర్ లో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శరత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బొండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేత

ఖమ్మం వుదయం ప్రతినిధి డిసెంబర్ 5అన్ని రంగాలలో దిన దినాభివృద్ధి చెందుతున్న, విస్తరిస్తున్న ఖమ్మం నగరంలో ప్రయాణీకుల సౌకర్యార్థం పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో రద్దు చేసిన



పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని ఎంపీ రవిచంద్ర శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం గయా మాస్, స్వర్ణ జయంతి, జైపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మం స్టేషన్ లో నిలిపే విధంగా అధికారులకు వెంటనే తగు ఆదేశాలివ్వాల్సిందిగా ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ ను కోరారు.స్వామి అయ్యప్ప కొలువైన కేరళలోని శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాల్సిందిగా వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర కోరారు.గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన,ఇంటర్ సీటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కరోనా నెలకొన్న సమయంలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట - విజయవాడ, డోర్నకల్ - భద్రాచలం, కాజీపేట - మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. కాజీపేట-విజయవాడ ప్యాసింజర్ రైలును భక్తుల సౌకర్యార్థం తిరుపతి వరకు పొడిగించాలని,కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.ఎంపీ వద్దిరాజు తన దృష్టికి తెచ్చిన సమస్యల పట్ల రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

# రింగ్ ఈజ్ కింగ్




కల్వకుర్తి డిసెంబర్ 5 (వు దయం ప్రతినిధి): మండలంలో 24 గ్రామ పంచాయతీల గాను మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి మిగిలిన 21 గ్రామపంచాయ తీలకు ఈనెల 11న ఎన్నికలు జరగ నున్నాయి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు జరిగిపోయింది గుర్తులు వచ్చిన అభ్యర్థులు తమ తమ గుర్తులు ఓటర్లకు తెలిసేలా ప్రచారాన్ని ఉధృతం చేశారు ఇలా ఉంటే మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన తాండ్ర లో ప్రచారాన్ని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కాయితి ఆశాదీప రెడ్డి కొత్త పుంతాలు తొక్కిస్తున్నారు యువత మహిళలతో పాటు గ్రామంలోని అన్ని వర్గాల కులాల ప్రజలు ఆశాదీప్ కు జై కొడుతూ ఆయన వెంట అడుగులు వేస్తున్నారు కోలాటాలు డప్పు వాయిద్యాలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు గ్రామంలో ఏ నోట విన్న ఆశాదీప్ రెడ్డికి జై కొడుతున్నారు ఏ పదవి లేకుండానే గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఆపదలో ఉన్నవారికి నేనున్నానని భరోసా కల్పించారు దీంతో ఆయన అందరివాడు అయ్యాడు తాండ్ర గ్రామంలో ప్రతి ఇంటి గోడకు ఆశాదీప్ రెడ్డి గుర్తయిన ఉంగరం పోస్టర్ తో పాటు

జెండాలు దర్శనమిస్తున్నాయి కల్వకుర్తి నియోజకవర్గం లో ఆశాదీప్ రెడ్డి పేరు మారు మోగుతుంది రింగ్ ఇస్ కింగ్ అని తాండ్ర వాసులు అంటున్నారు

# నేరెళ్ల సర్పంచ్ అభ్యర్థిగా కాసార పు. బాలగౌడ్ నామినేషన్ దాఖలు



ధర్మపురి, డిసెంబర్ 05(వుదయం విలేకరి):మండలంలోని నేరెళ్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గా కాసారపు బాలగౌడ్ తన నామినేషన్‌ను శుక్రవారం దాఖలు చేశారు. ముందుగా గ్రామ దేవతలను దర్శించి మొక్కులు చెల్లించిన అనంతరం ఉదయం11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పిం చారు.నామినేషన్ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీలు రెడ్డవేణి సత్యం,ఇంద్రాల మల్లేశం,పిఏసీ ఎస్ వైస్ చైర్మన్ శేర్ల రాజేశం,బైరి గణేష్,కాసారపు కొమురయ్య, చక్రాల. శ్రీను తదితరులు హాజర య్యారు.గ్రామ ప్రజలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బాల గౌడ్‌కు మద్దత్తు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బాల గౌడ్ మాట్లాడు తూ నేరెళ్ల గ్రామ అభివృద్ధే ప్రథమ ప్రాధాన్యం గా మౌలిక వసతులు,విద్య, యువతాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించానని, నేరెళ్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం నా లక్ష్యం అని అన్నారు.గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.

# గీతంలో అంతర్జాతీయ సదస్సు

సంగారెడ్డి జిల్లా, రుద్రారం భారతదేశంలోని ప్రయోగశాల జంతు శాస్త్రవేత్తల సంఘం (ఎల్ఏఎస్ఏ) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన' పేరిట అంతర్జాతీయ సదస్సును ఈనెల 19-20 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ ప్రీక్లినికల్ సదస్సుకు ముందురోజు, డిసెంబర్ 18న ఒక కార్యశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసిన్, డాక్టర్ ఎం.జె. మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో, ప్రీక్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడానికి, శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక, మానవీయ, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు

ఉంటాయన్నారు.ఎల్ఏఎస్ఏ సభ్యులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్రీక్లినికల్, అనువాద పరిశోధనలో నిమగ్నమైన పరిశోధకులకు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వినూత్న పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడంతో పాటు ఇటీవలి శాస్త్రీయ పురోగతులను వెల్లడిస్తుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే కీలకమైన అంశాలను అందిస్తుందని తెలిపారు.ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, ప్రోత్సహించడమే గాక, వారి మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిపుణులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు, సాంకేతిక ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు, పోస్టర్ల ప్రదర్శన ఉంటాయని తెలియజేశారు.

ముందుగా నిర్వహించే కార్యశాల, ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కిట్ లభిస్తుందన్నారు. ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం కింద పరిమిత సంఖ్యలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మౌఖిక ప్రదర్శనలకు ఆరు, పోస్టర్ల ప్రదర్శనకు 12 అవార్డులను ఇచ్చి సత్కరిస్తామన్నారు. మరిన్ని వివరాలు, పేర్ల నమోదు కోసం www.lasacon2025vizag.com, or www.lasaindia.com. వెబ్ సైట్లను సందర్శించాలని సూచించారు.




# ఘనంగా అంతర్జాతీయ వికలాం గుల దినోత్సవం

ధర్మపురి డిసెంబర్05(వుదయం విలేకరి):అంతర్జాతీయ వికలాంగుల దినో త్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో శుక్ర వారం దివ్యాంగుల దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించగా ము ఖ్య అతిథిగా ఎంఈఓ సీతాలక్ష్మి హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు సమాజంలో తమ ప్రతిభ ను నిరూపించుకునే సామర్థ్యం కలవారని, వారికి అవసరమైన ప్రోత్సహం, అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని సూచించా రు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం చిన్నారులకు బహు మతులు ప్రధానంచేశారు.అనంతరం దివ్యంగురాలు దీక్షిత పుట్టి నరోజు వేడుకలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు కె.స్వప్న,ఎ.లక్ష్మీ,సిఆర్పీలు డి.రాజ్ కుమార్,ఎన్. సత్యనారాయణ, ఎల్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హవాలా మార్గంలో కారులో తరలిస్తున్న భారీ నగదును పోలీసులు

హైదరాబాద్ : హవాలా మార్గంలో కారులో తరలిస్తున్న భారీ నగదును పోలీసులు పట్టుకున్నారు. శామీర్‌పేటలో పక్కా సమాచారంతో తనిఖీలు చేసిన పోలీసులు ఓ కారులో టైర్లు, సీట్ల కింద దాచిన రూ.4 కోట్ల నగదును బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హవాలా కేసులో 2024లో ఓ వ్యక్తి పరారయ్యాడు. శుక్రవారం ఆ వ్యక్తి భారీ మొత్తంలో నగదుతో నిజామాబాద్ నుంచి వస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, హవాలాలో తరలిస్తున్న నగదును సీజ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసం

శ్రీసాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని కేటీఆర్ ఆవేదన

హైదరాబాద్ ;బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి శ్రీసాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు.పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.



## సీఎం సభకు భారీగా తరలి వెల్లిన కాంగ్రెస్ శ్రేణులు

**నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి**

**ఖానాపురం, (వుదయం ప్రతినిధి):**

మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు మహిళా సంఘాల మహిళలు నర్సంపేటలో నిర్వహించే ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా తరలి వెళ్ళినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం మండల వ్యాప్తంగా 16 ఆర్టిసి బస్సులు, ప్రైవేటు వాహనాలు, కార్లు, టాటాఏసీలు, టాటా మ్యాజికులు, ఆటోలు, టూవీలర్లు తదితర వాహనాల ద్వారా భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు మహిళలు తదితరులు తరలివెళ్ళినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 21 గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## తోట సుధాకర్ కు ఉత్తమ ప్రతిభా అవార్డు

**హనుమకొండ, (వుదయం ప్రతినిధి) :**

సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ తోట సుధాకర్ కు ప్రజాపక్షం దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభా అవార్డు లభించింది. హైదరాబాద్ లోని బండ్లగూడలోని కేంద్ర కార్యాలయంలో పత్రిక 7వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సుధాకర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక, నగదు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి నవచేతన విజ్ఞాన సమితి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ప్రజాపక్షం ఎడిటర్ మక్కెన సుబ్బారావు, నవచేతన కార్యదర్శి బి. మోహన్ రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, జీఎం మదన్,
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బొమ్మగాని కిరణ్ కుమార్, అసోసియేట్ ఎడిటర్ పాల్గొన్నారు, అసిస్టెంట్ ఎడిటర్ పి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉనికిచర్ల గీతా కార్మిక సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

**హనుమకొండ, (వుదయం జిల్లా ప్రతినిధి) :**

ఉనికిచర్ల గ్రామ గీతా కార్మిక సొసైటీ కమిటీ ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షులుగా కోటగిరి రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా నాతి శాంతి కుమార్ గౌడ్, కార్యదర్శిగా కోటగిరి శ్రీనివాస్ గౌడ్ కోశాధికారిగా ఆరేలి రవీందర్ గౌడ్, గౌరవ సలహాదారు తాళ్లపల్లి సతీష్ కుమార్ గౌడ్ గౌరవ సలహాదారులుగా బుర్ర రాజేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు కోటగిరి శివా గౌడ్, నాతి కుమారస్వామి గౌడ్ , ఆరెల్లి చిరంజీవి గౌడ్, నాతి నవీన్ గౌడ్, ఆరేల్లి సాంబరాజు గౌడ్, సట్ల రవీందర్ గౌడ్, ఆరేల్లి రాజు గౌడ్ లను గీతా కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గీతా కార్మిక సొసైటీ అభివృద్ధికి గీతా కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ గీత కార్మికులు పాల్గొన్నారు.



## చిన్న చింతరేవుల గ్రామంలో పోటాపోటీగా ఎన్నికల ప్రచారాలు

**గద్వాల డిఉదయం ప్రతినిధి**

ఈ ఒక్క సారి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని ఒకరు గతంలో చేసిన అభివృద్ధి చూసి మరోసారి ఓటు వేసి గెలిపించాలని మరొక్కరు జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం చిన్న చింతరేవుల గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మొదటి విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం చిన్న చింతరేవుల గ్రామంలో కత్తెర గుర్తు అభ్యర్థిగా రాజేష్ అయ్యా, ఉంగరం గుర్తు అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ తమ ప్రచారాలను నిర్వహిస్తు ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఈ సందర్భంగా కత్తెర గుర్తు అభ్యర్థి రాజేష్ అయ్యా మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ ఎంపీడీకే అరుణ ఆశీస్సులతో చింతరేవుల గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోటీలో ఉన్నానని,
తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, గ్రామానికి సేవ చేస్తూ రుణాన్ని తీర్చుకుంటానని, కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గతంలో గ్రామ సర్పంచ్ గా శిల్ప ప్రభాకర్ గౌడ్ ఉన్నప్పుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. గ్రామంలో గతంలో సీసీ రోడ్డు నిర్మాణాలు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లుణ, తాగునీటి కొరత కష్టాలనుండి ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్య క్రమాలు, అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాని అభివృద్ధిలో నడిపించడం జరిగిందని, మరోసారి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ తెలిపారు.



## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎన్నికల పరిశీలకు రాలు

**మహబూబ్ నగర్( వుదయం ప్రతినిధి)**

మహబూబ్ నగర్ రూరల్ మండలం కోడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్ ను గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి ఐ.ఏ.ఎస్ శుక్రవారం సందర్శించారు.
గ్రామ పంచాయతీ సర్పంచ్ ,వార్డ్ సభ్యుల స్థానాలకు జరుగుతున్న మొదటి విడత ఎన్నికల్లో పోలింగ్ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.



## వామన్ పల్లి గ్రామంలో త్రిముఖ పోటీ

**గద్వాల డి (వుదయం ప్రతినిధి)**

జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం వామన్ పల్లి గ్రామంలో త్రిముఖ పోటీ నెలకొన్నది. వామన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వామన్ పల్లి, జీరబండ, నర్సన్ దొడ్డి గ్రామాలు ఉండగా
వామన్ పల్లి గ్రామ పంచాయతీలో సుమారు 1,113 ఓటర్లు ఉన్నారు. వామన్ పల్లిలో 530, జీరబండలో 123, నర్సన్ దొడ్డిలో 460 ఓటర్లు ఉన్నట్లు సమాచారం. వామన్ పల్లి గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా బోయ రాములు పోటీ చేయగా కత్తెర గుర్తు కేటాయించారు. అదే గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా రంగస్వామి పోటీ చేయగా బ్యాట్ గుర్తు కేటాయించారు. నర్సన్ దొడ్డి గ్రామం నుంచి వామన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పర్నికరెడ్డి పోటీ చేయగా ఉంగరం గుర్తు కేటాయించారు. ఈ నెల 11న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వామాన్ పల్లి గ్రామంలో పోటీలో ఉన్న అభ్యర్థులు ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు. ఉదయం, సాయంత్రం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. తమను గెలిపిస్తే గ్రామానికి చేయబోయే అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ ప్రచారాలను కొనసాగిస్తున్నారు. కేవలం ఐదు రోజులే ప్రచారానికి గడువు ఉండటంతో ప్రతి ఓటరును పలుమార్లు కలిసి తమకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

## భరణి పాడులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్

**వేంసూర్ (వుదయ ప్రతినిధి)**



వేంసూరు మండల పరిధిలోని భరణిపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందపాటి మహేశ్వర్ రెడ్డి మందపాటి వెంకటరెడ్డి మాదిరాజు మురళి సింగపోగు రాజేష్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లంకా రాధ మరియు వార్డ్ నెంబర్లు గద్దల వెంకమ్మ కంచర్ల మరియమ్మ చుక్క వెంకటేశ్వరి సింగపోగు నాగమణి గుళ్ళపూడి రమేష్ మదపాటి మహేశ్వర్ రెడ్డి షేక్ సలీం దొంత పుల్లమ్మ బి ఆర్ ఎస్ నాయకులు కలిసి కందుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు .



## ఎలక్షన్ నియమవాలి ప్రకారమే ప్రచారం నిర్వహించాలి

**భద్రాద్రి కొత్తగూడెం (వుదయం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంత ప్రాంతంలో టూ టౌన్ ఎస్ హెచ్ ఓ డి. ప్రతాప్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్ పాల్గొని మాట్లాడుతూ..
పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల నియమవల్ని తప్పనిసరిగా పాటిస్తూ ప్రచారానికి అవసరమైన పోలీసు మరియు తహసిల్దార్ అనుమతులు తీసుకొని ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేకమైన పనులు గాని ఎటువంటి గొడవల్లో ఉంటే పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం.
జీవితాంతం కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ బైండోవర్ కేసులో అవుతాయి.
ఓటర్లకు నజరాణాలు ఇస్తూ పట్టుపడితే జైలు పాలు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మనీషా టూ టౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేజీ మల్యాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్

**వేంసూరు (వుదయం ప్రతినిధి )**

వేంసూరు మండల పరిధిలోని కేజీ మల్యాల గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కేజీ మల్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పొట్రూ నాగేశ్వరమ్మ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కేజీ మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.



## సిపిఐ గెలుపుతోనే మల్లారం అభివృద్ధి

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు.**

**మధిర,డి(వుదయం ప్రతినిధి):**

మల్లారం గ్రామాభివృద్ధే సిపిఐ లక్ష్యమని,ప్రజలు ఇచ్చే విశ్వాసం,మద్దతుతో గ్రామ సమస్యల పరిష్కారానికి కామ్రేడ్ మందడపు రాణి కృషి చేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ సర్పంచ్ అభ్యర్థి మందడపు రాణి గెలుపుని కాంక్షిస్తూ శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబుతో కలిసి హేమంతరావు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి కోసం మందడపు రాణికి ఒక్క అవకాశం గ్రామ ప్రజలు ఇవ్వాలని హేమంతరావు కోరారు.ఇక్కడ సిపిఐ గెలిస్తేనే కాంగ్రెస్ భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. అభివృద్ధికి అడ్డుపడే వారికి ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచన చేయాలన్నారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కరివేది రాంబాబు,మహిళా కాంగ్రెస్ మధిర మండల అధ్యక్షురాలు దుర్గ భవాని, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పరుచూరి రాము,మచ్చ వెంకటేశ్వరావు,నలమల శేఖర్,కొంగర రమేష్,కాంగ్రెస్,సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మల్యాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్

**వేంసూర్ (వుదయ ప్రతినిధి)**

వేంసూరు మండల పరిధిలోని చిన్న మల్యాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు.
ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిన్న మల్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పుచ్చకాయల రాధమ్మ వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి కేజీ మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.





## మెజారిటీ స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

**లింగాల కమల్ రాజ్**

**మధిర,(వుదయం ప్రతినిధి)**

మధిర మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ పంచాయతీ సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు స్థానిక నాయకులను కలిసి సూచనలు ఇచ్చి గెలుపు కొరకు దిశా నిర్దేశం చేసి మండలంలో మెజార్టీ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపొందుతుందని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాటుగా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి.
ఆ గ్రామాల నాయకులు నంబూరి లక్ష్మణ్ రావు,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,మేడిశెట్టి నాగేశ్వరరావు, పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మెగా ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**మధిర,(వుదయం ప్రతినిధి)**

మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిదానపురం ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ, పెన్సు,పాడ్, పెన్సిల్,రబ్బరు,మార్కర్స్ అందజేశారు.
పాఠశాలకు ఒక బీరువా రెండు మెడికల్ కిట్లు 10 ప్లాస్టిక్ కుర్చీలు,ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు,ఒక వాలీబాల్ ఒక నెట్టు సమకూర్చారు.శుక్రవారం నాడు జరిగిన కార్యక్రమానికి ఎన్.హెచ్.ఏ.ఐ.టెక్నికల్ మేనేజర్ రాహుల్,ఇంజనీర్ వెంకట్, మెగా ప్రాజెక్టు మేనేజర్ రెడ్డయ్య, హెచ్ఆర్ మహేంద్ర గౌడ్,ఎస్. క్యూ.ఈ.ఎం ఇండిపెండెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం,అడ్మిన్ సమరా రెడ్డి,నీరజ్,
సూపర్వైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కృష్ణకుమారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. నారాయణదాసు పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీ మల్యాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్

**వేంసూర్ (వుదయ ప్రతినిధి);**

వేంసూరు మండల పరిధిలోని కేజీ మల్యాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కేజీ మల్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కారుమంచి రజిని వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి కేజీ మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.




## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి**

**(వుదయం జిల్లా ప్రతినిధి):**



2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు, అలాగే 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు పోటీ చేయు సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులకు అభ్యర్థుల గరిష్ఠ ఖర్చు పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు అందిన విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ 2,50,000./ 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ 1,50,000,/ 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ 50,000/, 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ - ఉపసర్పంచ్ 30,000/,జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని, నిర్ణయించిన పరిమితులకు లోబడి ఖర్చు చేయాలని, ఎన్నికల నియమాలు ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఖర్చుల పరిశీలన మరియు సంబంధిత పత్రాలు సమర్పణపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.గ్రామస్థాయిలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.



## విద్యార్థులు కలలు కనాలి వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి**

**(వుదయం జిల్లా ప్రతినిధి):**

విద్యార్థులు కలలు కనాలి, వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక శాంతి నికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 53వ విద్యా, వైజ్ఞానిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఎన్నో నూతన ఆవిష్కరణలు మీ నుండి రావాలని ఆకాంక్షించారు. ఆకాశంలో ఎగిరే పక్షులను చూసే రైట్ సోదరులు విమానాన్ని తయారు చేశారని, ప్రకృతిని, పరిసరాలను గమనించడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని విద్యార్థులకు గుర్తుచేశారు. మానవ జీవితంలో సైన్స్ ఎంతో కీలకమని, అది మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు.ప్రతి సంవత్సరం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆదేశానుసారం జిల్లాలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని, దీనికి అనుగుణంగా డిసెంబరు 5, 6 తేదీలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో 147 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు , 77 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ను , సైంటిఫిక్ యాటిట్యూడ్ ను పెంపొందించడానికి, భావిశాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే 13 సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఎగ్జిబిట్లను సందర్శించుటకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యా వైజ్ఞానిక స్టాళ్లు పరిశీలించి అభినందించారు .ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరి అభివృద్ధి కోసమై మీ బిడ్డనే వస్తున్న సర్పంచ్ అభ్యర్థి జే శివ రాముడు



గద్వాల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని. మానవపాడు గ్రామానికి చెందిన జే శివరాముడు తండ్రి పేరు జె వెంకన్న అను వ్యక్తి గ్రామ ఊరి అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా మానవపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో.. వారి సూచన మేరకు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి జె శివ రాముడు మాట్లాడుతూ గ్రామ సమస్యలపై పూర్తి అవగాహనపై ఉంది అని గ్రామస్తులకుముఖ్యంగా వార్డు సభ్యుల సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని.. మీ ఇంట్లో సభ్యుడిగా ఒక తమ్ముడిలా ఒక అన్నలా ఒక కొడుకులా, మీకు తోడు ఉంటానని. గ్రామంలోని సమస్యలను పంచాయతీ అధికారులకు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి జె శివరాముడు ప్రకటించారు. కాబట్టి గ్రామ ప్రజలందరూ ఊరి అభివృద్ధి కోసం మార్పు కోసం ఘనమైన అఖండ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నానని ఆయన అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నాతోపాటు, ప్రతి వార్డు సభ్యున్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఊరి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని జె శివరాముడు అన్నారు. వచ్చిన అవకాశంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామ పెద్దల సమక్షంలో ఆయన అన్నారు.

### బీజేపీ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన చాగపురం యువత

అలంపూర్ డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గం



ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో పరశురాముడు అనే బిజెపి యువకుడు, అతనితో పాటు 40 మంది బిజెపి కార్యకర్తలు శుక్రవారం శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ. సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలాధ్యక్షులు రుకుమానంద రెడ్డి, ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు చాందు, లింగన్న, అల్లా బాకస్, ఆంజనేయులు, గొల్ల రామకృష్ణ, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

# రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు



మహబూబ్ నగర్ డిసెంబర్ 4( వుదయం ప్రతినిధి)మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐ. ఏ.ఎస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు.మొదటి విడత గండీడ్,మహమ్మదా బాద్,నవాబ్ పేట,రాజాపూర్,మహబూబ్ నగర్ మండలాలలోని 139 గ్రామ పంచాయతీలు, 1188 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల సంగం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని పరిశీలకులు వివరించారు. పిఓలు 1426 మంది, ఓపిఓలు 1671 మంది కలిపి మొత్తం 3097 మంది సిబ్బందిని 20 శాతం రిజర్వ్ తో కలిపి రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆర్.డి. ఓ నవీన్,ట్రైనీ డి.పి. ఓ నిఖిలశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### వసతి గృహ విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందజేయాలి:

**జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా**

గద్వాల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి)వసతి గృహ విద్యార్థులకు శుభ్రతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందజేయాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు. శుక్రవారం



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. వసతి గృహాన్ని చక్కగా నిర్వహిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువులో రాణించి 100% ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లాలో ఇటీవల కొన్ని వసతి గృహాల్లో ఆహారం కలుషితమై విద్యార్థులు కొందరు అస్వస్థతకు గురైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని అలాంటివి పునరావృతం కాకుండా తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తూ, తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### సమస్యలను పరిష్కరించకుంటే ఎన్నికలను బహిష్కరిస్తాం

వెల్దండ డిసెంబర్ 5 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామపంచాయతీ బుగ్గ కాల్వ తాండ లో



రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధం, త్రాగునీటి వసతి, బస్సు సౌకర్యం తదితర సమస్యలు ప్రభుత్వం తీర్చకుంటే పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తామని తాండ్రవాసులు శుక్రవారం చెదురుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు అనంతరం పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందించారు గత ఎంతో కొంతకాలంగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని తాండవాసులవంత ఏకమై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

### రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఏకగ్రీవ సర్పంచ్ సన్మానించిన ఎంపీ డీకే అరుణ

ఊర్కొండ న్యూస్ 5వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ని ఎన్నుకున్న సందర్భంగా ఈ



రోజు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ బీజేపీరాష్ట్ర నాయకులు ముచర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో రామ్ రెడ్డి పల్లి సర్పంచ్ ఓర్సు అలివేలు ఆంజనేయులు ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్య లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రామ్రెడ్డి పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని మీకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుంది అని హామీ ఇవ్వడం జరిగింది.

### జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో పాపన్నపేట రెండు బహుమతులు

(వుదయం ప్రతినిధి)పాపన్నపేట, డిసెంబర్ 5 జిల్లా కేంద్రమైన మెదక్ లో నిర్వహించిన జిల్లా సైన్స్ ఫెయిర్ లో మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల రెండు బహుమతులు దక్కించుకుంది. పాపన్నపేట ఉన్నత పాఠశాల నుండి నాలుగు ఎగ్జిబిట్లు ప్రదర్శించగా రెండు బహుమతులను గెలుచుకున్నాయి, సృజనాత్మక గణిత



నమూనా జూనియర్ విభాగంలో వై అభిలాష్ జిల్లాస్థాయిలో రెండవ బహుమతి దక్కించుకోగా గైడ్ టీచరుగా ఎస్ రవికాంత్ వ్యవహరించారు, హెల్త్ అండ్ హైజీన్ సీనియర్ విభాగంలో జిల్లాస్థాయిలో ఎం దీక్షిత రెండవ బహుమతి దక్కించుకోగా గైడ్ టీచరుగా ఇందిరా వ్యవహరించారు.

# రెండవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు ప్రక్రియ పూర్తి: జిల్లా కలెక్టర్





గద్వాల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) 2 వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండు విడత పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి రెండో విడత పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐజ, మల్దకల్, వడ్డేపల్లి, రాజోలి మండలాల్లో నిర్వహించనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 716 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 716, ఓపీఓలు 1,007 సిబ్బంది మొత్తం 1,723 మందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కో మండలానికి సంబంధించిన గ్రామపంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రతి సిబ్బందికీ శిక్షణను అత్యంత పక్కాగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. జిల్లాలో గ్రామస్థాయి ఎన్నికలను పరదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్, జెడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ నాగేంద్రం, ఈడియం శివ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.సమస్యలను పరిష్కరించకుంటే ఎన్నికలను బహిష్కరిస్తాంవెల్దండ డిసెంబర్ 5 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామపంచాయతీ బుగ్గ కాల్వ తాండ లో రోడ్లు, డ్రైనేజీ,, పారిశుద్ధం, త్రాగునీటి వసతి, బస్సు సౌకర్యం తదితర సమస్యలు ప్రభుత్వం తీర్చకుంటే పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తామని తాండ్రవాసులు శుక్రవారం చెదురుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు అనంతరం పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందించారు గత ఎంతో కొంతకాలంగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని తాండవాసులవంత ఏకమై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తండా యువకులు దేవేందర్, రాజు బిక్షపతి, రమేష్, శ్రీను ,అనిల్, సురేష్, తరుణ్, నాగ, శివ, రవి , హరి నవీన్ అయ్యా తదితరులు ఉన్నారు

# నేడు పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం



వెల్దండ డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9:30 కు పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి తెలిపారు ఈనెల 11న జరగనున్న పంచాయతీ ఎన్నికల కు 270 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల సజావుగా జరిగేందుకు అధికారులకు శిక్షణ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు నేటి నుండి మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు

## గుణగుంట్ల పల్లి సర్పంచ్ ను శుభాకాంక్షలు తెలిపిన రిపోర్టర్స్ అమీర్ ఇబ్రహీం



ఊర్కొండ న్యూస్ 5వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం గుణగుండ్ల పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ నాయక్ ను ఉదయం రిపోర్టర్ అమీర్. నిజం రిపోర్టర్ ఇబ్రహీం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాల్వాతో. సన్మానించడం జరిగింది

## రైతు పండించిన ధాన్యంలో శివరామ క్షేత్రం ఆలయానికి బస్తా ధాన్యం విరాళం

**రైతు అన్న అశోక్ పద్మ దంపతులు**



ఖానాపురం, డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి):మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రం ఆలయానికి రైతు అన్న అశోక్ పద్మ దంపతులు ఖరీఫ్ సీజన్లో పండించిన దాన్యంలో బస్తా ధాన్యమును ఆలయానికి విరాళంగా అందజేసినట్లు ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. ఆలయానికి ధాన్యమును అందించిన దంపతులకు ఆలయ అర్చక స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంలో రైతుకు తోచిన సహాయంను ఆలయానికి విరాళంగా సమర్పించాలని గ్రామ రైతులను ఆలయ కమిటీ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరం



గద్వాల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి)గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులకు పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన, బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న రెండో దశ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల ఐదేళ్ల అభివృద్ధికి ఎన్నుకునే సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు నిర్వహిస్తున్న ఈ ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటు ముఖ్యమేనని తెలుసుకోవాలన్నారు. ఓటర్లు తమ ఓటు గల్లంతయిందని, ఇతర సమస్యలు చెప్పకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే మాస్టర్ ట్రైనర్స్ ను అడిగి పరిష్కరించుకోవాలన్నారు. ఈ శిక్షణలో బ్యాలెట్ బాక్స్ లను తెప్పించి మాదిరి పోలింగ్ కూడా చేస్తారన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అధికారులకు మొదటి విడత ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఓటు హక్కు ఉంటే ఫామ్ 14 ఇవ్వడం జరుగుతుందని, ఈ దరఖాస్తులను పూరించి సంబంధిత ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేస్తే ఈనెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం తమ జిల్లాల్లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శిక్షణకు హాజరైన అధికారుల హాజరు పట్టికను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో గద్వాల ఎంపీడీవో శైలజ, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమంటూ...బీజేపీ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన చాగపురం యువతఅలంపూర్ డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి)అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో పరశురాముడు అనే బిజెపి యువకుడు, అతనితో పాటు 40 మంది బిజెపి కార్యకర్తలు శుక్రవారం శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరడం జరిగింది.వారందరికీ అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ. సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచు ఎన్నికలలో పార్టీ మద్దతు తెల్పిన వారి గెలువుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలాధ్యక్షులు రుకుమానందరెడ్డి, ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు చాందు, లింగన్న, అల్లా బాకస్, ఆంజనేయులు, గొల్ల రామకృష్ణ, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.


### నిర్మాణ పనులను పరిశీలించిన కాపు నేతలు పెంటయ్యా, ఈవి శ్రీనివాస్ రావు



హనుమకొండ, డిసెంబరు 05 (వుదయం జిల్లా ప్రతినిధి) :జిల్లా మున్నూరు కాపుల నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ₹7 కోట్ల రూపాయల నిధులు తో పనులకు శ్రీకారం చుట్టింది. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, కాపు పెద్దలు కటకం పెంటయ్య, రాష్ట్ర కాపు నాయకులు ఇ.వి. శ్రీనివాస్ రావు, సూపర్వైజర్ లక్ష్మణ్ తో కలిసి నిర్మాణ పనులను పరిశీలించి, భవన నిర్మాణ పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి రాజకుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయరాదు.. ఎస్సై ముత్యం రాజేందర్

యపర్తి డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి): గ్రామపంచాయతీ 02వ సాధారణ ఎన్నికలు–2025 నేపథ్యంలో రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే





వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ హెచ్చరించారు.మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువత ఈ విషయాన్ని గమనించాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వాట్సప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఎక్స్ లలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవద్దని సూచించారు.రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసినా, కించపరిచేలా మాట్లాడినా, రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు.

### ధర్మసాగర్ పి హెచ్ సి లో కుటుంబ నియంత్రణ వారోత్సవం విజయవంతం

డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి ) ఈ రోజు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధర్మసాగర్ లో కుటుంబ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా 05.12.2025 రోజున 27 వ్యాసెక్టమీ ఆపరేషన్లు చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ శ్రీ కృష్ణారావు శస్త్ర చికిత్స నిపుణులు, డాక్టర్ అరుణ మండల వైద్యాధికారి, పల్లె డాక్టర్లు: డాక్టర్ అలేఖ్య, డాక్టర్ పుట్ట మహేందర్ రావు, సీనియర్ అసిస్టెంట్ రాధిక, సూపర్వైజర్లు కె రామ్మోహన్రావు, సులోచన, ప్రసన్న.

# రూ.508 కోట్ల 84 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వరంగల్, డిసెంబరు 05 (వుదయం జిల్లా ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి శుక్రవారం రోజున నర్సంపేట పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొనడానికి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మంత్రులు ఇతర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలసి ఈరోజు సుమారు రూ.508 కోట్ల 84 లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రూ. 56.40 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి నెక్కొండ హెచ్ఎఎం రోడ్డు 2ఎల్ +పీఎస్ / 4ఎల్ లైన్ల రహదారికురూ. 82.56 కోట్లతో హనుమకొండ –నర్సంపేట– మహబూబాబాద్ హెచ్ఎఎం రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుకు నర్సంపేటలో రూ. 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు,రూ.130.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల మరియు వసతి గృహముల నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు, నర్సంపేట పట్టణంలో రూ. 20.కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు,రూ.17.28 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి పాకాల హెచ్ఏఎం రోడ్డు 2ఎల్ +పీఎస్ లైన్ల పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

# పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి: ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి..



రాయపర్తి డిసెంబర్ 5(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి రెడ్డి అన్నారు. శుక్రవారం బంధనపెల్లి కొత్తూరు ఏకే తండా, పేర్కవేడు,గట్టికల్, ఊకల్ , పానిషీ తండ, జగనాథపల్లి దుబ్బ తండ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ప్రాథమిక వసతుల అభివృద్ధి, మహిళల సంక్షేమం,పేదల కోసం అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తీర్ణ, మహిళల సాధికారత, తెగల సంక్షేమం ,శుద్ధి నీటి సమస్యలు, రోడ్డు సౌకర్యాలు, విద్యుత్ సమస్యలు, పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సునీత రమేష్, కందికట్ల స్వప్న సంతోష్, హలావత్ సోమల నాయక్, తీగల సాయిలు చెవ్వ హేమలత కాశినాదం, బానోత్ లీలహరి సింగ్ , దేదవతి గోపాల్ వీరికి మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పుల్కనూరి దామోదర్, నంగునూరి అశోక్, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ,మండల నాయకులు ఉల్లెంగల నర్సయ్య, యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి .. సర్పంచ్ అభ్యర్థి గారే సహేంద్ర బిక్షపతి

రాయపర్తి డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి): రాయపర్తి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి గా గారే సహేంద్ర బిక్షపతి ఇంటింటి, రైతు కల్లాల లో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలుపరిష్కరించడంలో ముందుంటామన్నారు. గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి, విద్యుత్, రోడ్లు, విద్య, వైద్యం



సమస్య అయినా తీర్చడాన్ని గ్రామ అభివృద్ధి తోడు పడతానని అభ్యర్థి గారే సహేంద్ర బిక్షపతి ఇంటింటా బాల్ పట్టుకొని ప్రచారం చేస్తుంటే ప్రతి వాడలో తిరుగుతూ తప్పకుండా మీ అమూల్యమైన ఓటు నాకే వేసి మా గ్రామ భాగస్వామ్యం అవ్వాలని అభ్యర్థి కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి గౌస్ ఖాన్, ఆకారపు శంకర్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమ్మద్, ఐత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్



హ నుమ కొండ , డిసెంబర్ 05 (వుదయం జిల్లా ప్రతి నిధి): వరంగల్ ఎను మాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదా ములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల) ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదనవు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చినఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఎన్నికల పర్యవేక్షకులు జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ వి శ్రీనివాస్, శ్యామ్ సుందర్, రజనీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో టూవీలర్ను ఢీ కొట్టిన వ్యక్తికి జైలు శిక్ష 7వేలు జరిమానా

ఖానాపురం, డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి):మండల పరిధిలోని 2017 సంవత్సరంలో మద్యం సేవించి అజాగ్రత్తగా కారు నడుపుతూ టూవీలర్ను ఢీ కొట్టి ఇరువురి చావుకు కారణమైన కారు డ్రైవర్ కోట అజయ్ కి 8 సంవత్సరాల తర్వాత రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష 7వేల రూపాయల జరిమానాను విధిస్తూ జిల్లా ఫస్ట్ అడిషనల్ సెషన్స్ జడ్జి ప్రేమలత తీర్పు వెలువరించినట్లు స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. నిందితుని ఖమ్మం జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్ఐ తెలుపుతూ, 2017 సంవత్సరంలో ఎఫ్ఐఆర్ చేసిన అప్పటి స్టేషన్ ఎస్ఐ గురుస్వామి, అప్పటి సీఐ బోనాల కిషన్ ను, ప్రస్తుతం కేసును విచారణ నిమిత్తం సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టిన ప్రస్తుత దుగ్గొండి సీఐ సాయిరమణ, ఎస్ఐ రఘుపతిని, సెషన్స్ కోర్టు కానిస్టేబుల్ మహేశ్ ను, కేసును వాదించిన లాయర్ వెంకట్రాంలను నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అభినందించినట్లు తెలుపుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఎస్ఐ వాహనదారులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

# ఈశ్వరాచారిని పరామర్శించిన... ఆలేటి శ్రీనివాస్ గౌడ్



తుంగ తుర్తి( శాలి గౌరారం), డిసెంబర్ 5 , ( వుద య ం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని గత కొన్ని రోజులుగా బీసీ ఉద్యమం జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు క ల్పించ కుండా చేస్తున్న కాలయాపనకు తన ఆత్మహత్యతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలనే ఆలోచనతో "సాయి ఈశ్వరాచారి"తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకునే ప్రయత్నంలో ఒంటికి అయిన గాయాలతో గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఈశ్వరాచారిని శుక్రవారం రోజు పరామర్శించారు.

# పోగొట్టుకున్న మొబైల్ ను ఐదు నిమిషాల్లో తిరిగి అప్పగింత



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి):పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను ఐదు నిమిషాలలో బాధితునికి అప్పజెప్పినట్లు మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కాటారం గ్రామానికి చెందిన సోదరి అంకుల్, అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ ను మహదేవపూర్ బస్టాండ్ లో పోగొట్టుకున్నాడు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ను మహదేవపూర్ పోలీస్ వారు ఐదు నిమిషాల్లో, మొబైల్ కనుగొని, అట్టి మొబైల్ ను బాధితునికి అప్పగించి నట్లు తెలిపారు,

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్న ప్రసాద వితరణ




మధిర,డిసెంబర్ 5(వుదయం ప్రతినిధి) మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు.పల్లపోతు శ్రీనివాసరావు,సరోజ కుమారుడు పల్లపోతు మనోజ్ రాహుల్ (యూఎస్ఏ)ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, కపిలవాయి జగన్మోహన్ రావు, దాచేపల్లి రాము,కాజా చక్రధర రావు,చెడే రామ కోటేశ్వర రావు,బవిరిశెట్టిసాంబ శివరావు,వేముల నవీన్ కుమార్,పెరుమాళ్ళ వెంకటసత్యనారాయణ,కొత్తూరు నరసింహారావు, కొత్తమాసు రామారావు,గార్లపాటి సత్యనారాయణ,కాజా శ్రీనివాస రావు,సముద్రాల పాపారావు,దోకుపర్తి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు.

# మద్యం త్రాగి లారీ నడిపిన డ్రైవర్ పై కేసు నమోదు

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 05 (వుదయం జిల్లా ప్రతినిధి): మద్యం త్రాగి లారీని అడిగిన డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు మహాదేవుడు ఎస్సై కే పవన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కరీంనగర్ జిల్లా చిగురుమూడి మండలం, ఉల్లంపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి చిరంజీవి అనే లారీ డ్రైవర్ అతివేగంగా ఆజాగ్రత్తగా భారీ వేగంగా మద్యం త్రాగి, లారీని నడిపినందున అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రంథాలయ జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ – కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్



హనుమకొండ, డిసెంబరు 05 (వుదయం ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పి జి కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జనవరి నెలలో 8 మరియు 9 తేదీలలో" డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఇన్ అకాడమిక్ లైబ్రరీస్ నావిగేటింగ్ ఛాలెంజెస్ అండ్ లావరేజింగ్ ఆపర్చునిటీస్ "అనే అంశంపై నిర్వహించబడే రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ను కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ కర్నాటి ప్రతాపరెడ్డిఆవిష్కరించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేయు వైస్ ఛాన్స్ లర్ మాట్లాడుతూ ఆధునిక డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటరీ కరణ, క్లౌడ్ కంప్యూటింగ్ మరియు వివిధ రకాల గ్రంథాలయ సాఫ్ట్ వేర్ ల వినియోగం విద్యార్థి, సమాచార సేకరణ, జ్ఞానసముపార్జనలో మరియు పరిశోధనాభి వృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా పింగిళి మహిళా కళాశాల "అకడమిక్ లైబ్రరీలలో డిజిటల్ పరివర్తన: సవాళ్లను ఎదుర్కోవడం మరియు అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం"అంశంపై నిర్వహించబోయే జాతీయ సదస్సు విద్యార్థి, పరిశోధక విద్యార్థి మరియు అధ్యాపక బృంద పరిశోధన ఆసక్తిని పెంపొందించే విధంగా, వినూత్న సమాచార సముపార్జనకు ఉపయోగపడే సూచనలు ఇచ్చే విధంగా ఉండాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అనేక రకాల విభాగాలలో ఇదివరకు జాతీయ సదస్సులు ఎన్నో నిర్వహించామనీ, విద్యార్థులు జ్ఞానాన్ని,పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కళాశాలలోని సదస్సులు ఉపయోగపడుతాయని అదేవిధంగా విద్యార్థులు డిజిటల్ సమాచారాన్ని వినియోగించుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధులు కావాల్సిందిగా సూచించారు.సదస్సు కన్వీనర్ డా.బి. యుగంధర్ మాట్లాడుతూ టి ఎస్ హెచ్ ఈ సి సౌజన్యంతో నిర్వహించనున్న ఈ సదస్సులో ఆచార్యులు,విద్యావేత్తలు,అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విభాగాధిపతి డా.బి. యుగంధర్, డా.ఏ. సారంగపాణి, డా జి రాజు, డా. పి. రాజిరెడ్డి, డా.జె. లకన్ సింగ్అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి



జన్నారం, డిసెంబర్ 5(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.శుక్రవారం రోజున మహమ్మదాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి రామటెంకి శంకర్ తో పాటు పలువురు వార్డు మెంబర్ అభ్యర్థులు నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత ఆధ్వర్యంలో ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ సమక్షంలో వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆ హ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సింగం రమేష్, ఇమామ్, ఖాజామీయా, సాయిలు, కొండ పద్మ,సింగం యుగంధర్, హసన్ భాయ్, దుర్గం శివ, సునాకారి కార్తీక్, నీలం గంగాధర్, మై బిల్, అన్వర్ పాషా, ఫయాజ్ హైమత్,దుర్గం వినోద్ తదితరులు ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేత



ఖమ్మం వుదయం ప్రతినిధి డిసెంబర్ 5అన్ని రంగాలలో దినదినాభివృద్ధి చెందుతున్న, విస్తరిస్తున్న ఖమ్మం నగరంలో ప్రయాణీకుల సౌకర్యార్థం పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని ఎంపీ రవిచంద్ర శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం గయా మాస్, స్వర్ణ జయంతి, జైపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మం స్టేషన్ లో నిలిపే విధంగా అధికారులకు వెంటనే తగు ఆదేశాలివ్వాల్సిందిగా ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ ను కోరారు.స్వామి అయ్యప్ప కొలువైన కేరళలోని శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాల్సిందిగా వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర కోరారు.గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన,ఇంటర్ సిటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కరోనా నెలకొన్న సమయంలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట – విజయవాడ, డోర్నకల్ – భద్రాచలం, కాజీపేట – మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. కాజీపేట–విజయవాడ ప్యాసింజర్ రైలును భక్తుల సౌకర్యార్థం తిరుపతి వరకు పొడిగించాలని,కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.ఎంపీ వద్దిరాజు తన దృష్టికి తెచ్చిన సమస్యల పట్ల రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



మహబూబ్ నగర్ డిసెంబర్ 5( వుదయం ప్రతినిధి) జడ్చర్ల మండలంలోని గంగాపూర్ గ్రామపంచాయతీ లో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం సందర్శించారు.మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ శుక్రవారం తో ముగుస్తున్నందున నామినేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన నామినేషన్ పత్రాలను సరిగ్గా పరిశీలించి నమోదు చేసుకోవాలని, నిర్ణీత సమయం లోగా వచ్చిన నామినేషన్లు స్వీకరించాలని అన్నారు.శుక్రవారం మంచి రోజు అలాగే చివరి రోజు కావడం వలన నామినేషన్ దాఖలుకు అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో రావచ్చని, రద్దీ ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనపు సిబ్బందిని నియమించి,నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని,అలాగే నామినేషన్ డేటాను ఎప్పటికప్పుడు టీ పోల్ సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. టీ పోల్ యాప్ లో డేటా అప్లోడ్ కు ఆలస్యం కాకుండా కంప్యూటర్లను, ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నామినేషన్లు సమయానికి పూర్తి చేయాలని, ఐదు గంటల లోపు వచ్చిన అభ్యర్థులకు వరుస క్రమంలో ఆఖరి నుండి టోకెన్ స్లిప్‌లు ఇవ్వాలని, సాయంత్రం 5:00 గంటల తరువాత ఎట్టి పరిస్థితులలో కొత్త నామినేషన్లు స్వీకరించవద్దని, ఆదేశించారు.ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, న్యాయంగా, ఎన్నికల సంఘం జారీచేసిన నియమ నిబంధనలను పాటిస్తూ, ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని సూచించారు

# పోలింగ్ మెటీరియల్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలి..జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ డిసెంబర్ 5( వుదయం ప్రతినిధి) మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం రాజా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. జడ్.పి.ఉన్నత పాఠశాలలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కి ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో చర్చించి కలెక్టర్ సూచనలు చేశారు.జడ్.పి.ఉన్నత పాఠశాలలోపోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది సంఖ్య కు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని,వారికి బోజన సదుపాయం,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఎం పి.డి ఓ కు ఆమె సూచించారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రి పంపిణీ సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ గురించి చర్చించారు.ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ పంపిణీ చేసి వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. మండలంలో ఓ.పి.ఓల మరోసారి శిక్షణ నివ్వాలని అన్నారు. గ్రామాలలో ఎఫ్ ఎస్ టి బృందాలు మోడల్ కోడ్ అమలు పర్యవేక్షణ నిర్వహించాలని తహశీల్దార్ కు సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షులు అయూబ్

**– హెలికాప్టర్ లో నర్సంపేటకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి**



వరంగల్, డిసెంబర్ 05 (వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి వరంగల్ జిల్లా నర్సంపేటకు శుక్రవారం చేరుకున్నారు. హైదరాబాద్ నుండి హెలిక్యాప్టర్ లో నర్సంపేట పరిధిలోని బంజారా భవన్ వద్ద ఏర్పాటు చేసిన హెలీపాడ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, తదితరులు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు. హెలిపాడ్ వద్ద నుండి నర్సంపేటలోని వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు, ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి బయలుదేరారు.

# భారీ జనసందోహం మధ్య అట్టహాసంగా నామినేషన్ దాఖలు



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి):భారీ జనసందోహం మధ్య మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హసీనాభానో అక్బర్ ఖాన్ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు శుక్రవారం మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హసీనాభానో భారీ జన సందోహంతో మండలకేంద్రంలోని తన నివాసం నుండి గడి హనుమాన్ చౌరస్తా మీదిగా భారీ ర్యాలీ నిర్వహిస్తూ డప్పు చప్పులతో భాజ భాజంత్రీలతో భారీ సందడితో ర్యాలీతో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీకి చేరుకొని అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా హసీనా భానో అక్బర్ ఖాన్ లు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు గత 30 సంవత్సరాలుగా మహాదేవపూర్ మండలంలోని ప్రజలు ప్రతి దినం తనను ఆదరిస్తున్నారని దానిలోనే భాగంగా మహదేవపూర్ సర్పంచ్ గా మండల ఉమ్మడి మండలం ఎంపీపీగా మహాదేవపూర్ జడ్పిటిసిగా భారీ మెజార్టీతో గెలిపించారని మండల ప్రజలకు తన కుటుంబం రుణపడి ఉంటుందని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి మద్దతు పలకడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని మహాదేవపూర్ ప్రజల ఆశీస్సులు ఆదరణతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ గా అఖండ విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు, సహకారంతో గ్రామంలో ఉన్న ప్రతి సమస్య పరిష్కరించే విధంగా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు, అనంతరం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు యువకులను కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వేంసూరు మండలంలో శంభునిగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్



వేంసూరు డిసెంబర్ 5 (వుదయ ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని శంభుల గూడెం లోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం సర్పంచ్ అభ్యర్థిగా శంభూని గూడెంగూడెం అరవపల్లి నరసింహారావు వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి కేజీ మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.

# వేంసూరు మండలం జయలక్ష్మి పురంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్



వేంసూర్ డిసెంబర్ 5 (వుదయ ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని జయలక్ష్మి పురం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జయలక్ష్మి పురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గడిపర్తి శ్రీనివాసరావు వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి కేజీ మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నూతన వస్త్రాల వితరణ

మధిర, డిసెంబర్ 5,(వుదయం ప్రతినిధి)మానవసేవే మాధవసేవ అంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఎంతోమంది అభాగ్యులు మతిస్థిమితం కోల్పోయిన వారు నిరాశ్రయులు ఆశ్రయం పొందుతుండగా ఆశ్రమం కొరకు మధిర పట్టణంలోని మిరియాల కాంప్లెక్స్ లో ఉన్న న్యూ నీడ్స్ టైలర్స్ దునుకు హనుమంత రావు ఆశ్రమంలోని అందరికీ నూతన వస్త్రాలను వితరణగా అందజేశారు.పవన్ టైలర్స్ దునుకు వెంకటేశ్వరమ్మ చీరలు డ్రస్సులు అందజేశారు.ఈ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేసిన దాతలకు సహకరించిన సామాజిక సేవకులు రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావుకి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమ మద్యం అమ్మకాలపై నిఘా పెట్టండి



**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్ నగర్,( వుదయం ప్రతినిధి);**

అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సుధాకర్, అడిషనల్ ఎక్సైజ్ సూపర్డెంట్ నరసింహారెడ్డి, మండల స్థాయి సిఐలు ఎస్సై లతో కలిసి తన ఛాంబర్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బెల్ట్ షాపుల ను మూసి వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఏ ఫోర్ షాపులలో ఎక్కువ మొత్తంలో ఐ ఎం ఎల్, బీర్ అమ్మకుండా పర్యవేక్షణ చేయాలని అనుమతించబడిన పరిమాణానికి మించి బల్క్ లీటర్లను విక్రయించవద్దని అన్ని ఏ 4 దుకాణాలకు నోటీసులు జారీ చేయాలని ఎక్సైజ్ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా సిబ్బంది అందరూ గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతిరోజు ఎన్ని కేసులు నమోదయినవి పూర్తి వివరాలు జిల్లా ఎన్నికల అధికారి సెల్ కు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# దుష్ప్రచారాలు వ్యాప్తి చేయవద్దు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న దుష్ప్రచారాలపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ,(వుదయం ప్రతినిధి) ;**

సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్నట్లు పంచాయతీ ఎన్నికలకు సంబంధించి హైకోర్టు నుంచి ఎటువంటి ఆదేశాలు తనకు అందలేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ సర్పంచ్ ఎన్నికల విషయం లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు దుష్ప్రచారాలు సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేస్తున్నారని దీనిని నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు. పెద్దంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి చింతపట్ల సుహాసిని దాఖలు చేసిన నామినేషన్ ను తిరస్కరించిన, కలెక్టర్ మరియు ఎలక్షన్ అధికారులపైన తెలంగాణ హైకోర్టు ను ఆశ్రయించగా, వాదనలు విన్న గౌరవ హైకోర్టు నామినేషన్ ను అనుమతించమని తనను ఆదేశించిందని తప్పుడు వార్తలు వస్తున్నాయని హైకోర్టు నుంచి ఇప్పటివరకు తనకు ఎటువంటి ఆదేశాలు అందలేదని కలెక్టర్ పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలలో నేడు పర్యటించడం జరిగిందని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎటువంటి కోర్టు ప్రొసీడింగ్స్ కు హాజరు కాలేదని, జిల్లా కలెక్టర్ , పంచాయతీ ఎన్నికల విషయంలో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేసే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎవరు తప్పుడు వార్తలు వ్యాప్తి చేయవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

## కారులో రూ.4 కోట్ల హవాలా నగదు లభ్యం



**హైదరాబాద్ ,(వుదయం ప్రతినిధి) ;**

నగరంలోని శామీర్‌పేటలో కారులో భారీగా హవాలా నగదు లభ్యమైంది. టైర్లు, సీట్ల కింద రూ.4 కోట్ల నగదును పోలీసులు గుర్తించారు. హవాలా మార్గంలో తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. హవాలా డబ్బు కేసులో 2024లో ఓ వ్యక్తి పరారయ్యాడు. ఇవాళ ఆ వ్యక్తి భారీ మొత్తంలో నగదుతో నిజామాబాద్ నుంచి వస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

# సాయుధ దళాల నిధికి విరాళాలు అందజేయండి



**మహబూబ్ నగర్,( వుదయం ప్రతినిధి)**

సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా మన దేశ రక్షణలో త్యాగ నిరతితో అంకిత భావంతో మహత్తర భూమిక నిర్వహిస్తున్న సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన సైనిక పతాక దినోత్సవం నిధికి విరాళాలు అంద చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి లు విజ్ఞప్తి చేశారు. సాయుధ దళాల పతాక దినోత్సవ సందర్భముగా మాజీ సైనికులు, ఎన్ సి. సి క్యాడెట్ లతో కలిసి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి లు సాయుధ దళాల పతాక నిధికి విరాళం అంద చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎ. శ్రీనివాస్ రెడ్డి, త్రివిధ దళాల మాజీ సైనికులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన చల్ల రమాదేవి తిరుపతి రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి ,**

**(వుదయం జిల్లా ప్రతినిధి):**

మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చల్ల రమాదేవి తిరుపతి రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామ పంచాయతీలోని నామినేషన్ కేంద్రానికి చేరుకొని మాదాపూర్ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాదేవపూర్ గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం దశాబ్దాలుగా ప్రజలతో మమేకమై, సేవ చేస్తున్నామని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఆశీర్వాదంతో ముందుకు సాగుతు బీసీ వర్గాల అఖండ మద్దతు బహుజన సమాజాల విశ్వాసం మైనారిటీ ప్రజల అభిమానంతో అన్ని వర్గాల దృఢమైన ఆశీర్వాదాలతో మహాదేవపూర్‌లో దుద్దిల్ల శ్రీధర్ బాబుశ్రీను బాబు నాయకత్వం లోకాంగ్రెస్ జెండా ఎగరవేసి గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుతోట సుధాకర్, ఇర్షాద్, గొర్రె బాపు, గయాజ్ ఖాన్, చంటి, రాందాసు, తదితరులు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ**

**మహబూబ్ నగర్,( వుదయం ప్రతినిధి);**

రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శుక్రవారంమిడ్జిల్ మండలం ఎం పి.డి .ఓ కార్యాలయం లో తహసీల్దార్,ఎం. పి.డి.ఓ,పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికల ఏర్పాట్లపై చర్చించి సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ ను , బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు.పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఎం.పి.డి. ఓ కార్యాలయ ఆవరణ లో ఏర్పాటు చేయనున్న దృష్ట్యా పోలింగ్ మెటీరియల్ పంపిణీ కౌంటర్ లు ఏర్పాటు,వెహికల్ పార్కింగ్,బోజన ఏర్పాట్లను మ్యాప్ ద్వారా కలెక్టర్ కు ఎం.పి.డి. ఓ వివరించారు. కలెక్టర్ తో పాటు తహశీల్దార్ పులి రాజు, ఎం.పి.డి. ఓ గీతాంజలి తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి జిల్లా లోని రైతు సోదరి సోదరులకు, వ్యవసాయ శాఖ అతి ముఖ్యమైన సూచనలు మరియు హెచ్చరికలు

**పెద్దపల్లి ,(వుదయం ప్రతినిధి) ;**

మీరు ప్రస్తుతం వరి పంట కోసిన తరువాత వరి కొయ కాలు మరియు ఇతర పంట వ్యర్థాలు కాల్చి వేసి మీ భూములను పంట సాగుకు పనికిరాకుండా చేసుకుంటూ మీ వ్యవసాయాన్ని పాడు చేసుకుంటున్నారు.ఇట్లా కాల్చడం వల్ల నేల లో గల కోటానుకోట్ల అన్ని రకాల సూక్ష్మ జీవులు మరియు ఇతర జీవరాశులు చనిపోయి భూమి నిర్వీర్యమైపోయి, పంటల సాగుకు పనికి రాకుండా నిస్సారం అవుతుంది. ఇలా సూక్ష్మ జీవులు మరియు ఇతర జీవ రాసులు చనిపోవడం వ ల్ల మనం ఎన్ని రకాల ఎరువులు బస్తాలు బస్తాలు కుమ్మరించిన వేసిన మొక్కకు తీసుకోలేదు.ఎందుకంటే ఈ సూక్ష్మ జీవులు మన వేసిన యూరియా,డి. ఏ.పి, పోటాష్ మరియు ఇతర ఎరువులను మొక్కకు గ్రహించే రూపం లోకి మార్చుతాయి, మనం ఇలా వరి కొయ కాలు మరియు ఇతర పంట వ్యర్థాలు కాల్చడం వల్ల ఇవి అన్ని చనిపోతాయి, అప్పుడు పంట భూములన్ని కాల క్రమంగా పంటల సాగుకు పనికి రాకుండా పోతాయి మరి కొయ కాలు ఇతర ఇతర పంటల వ్యర్థాలు అవి మంచి సేంద్రియ పదార్థాలు, సూక్ష్మ జీవుల వృద్ధి కు ఇవి మంచి ఆహారం, భూమిలో సేంద్రీయ కర్బనం పెరగాలంటే వీటిని భూమిలో తప్పక కలిసి పోయేటట్లు చూడాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో కాల్చకూడదు పశువుల ఎరువులు, సేంద్రియ ఎరువులు, చెరువు మట్టి వాడడం ఇతర పద్ధతులు చాలా మంది రైతులు మర్చి పోయారు దానికి తోడు ఈ కాల్చి వేసి చెడ్డ పని అలవాటు చేసుకొన్నారు. దానికితోడు ఈ వరి కొయ కాలును మరియు ఇతర పంటల వ్యర్థాలను కూడా కాల్చివేసి పెద్ద పొరపాటు చేస్తున్నారు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుకుంటున్నాం. పంటలు పండక పోవడానికి కారణం, భూమిలోని సూక్ష్మజీవులు చనిపోవడమే. కావున రైతు సోదరులందరూ వరి కొయ కాలు కాల్చకుండా, సూపర్ పాస్ఫేట్ చల్లి నీరు పెట్టి నేల లో కలియ దున్నాలి, అప్పుడు ఈ కొయ కాలు భూమిలో కలిసిపోయి నేలకు అదనముగా సేంద్రియ పదార్థం అందిస్తుంది తద్వారా

1)యూరియా వాడకము సగానికి సగం తగ్గిపోతుంది,

2)భాస్వరం వాడకం పూర్తిగా తగ్గిపోతుంది,

3)నేలలో కర్బన శాతం పెరగడం వల్ల అన్ని సూక్ష్మ పోషక పదార్థాలు మొక్క కు అందుతాయి

4)పంట రోగ నిరోధక శక్తి పెంపొందించుకుని అన్ని రకాల చీడపీడలు తట్టుకొని ఆరోగ్యంగా పెరుగుతుంది.

5)తక్కువ సాగు ఖర్చుతో ఎక్కువ నాణ్యమైన దిగుబడి కి పొందుతారు రైతులందరూ మీ వ్యవసాయాన్ని పాడు చేసుకోకుండా ఉండాలంటే పై సూచనలు తప్పక పాటించ వలసిందిగా మనవి చేస్తున్నాం.

# పెద్దపల్లి మునిసిపల్ మహిళా పారిశుద్ధ కార్మికులకు స్వేటర్స్ పంపిణి

**పెద్దపల్లి,(వుదయం ప్రతినిధి)**

లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 320G జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రామ్ గారి అధికారిక పర్యటన సందర్భంగా పెద్దపల్లి మునిసిపల్ మహిళా పారిశుద్ధ కార్మికులకు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ బొడకుంట రాంకిషన్ గారి ఆర్థిక సహకారంతో 10,000/ రూపాయల విలువ గల స్వేటర్స్.

అందించడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు లయన్ బోడకుంట రాంకిషన్ గారు మాట్లాడుతూ కార్మికులు ఎండనక, వాననక, చలి లో కూడా పట్టణ పరిశుభ్రత కొరకు నిరంతరం శ్రమించే కార్మికులకు చిరు కానుకగా ఇట్టి స్వేటర్స్ ని అందించడం జరిగింది అని తెలిపారు. అలాగే జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రామ్ గారు మాట్లాడుతూ జిల్లా లోనే లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో చేసే సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా నిలిచింది, ప్రజల ఆరోగ్య పరిరక్షణ లో డాక్టర్ల పాత్ర తరువాత పరిశుద్ధ కార్మికులు ఉంటారు, కావున వీరికి స్వేటర్స్ ను అందిచడం చాలా గర్వించదగ్గ విషయంగా పేర్కొన్నారు.తేది: 05.12. 2025 రోజున మధ్యాహ్నం 02.30 గంటల నుండి జరిగిన ఈ కార్యక్రమంలో 320G జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రామ్ గారు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.రేకులపల్లి విజయ మేడం గారు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. T. వెంకటేశ్వర్ రావు గారు, DCS లయన్ వాసుదేవ రెడ్డి, గారు DCT లయన్ గాలిపల్లి వెంకట్ గారు లయన్స క్లబ్ అఫ్ పెద్దపల్లి mjf ప్రెసిడెంట్ లయన్ బోడకుంట రాంకిషన్, సెక్రెటరి లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ లయన్ కళాషికం మహేందర్ రావు, ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేశ్, మైక్రో క్యాబినేట్ మెంబెర్ లయన్ G. లక్ష్మయ్య, RC లయన్ రేకులపల్లి శశాంక, సీనియర్ సభ్యులు లయన్ బండ బాబు రావు, లయన్ కావేటి రాజగోపాల్, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, లయన్ కేతిపల్లి మహేందర్ రెడ్డి, లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ నిట్టూరి శ్రీనాథ్, లయన్ మామిడాల విజయ భాస్కర్, లయన్ కందుకూరి ప్రభాకర్ మరియు మునిసిపల్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ మాయాదేవి



**ఖానాపురం, (వుదయం ప్రతినిధి):**

మండలంలోని పలు నామినేషన్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ బాల మాయదేవి, కలెక్టర్ సత్య శారద సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థులు లైన్లో వేచి ఉండడంతో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసి త్వరగా నామినేషన్లు స్వీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్, జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ రాంరెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, మండల ఎన్నికల అసిస్టెంట్ అధికారి ఎంపీడీవో వనపర్తి అద్వైత, మండల ఎన్నికల నోడల్ ఆఫీసర్ తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎస్ఐ రఘుపతి, ఎంపీఓ సునీల్ కుమార్ తోపాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మైనర్లు డ్రైవింగ్ నడిపితే ప్రమాదాల గురించి అవగాహన



**సిద్దిపేట, (వుదయం ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, సిద్దిపేట పట్టణంలోని శుక్రవారం సెలస్టియల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ విజయ భాస్కర్ రోడ్ల భద్రత నియమాలు ట్రాఫిక్ రూల్స్ తదితర అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత, మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు వాటికి విధించే శిక్షలు, రోడ్డుపై వెళ్లేటప్పుడు మరియు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హనుమంత రెడ్డి మరియు సిబ్బంది ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్ పాల్గొన్నారు

# విద్యాధికారులు, ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సమీక్ష నిర్వహించినజిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,(వుదయం ప్రతినిధి)**

విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాల పర్యవేక్షణ లో అభ్యాసన అభివృద్ధి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పిల్లల్లో అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మండల విద్యాధికారులు (MEO) లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెలా పాఠశాలలను పరిశీలించి, సమీక్ష చేయాలని ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలోని 14 మంది మండల విద్యాధికారులు, 36 మంది కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తమ పరిధిలోని పాఠశాలలలో ప్రతి నెలా మానిటరింగ్ నిర్వహించి, బోధనా ప్రక్రియలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, సమీక్షా నివేదికను సిద్ధం చేసి, జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి సిలబస్‌ను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, అలాగే స్టడీ అవర్స్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కోరారు (Midline Assessment) యొక్క ఆన్‌లైన్ డేటా ఎంట్రీని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.అకాడమిక్ ప్యానల్ బృందాలు ఇటీవల పాఠశాలలలో నిర్వహించిన పరిశీలనలోఉపాధ్యాయుల బోధనా తీరు,పాఠశాల నిర్వహిస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు,విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం,తరగతి గదిలో గమనించిన లోపాలు ఉపాధ్యాయులకు ఇచ్చిన మెరుగుదల సూచనలు అంశాలపై సమగ్ర నివేదికను పరిశీలించామని కలెక్టర్ అన్నారు.తదుపరి, ఆ సూచనలు పాఠశాలలో అమలు అయ్యి అభ్యాసన ఫలితాల్లో ఎంత మేర మెరుగుదల వచ్చింది అనే అంశాలను ఒక నెల తరువాత తిరిగి పరిశీలించాలని, అదేవిధంగా, ప్రతి పాఠశాలను నిరంతరం మానిటర్ చేస్తూ, అవసరమైన సందర్భంలో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు.హెడ్మాస్టర్లతో కూడా ప్రత్యేకంగా నెలవారీ సమీక్షలు నిర్వహించి, పాఠశాల ప్రగతిపై పూర్తి వివరాలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'మల్లన్న ఉద్యానవనం' ప్రతిపాదిత స్థలం



**చేర్యాల, (వుదయం ప్రతినిధి);**

లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం, 130 ఎకరాల భూమి యజమాని.. కొమురవెల్లి మల్లికార్జునస్వామి కి ఉద్యానవమే లేదు. ప్రధాన ఆలయాల్లో భక్తులను ఆకర్షించే వాటిలో వనాలు ఒకటి. మల్లన్న గుడికి ఏటా రూ.21 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతోంది. ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా విలసిల్లుతున్నా భక్తులను ఆకర్షించేలా కొత్తవి చేపట్టడం లేదు. కొమురవెల్లి మండల కేంద్రంతో పాటు పక్కనే ఉన్న గౌరాయపల్లి, రాంసాగర్, కిష్టంపేట గ్రామాల్లోనే 100 ఎకరాలకు పైగా భూమి.. మల్లన్న పేరిట ఉంది. కొంత ఇటీవల ప్రభుత్వ కార్యాలయానికి కేటాయించగా మిగిలింది వృథాగా ఉంటోంది.మొక్కలు నాటి వదిలేసి.. మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో రాజీవ్ రహదారి పక్కనే కొమురవెల్లి స్వాగత తోరణం వద్ద 2022లో 'ఫ్రీడం పార్కు' ఏర్పాటు చేశారు. సుమారు అర ఎకరంలో అధికారులు మొక్కలు నాటి వదిలేశారు. వాటికి సంరక్షణ లేకపోవడంతో పాదుల్లోనే ఎండిపోయాయి. వాటి స్థానంలోనే హరితహారం, వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు నాటారు. అక్కడ కనీసం 10 శాతం మొక్కలైనా లేవు. కల్యాణ వేదిక వద్ద 'తోటబావి' ఉన్నా పొదలు మాత్రమే దర్శనమిస్తాయి. గతంలో ఆ తోటలోని పూలనే స్వామికి వినియోగించేవారు. ప్రస్తుతం ఏటా రూ.లక్షలు ఖర్చు చేసి కొనుగోలు చేస్తున్నారు. 'మల్లన్న' వనం పేరుతో పార్కుగా అభివృద్ధి చేయాలని గతంలో ఈవో అన్నపూర్ణ ఆలోచించి, స్థల పరిశీలన చేశారు. దేవాదాయ శాఖ కమిషనరుకు ప్రతిపాదనలు పంపారు. అక్కడే నిలిచిపోయింది.




# పోస్టల్ బ్యాలెట్ల జారీ వినియోగంపై శిక్షణ

**నారాయణపేట,( వుదయం ప్రతినిధి),**

నారాయణ పేట జిల్లాలో రెండో విడత ఎన్నికలు జరిగే నారాయణపేట,దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాలలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాలు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ జారీ, వినియోగం పై శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, స్టేజ్ 1 స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు , జోనల్ అధికారులతో శిక్షణ నిర్వహించారు.శిక్షణ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ

ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న పొరపాటు కూడా తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, నామినేషన్ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాల వెల్లడి, బ్యాలెట్ పేపర్ల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ ల జారీ, వినియోగం అత్యంత శ్రద్ధతో, పారదర్శకంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. రెండో విడత ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను శనివారం మధ్యాహ్నం 3 గంటల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే సింగిల్ నామినేషన్ దాఖలైన వార్డుల, గ్రామ పంచాయతీల ఫలితాలను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎన్ వో సీ ఇచ్చిన తర్వాత ప్రకటించాలని, అలాగే నామినేషన్లు ఉపసంహరణ తర్వాత కూడా ఒకే సర్పంచి అభ్యర్థి బరిలో ఉంటే నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు ఎలాంటి అంగ,ధన బలం ప్రలోబాలు తమపై లేవని ఆయా అభ్యర్థులతో డిక్లరేషన్ తీసుకుని ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి ఏకగ్రీవం చేయాలని, అందుకు కూడా నోడల్, కమిటి మెంబర్లు, జిల్లా ఎన్నికల అధికారి అనుమతి ఇచ్చిన తర్వాతే ప్రకటించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ల ఉపసంహరణ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి తహశీల్దార్ల కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఒకవేళ సర్పంచి, వార్డుల అభ్యర్థుల స్థానాలు ఏకగ్రీవం అయితే ఉప సర్పంచి ఎన్నిక కూడా చేయాల్సి ఉంటుందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన తర్వాత జిల్లా కేంద్రం నుంచి పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను ఆయా మండలాల ఎంపీడీవోలు మండల కేంద్రాలకు తీసుకువస్తారని ఆయన తెలిపారు. ఇక పోస్టల్ బ్యాలెట్ జారీ, వినియోగం గురించి తెలుపుతూ రక్షణ దళాల్లో పనిచేస్తున్న సర్వీస్ ఓటర్ల పోస్టల్ బ్యాలెట్లు తప్పనిసరిగా పంపాలని ఆదేశించారు. అయితే, సర్వీస్ ఓటర్ల జాబితాను ముందుగా సంపాదించి, గ్రామపంచాయతీ వారీగా, వార్డు వారీగా వర్గీకరించాలని నోడల్ అధికారులకు ఆయన సూచించారు. వారి ప్రస్తుత పని స్థలం చిరునామాలను సేకరించి సంబంధిత స్టేజ్ 1 ఆర్ ఓ ఎస్ కి పంపాలని ఆదేశించారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు మరియు ప్రీవెంటివ్ డిటెన్షన్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్లు జారీ చేయాలంటే ఫామ్ 14 ద్వారా ముందస్తు నమోదు తప్పనిసరి ఆయన స్పష్టం చేశారు. ఈ ఫామ్ 14 సమర్పించిన వారికే పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు సులభంగా ఓటు వేయడానికి ప్రతి మండలంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ల జారీ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా పనిచేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే ఎన్నికల హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా చదివి అనుసరించాలని పునర్ఘాటించారు. ప్రత్యక్షంగా ఓటు వేయలేని వారి ఓటు హక్కును రక్షించే ఈ కీలక ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు చేయకుండా నిర్వహించడం ప్రతి అధికారికి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. బరిలో నిలిచిన అభ్యర్థుల కు గుర్తుల కేటాయింపులో తెలుగు అక్షర మాల (ఆల్ఫాబెటికల్)ను ఆధారంగా కేటాయించాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా అధికారులు నిషితంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, తహసీల్దార్లు, స్టేజ్ 1,2రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# రెండు వారాల పాటు మెంతులు తీసుకుంటే..



మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. మెంతులు ఆరోగ్యానికి మంచిదనే విషయం అందరికీ తెలిసిందే. మెంతుల్లోని ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, సోడియం, పొటాషియం, విటమిన్–డి, విటమిన్– సి తదితర పోషకాలు ఉంటాయని, మెంతులో ఆరోగ్యానికి ఎంతో మంచివని నిపుణులు సూచిస్తున్నారు. రక్తహీనతను తొలగిస్తుంది: మెంతి గింజలు శరీరంలోని రక్తహీనతను తొలగించడంలో బాగా పని చేస్తాయి. ఇందులో కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: దయాబెటిస్ ఉన్న వారికి ఇది మంచి ఔషధమని నిపుణులు చెబుతున్నారు. మెంతులు పేగుల్లో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పని చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉండడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అలాగే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. జీర్ణక్రియ: మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మెంతులు గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో వాటిని తింటే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయంటున్నారు. అధికం తీసుకుంటే కూడా ప్రమాదమేనట: మెంతులను అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కొన్నిసార్లు అలెర్జీ వంటి సమస్యలు తలెత్తవచ్చు. కొంతమందిలో విరోచనాలు, వికారం, తల తిరగడం వంటి సమస్యలు కనిపించవచ్చు. అలర్జీ ఉన్నవారు: అలెర్జీలు ఉన్న వారు మెంతి గింజలు తినే ముందు వైద్యుడిని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు.

# బేకింగ్ సోడాను బెడ్‌కింద పెడితే ఏమవుతుంది?



బేకింగ్ సోడా వంటతో పాటు ఇప్పుడు మీ నిద్ర నాణ్యత, గది గాలి శుభ్రతను మెరుగుపరచడానికి కొత్త ట్రెండ్‌గా మారింది. సోడియం బైకార్బోనేట్ దుర్వాసనలను గ్రహించి, గాలిని తాజాగా మారుస్తుంది. ఇది పడకగదిలో శ్వాస సమస్యలను తగ్గించి, నిద్రను మెరుగుపరుస్తుంది. వంటగదిలో కేకులు, అప్పాలు చేయడానికి లేదా కొన్ని మొండి మరకలను తొలగించడానికి మాత్రమే ఉపయోగించే బేకింగ్ సోడా ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారింది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు తమ నిద్ర నాణ్యత, గదిలోని గాలి శుభ్రత గురించి ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యకు బేకింగ్ సోడా చాలా చవకైన, ప్రభావవంతమైన పరిష్కారం అని నిపుణులు, సోషల్ మీడియా వినియోగదారులు చెబుతున్నారు. బేకింగ్ సోడాలో ఉండే సోడియం బైకార్బోనేట్ అనేది తేలికపాటి ఆల్కలీన్ స్వభావం కలది. దీని ముఖ్యమైన లక్షణం ఏమిటంటే.. ఇది గాలిలోని దుర్వాసనలను గ్రహించే అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. బేకింగ్ సోడా గదిని పరిమళభరితంగా చేయకపోయినా దుర్వాసనను తొలగించి గాలిని తాజాగా మారుస్తుంది. పడకగదిలోని కాలుష్యం లేదా దుమ్ము కారణంగా మీకు ఊపిరాడనట్లు అనిపించినప్పుడు, బేకింగ్ సోడా ఉపయోగపడుతుంది. రాత్రిపూట ముక్కు మూసుకుపోవడం లేదా ఊపిరాడకపోవడం వల్ల నిద్ర పట్టడంలో ఇబ్బంది పడేవారికి బేకింగ్ సోడా ఒక చవకైన ఉపశమన మార్గం. ఇది చిన్నపాటి శ్వాస సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. మీరు పడకగదిలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి బేకింగ్ సోడాను ఉపయోగించాలనుకుంటే.. ఈ సాధారణ పద్ధతిని అనుసరించండి.. గిన్నె ఎంచుకోండి: శుభ్రమైన గాజు పింగాణీ లేదా మందపాటి ప్లాస్టిక్ కప్పు లేదా చిన్న గిన్నెను తీసుకోండి. పొడిని చల్లండి: ఈ గిన్నెలో బేకింగ్ సోడా పొడిని చదునైన ఉపరితలంపై పడేలా తేలికగా చల్లండి. ఉంచాల్సిన స్థలం: ఆ గిన్నెను ఎవరూ తన్నకుండా లేదా నెట్టకుండా సురక్షితంగా మంచం కింద ఉంచండి. చాలా మంది దీనిని మంచం మధ్యలో ఛాతీకి దగ్గరగా ఉన్న ప్రాంతాన్ని ప్రభావితం చేయడానికి ఉంచుతారు. గాలి నాణ్యతను మెరుగ్గా ఉంచడానికి ప్రతి 3 నుండి 4 వారాలకు ఒకసారి ఆ పాత పొడిని తీసివేసి, కొత్త బేకింగ్ సోడాను మార్చడం చాలా ముఖ్యం. వంటకు మించి ఇంటి వాతావరణాన్ని మెరుగుపరచడంలో బేకింగ్ సోడా చూపించే ప్రభావం దానిపై మీ దృక్పథాన్ని ఖచ్చితంగా మారుస్తుంది.

# 5 నిమిషాలు కేటాయిస్తే రోజంతా యాక్టివ్‌నెస్



ఈ రోజుల్లో, వేగంగా మారుతున్న జీవితంలో వ్యాయామం కోసం ప్రతిరోజూ జిమ్‌లో గంటలు గంటలు గడపడానికి, సుదీర్ఘమైన వ్యాయామం చేయడానికి చాలామందికి సమయం దొరకడం లేదు. ఈ రోజుల్లో, వేగంగా మారుతున్న జీవితంలో వ్యాయామం కోసం ప్రతిరోజూ జిమ్‌లో గంటలు గంటలు గడపడానికి, సుదీర్ఘమైన వ్యాయామం చేయడానికి చాలామందికి సమయం దొరకడం లేదు. 'సమయం లేదు' అనే కారణం చెప్పి, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. కానీ, కేవలం 30 నిమిషాలైనా వ్యాయామం చేయకపోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఈ సమస్యకు చెక్? పెట్టేందుకు నిపుణులు సూచిస్తున్న తేలికైన పద్ధతి మైక్రో–వర్కౌట్స్. కేవలం 5 నిమిషాలు చేసే ఈ వ్యాయామాలు శరీరాన్ని రోజంతా హుషారుగా ఉంచుతాయంటున్నారు నిపుణులు. మైక్రో–వర్కౌట్స్ అంటే రోజులో వేరువేరు సమయాల్లో, కేవలం 5 నుంచి 10 నిమిషాల పాటు చేసే చిన్నపాటి వ్యాయామాలు. ఈ వ్యాయామాలను మీ రోజువారీ పనుల మధ్య సులభంగా చేసుకోవచ్చు. ఉదయం కాఫీ బ్రేక్‌లో, మీటింగ్స్ మధ్య విరామాలలో, లేదా రాత్రి భోజనానికి ముందు కూడా చేసుకోవచ్చు. ఇవి జిమ్ మెంబర్‌షిప్‌తో పని లేకుండా, కేవలం శరీర బరువును ఉపయోగించి చేయగలిగే చిన్నపాటి కదలికలు. ఇవి కేవలం శారీరక ఆరోగ్యాన్నే కాక, మానసిక ఏకాగ్రతను, శక్తి స్థాయిలను కూడా పెంచడానికి సహాయపడతాయి. ముఖ్యంగా, నిరంతరంగా ఒకే చోట కూర్చునే ఉద్యోగులకు ఇది ఒక అద్భుతమైన ఆరోగ్య రహస్యం. మైక్రో–వర్కౌట్స్ అనేవి కేవలం సమయం లేని వారికి మాత్రమే కాదు, ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూపగల శక్తివంతమైన సాధనాలు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రోజంతా ఒకేసారి 30 నిమిషాలు వ్యాయామం చేయడం కంటే, రోజులో చిన్న చిన్న విరామాలలో 5–10 నిమిషాలు చురుకుగా కదలడం వల్ల కూడా దాదాపు అదే ఫలితాలు లభిస్తాయి. 1. శక్తి పెరుగుతుంది: ఒకే చోట ఎక్కువ సేపు కూర్చుంటే మన శరీరంలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కేవలం ఐదు నిమిషాల చిన్న వ్యాయామం చేయడం ద్వారా గుండె వేగం పెరుగుతుంది, మెదడుకు ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. ఇది తక్షణమే శరీరంలో పేరుకుపోయిన బద్ధకాన్ని తొలగించి, మిమ్మల్ని మరింత చురుకుగా, శక్తివంతంగా మారుస్తుంది. మధ్యాహ్నం వచ్చే నిద్రమత్తును తొలగించడానికి ఒక చిన్న వర్కౌట్ చాలా బాగా పనిచేస్తుంది. 2. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: భోజనం చేసిన తర్వాత కాసేపు నడవడం లేదా చిన్నపాటి వ్యాయామం చేయడం అనేది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నియంత్రించడానికి చాలా ముఖ్యం. ఉద్యోగులు భోజనం తర్వాత 5 నిమిషాలు మెట్లు ఎక్కడం లేదా కొన్ని స్క్వాట్స్ చేయడం ద్వారా, ఇన్సులిన్ మెరుగుపరచవచ్చు. ఇది ముఖ్యంగా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ప్రయోజనకరం.

# కివి నారింజ కంటే బెస్ట్..!




ఆరోగ్య ప్రయోజనాల పవర్‌హౌస్‌గా చెప్పవచ్చు. ఇందులో విటమిన్ సి, ఫైబర్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది కేవలం రుచికి మాత్రమే కాదు, మన శరీరంలోని ప్రతి భాగానికి మేలు చేస్తుంది. అనేక విదేశీ పండ్లలో కివి ఒకటి. దీని బయటి భాగం కొద్దిగా గరుకుగా ఉన్నా, లోపల ఆకుపచ్చని రంగు, నల్లటి గింజలతో అద్భుతమైన రుచిని, పోషకాలను అందిస్తుంది. వైద్యులు కూడా డెంగ్యూ వంటి రోగాల సమయంలో ప్లేట్‌లెట్స్‌ను పెంచడానికి కివి తినమని సిఫార్సు చేస్తుంటారు. విటమిన్ సి యొక్క అపారమైన మూలమైన కివిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వలన, మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది, జీర్ణ సమస్యలు మటుమాయమవుతాయి మరియు గుండె జబ్బుల నుండి రక్షణ లభిస్తుంది. కివి పండు రక్తపోటును తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం రక్త నాళాలను సడలించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కివి పండులో నారింజ పండు కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, జలుబు, ఫ్లూ వంటి సాధారణ అంటువ్యాధుల నుండి రక్షిస్తుంది. కివి పండులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలోని 'యాక్టినిడైన్' అనే ఎంజైమ్ ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. నిద్రలేమితో బాధపడేవారు రోజూ నిద్రపోయే ముందు ఒకటి లేదా రెండు కివి పండ్లను తింటే మంచిది. కివిలో సెరోటోనిన్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి నిద్రను ప్రేరేపించే హార్మోన్లను పెంచి, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. కివిలో ఉండే విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఇది చర్మాన్ని యవ్వనంగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు ముడతలను తగ్గిస్తుంది. కివిలో లుటిన్ జియాక్సంతిన్ అనే రెండు శక్తివంతమైన సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి వయస్సు సంబంధిత మస్క్యులర్ డిజెనరేషన్ నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి. కివి పండులో రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే లక్షణాలు ఉన్నాయి. రోజూ కివి తినడం వల్ల రక్తంలో కొవ్వు (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలు తగ్గుతాయి మరియు రక్తం పల్చగా ఉండటానికి సహాయపడుతుంది.

# టమాటాలు తింటే కిడ్నీలో రాళ్లు వస్తాయా!

కిడ్నీల్లో రాళ్లు అంటే చాలా మందికి వెంటనే గుర్తొచ్చే అపోహ టమాటాలు తినడం ఆపాలి అనేదే. టమాటాలు ఎక్కువగా తినడం లేదా వాటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు వస్తాయని చాలా మంది నమ్ముతారు. అయితే ఇది కేవలం ఒక అపోహ మాత్రమే అని నిపుణులు కొట్టిపారేస్తున్నారు. ప్రపంచంలో అత్యధికంగా తినే కూరగాయలలో టమోటా ఒకటి కాబట్టి ఇది నిజమైతే కిడ్నీలో రాళ్లతో బాధపడే వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉండాలి కదా అని వారు ప్రశ్నిస్తున్నారు. టమాటాలు కిడ్నీలో రాళ్లకు ముడిపడటానికి కారణం వాటిలో ఆక్సలేట్ ఉండటమే. కిడ్నీలో రాళ్లు ఏర్పడే రాళ్లలో కాల్షియం ఆక్సలేట్ రాళ్లు సర్వసాధారణం. అయితే టమాటాల్లో ఆక్సలేట్ చాలా తక్కువగా ఉంటుంది. 100 గ్రాముల టమాటాల్లో కేవలం 5 మిల్లీగ్రాముల ఆక్సలేట్ మాత్రమే ఉంటుంది. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి ఇంత తక్కువ మొత్తం సరిపోదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డీహైడ్రేషన్ : మూత్రపిండాల్లో రాళ్లు రావడానికి ప్రధాన కారణం డీహైడ్రేషన్. మీరు ఎక్కువగా కూర్చునే ఉద్యోగం చేసినా లేదా కఠినమైన శారీరక పనిలో పాల్గొన్నా రోజుకు కనీసం 2.5 లీటర్ల నుండి 3 లీటర్ల నీరు త్రాగడం తప్పనిసరి. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటానికి కారణం అంతర్లీన ఆరోగ్య పరిస్థితి, కొన్ని ఎంజైమ్‌ల లోపం లేదా జీవక్రియ సమస్యలు కావచ్చు. అరుదైన రుగ్మత: ఆక్సలోసిస్ అనే అరుదైన జీవక్రియ రుగ్మత కారణంగా మూత్రపిండాలు శరీరం నుండి కాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలను మూత్రం ద్వారా విసర్జించడం ఆపివేస్తాయి. ఇది కిడ్నీలు పనిచేయడం మానేయడానికి దారితీయవచ్చు. కిడ్నీలో అన్ని రాళ్లు ఒకే రకంగా ఉండవు. కాల్షియం ఆక్సలేట్‌తో పాటు యూరిక్ యాసిడ్, స్ట్రువైట్ రాళ్లు, సిస్టీన్ రాళ్లు వంటి ఇతర రకాల స్ఫటికాల వల్ల కూడా రాళ్లు ఏర్పడతాయి. కొన్ని మాంసాహార ఆహారాలు తినడం వల్ల కిడ్నీలో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందనే నమ్మకం కూడా తప్పు. యూరిక్ యాసిడ్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడితే, వైద్యులు మందులు సూచిస్తారు.



# దంతాలపై ఎనామిల్‌ను పాడుచేసే ఆహార అలవాట్లు!



ముత్యాల్లాంటి తెల్లని దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే, కేవలం రోజుకు రెండుసార్లు బ్రష్ చేస్తే సరిపోదు. మీరు రోజూ పాటించే కొన్ని చిన్న చిన్న ఆహారపు అలవాట్లు దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు ప్రధాన కారణం కావచ్చు. ముత్యాల్లాంటి తెల్లని దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే, కేవలం రోజుకు రెండుసార్లు బ్రష్ చేస్తే సరిపోదు. మీరు రోజూ పాటించే కొన్ని చిన్న చిన్న ఆహారపు అలవాట్లు దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు ప్రధాన కారణం కావచ్చు. దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు కొన్నిరకాల ఆహారపదార్థాలు తినకూడదంటున్నారు డెంటిస్ట్?లు. దంతాల ఆరోగ్యాన్ని దెబ్బదీసే అత్యంత హానికరమైన ఐదు ఆహారపు అలవాట్లు ఏవో తెలుసుకుందాం..

1. ఐస్ నమలడం: వేసవిలో చల్లని పానీయాలు తాగిన తర్వాత చివర్లో మిగిలిన ఐస్ ముక్కలను నమలడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. దంత వైద్యుల ప్రకారం ఇది అత్యంత చెత్త అలవాట్లలో ఒకటి. ఐస్ చాలా గట్టిగా ఉంటుంది. దాన్ని నమలడం వల్ల దంతాల ఎనామెల్ బలహీనపడటమే కాక, దంతాలు పగలడం లేదా చిట్లిపోవడం జరగవచ్చు. ఇది దంతాల సున్నితత్వాన్ని పెంచుతుంది. చల్లని పానీయాలు తాగిన తర్వాత ఐస్‌ను మింగేయాలి, కానీ నమలవద్దు. 2. స్నాక్స్ తరుచుగా తినడం: పదేపదే చిన్న చిన్న స్నాక్స్, ముఖ్యంగా కార్బోహైడ్రేట్లు లేదా చక్కెర ఎక్కువగా ఉన్న వాటిని తీసుకోవడం దంతాలకు చాలా ప్రమాదకరం. ఏదైనా తిన్న ప్రతిసారీ, నోటిలోని బ్యాక్టీరియా ఆహార శకలాలను ఉపయోగించి యాసిడ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాసిడ్ దంతాలపై దాడి చేసి ఎనామెల్‌ను కరిగిస్తుంది. రోజంతా పదేపదే తింటే, నోరు ఆ యాసిడ్ దాడి నుంచి కోలుకోవడానికి సమయం దొరకదు. స్నాక్స్ తీసుకునే సమయాన్ని పరిమితం చేయాలి. స్నాక్ తిన్న తర్వాత వెంటనే మంచి నీటితో నోటిని పుక్కిలించాలి. 3. పుల్లటి పండ్లు లేదా జ్యూసులు: నిమ్మకాయలు, నారింజ, ద్రాక్ష వంటి పుల్లటి పండ్ల రసాలు, సోడా, ఎనర్జీ డ్రింక్స్ వంటి పానీయాలు తరచుగా తాగడం లేదా నోటిలో ఎక్కువసేపు ఉంచుకోవడం దంతాల క్షయానికి దారితీస్తుంది. ఈ పానీయాలలో ఉండే అధిక ఆమ్లత్వం దంతాల ఎనామెల్‌ను నేరుగా కరిగించి, దంత క్షయం కలిగేలా చేస్తుంది. యాసిడ్ ఉన్న పానీయాలను స్ట్రా ఉపయోగించి తాగడం ద్వారా వాటిని దంతాలకు తక్కువగా తగిలేలా చేయవచ్చు. ఈ పానీయాలు తీసుకున్న వెంటనే బ్రష్ చేయకుండా, కేవలం నీటితో నోరు శుభ్రం చేసుకోవాలి. 4. రాత్రి పూట తిని బ్రష్ చేయకపోవడం: రాత్రి పడుకునే ముందు చిరుతిండ్లు తిని, సరిగ్గా బ్రష్ చేయకుండా నిద్రపోతే, అది నోటి ఆరోగ్యానికి ఒక పెద్ద ముప్పు. నిద్రపోతున్నప్పుడు లాలాజలం ఉత్పత్తి తగ్గిపోతుంది. లాలాజలం దంతాలను శుభ్రం చేయడంలో మరియు యాసిడ్‌ను తటస్థీకరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. నోటిలో ఆహార శకలాలు ఉంటే, లాలాజలం లేకపోవడం వల్ల బ్యాక్టీరియా సులభంగా పెరిగి, రాత్రంతా దంతాలపై దాడి చేస్తుంది. రాత్రి భోజనం చేసిన తర్వాత, పడుకోవడానికి ముందు కచ్చితంగా రెండు నిమిషాలు ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేయాలి.

# వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్బీఐ




లోన్లు తీసుకున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు చెప్పింది. ఈ మేరకు తాజాగా జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇవాళ అధికారికంగా ప్రకటించారు.దేశంలోని ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లుగా తెలిపారు. ఈ పరిణామంతో ప్రస్తుతం 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి తగ్గనుంది. ప్రస్తుతం 3.35 శాతంగా ఉన్న రివర్స్ రెపో రేటులో ఎలాంటి మార్పు లేదు. అదేవిధంగా క్యాష్ రిజర్వ్ రేషియో యథాతథంగా ఉండగా, ద్రవ్యోల్బణం అంచనా 4.2 శాతం వద్దే కొనసాగనుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉంది. కాగా, ఇప్పటికే వరుసగా రెండోసారి రెపో రేటు తగ్గడం విశేషం. ఈ సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. జీడీపీ వృద్ధి అంచనా 2025–26లో 6.5 శాతం నుంచి 6.7 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఆర్థిక వృద్ధిని మరింత ఊపందుకోవడానికి, ప్రజలకు చౌకైన రుణాలు అందేలా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తాజా వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. సామాన్యుడికి ఇది గొప్ప ఊరట కలిగించే నిర్ణయంగా ఆర్థిక నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# ఫిన్‌ఫ్లూయెన్సర్ అవధూత్ సాఠేపై సెబీ నిషేధం..

ఆర్థిక వ్యవహారాల ఇన్‌ఫ్లూయెన్సర్ అవధూత్ సాఠేకు సెబీ ఊహించని షాక్ ఇచ్చింది. ఈ మేరకు ఆయనతో పాటు భార్య గౌరీ సాఠే, వారి కంపెనీ అవధూత్ సాఠే ట్రేడింగ్ అకాడమీ ని ఏకంగా స్టాక్ మార్కెట్ నుంచి శాశ్వతంగా నిషేధించింది. గురువారం జారీ చేసిన ఆదేశాల మేరకు వారి నుంచి రూ.546 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రముఖ స్టాక్ మార్కెట్ ట్రైనర్‌గా అవధూత్ సాఠేకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షల మంది ఫాలోవర్స్ ఉన్న విషయం తెలిసిందే. మొదట విద్య పేరుతో కోర్సులు అమ్మారు. అనంతరం తన క్లాసుల్లో రియల్ టైమ్‌లో షేర్లు కొనండి, అమ్మండి, ఎంట్రీ ధర ఇద్దాం, స్టాప్‌లాస్ ఇద్దాం, టార్గెట్ ఇద్దాం అంటూ నేరుగా ట్రేడింగ్ సలహాలు ఇవ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఒక్కొక్కరు రూ.6.75 లక్షల వరకు ఫీజు కట్టి ప్రీమియం వాట్సాప్ గ్రూపుల్లో చేరారు. ఈ విషయంలో 2024లోనే సెబీ వార్నింగ్ ఇచ్చినా.. అవధూత్ సాఠే యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తూ ప్రైవేట్ వాట్సాప్ గ్రూపుల్లో తన దందా కొనసాగించాడు. దీంతో సెబీలో రిజిస్టర్ చేయించుకోకుండా పెట్టుబడి సలహాదారుగా ఆయన పనిచేశారని, లాభాలు చూపించి నష్టాలను దాచి అందరినీ మోసం చేశారని అభియోగాలు ఉన్నాయి. పైగా గ్యారంటీ రిటర్న్స్ అని తప్పుడు ఆశలు చూపి రిటైల్ ఇన్వెస్టర్లను మోసం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో సెబీ అవధూత్ సాఠే ట్రేడింగ్ అకాడమీని ఏకంగా స్టాక్ మార్కెట్ నుంచి శాశ్వతంగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.546 కోట్ల అక్రమ ఆదాయాన్ని బ్యాంక్ ఖాతాల నుంచి స్వాధీనం చేసుకుని ఫిక్స్‌డ్ డిపాజిట్లలో లాక్ చేయించింది.



## ఫుడ్ డెలివరీ సేవలను తాత్కాలికంగా నిలిపేసిన ఓలా

ప్రముఖ క్యాబ్ సేవల ప్లాట్‌ఫామ్ ఓలా కన్స్యూమర్ తన ఫుడ్ డెలివరీ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేసినట్లు తెలుస్తోంది. యాప్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత ఓలా ఫుడ్స్ సేవలు ఇకపై అందుబాటులో లేవని కనిపిస్తున్నట్లు మనీకంట్రోల్ తన కథనంలో పేర్కొంది. యాప్ పాత వెర్షన్‌లో సైతం ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ) ద్వారా పనిచేసే క్లౌడ్ కిచెన్ వ్యాపార ఆర్డర్లను కూడా తీసుకోవడంలేదు. అయితే, రైడ్–హెయిలింగ్ యాప్ ఓలా ఫుడ్స్‌ను పునఃప్రారంభిస్తుందా లేదా వ్యాపారాన్ని పూర్తిగా వదిలివేస్తుందా అనేది స్పష్టంగా తెలియదు. గడిచిన రెండేళ్ల కాలంలో ఓలా క్యాబ్ సేవలు, ఈ–స్కూటర్ల తయారీ మినహా వివిధ వ్యాపారాలను ప్రారంభించి, తర్వాత మూసేసింది. ముఖ్యంగా యూజ్‌డ్ కార్ల విభాగం ఓలా కార్స్, ఓలా డ్యాష్, క్విక్ కామర్స్ విభాగం లోనూ పైలెట్ ప్రాజెక్టుల రూపంలో కొంతకాలం నిర్వహించింది. ఫుడ్ డెలివరీ విభాగంలో ఓలా చేసిన మొదటి ప్రయత్నం ఇది మాత్రమే కాదు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ సంస్థ మొదట 2015లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. 2019లో, ఇది ఓలా ఫుడ్స్‌ను క్లౌడ్–కిచెన్‌గా ఇన్–హౌస్ బ్రాండ్‌లతో, ఓలా లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా డెలివరీలు చేసింది. ఆ తర్వాత 2023లోనూ కంపెనీ ప్రభుత్వ ఓఎన్‌డీసీలో చేరి తన క్యాబ్ సేవల యాప్ ద్వారానే ఫుడ్ డెలివరీ సేవలను అందించింది. 2024 డిసెంబర్ నాటికి 100 నగరాలకు ఫుడ్ డెలివరీ సేవలను విస్తరించింది. అయితే, పరిమిత ఆర్డర్ల కారణంగా ఓలా ఈ సేవలను నిలిపివేసింది.




## రూపాయి పతనంతో ఫ్రిడ్జ్‌లు, ఏసీల ధరలను పెంచే యోచనలో కంపెనీలు

గత కొన్ని ట్రేడింగ్ సెషన్లలో భారత కరెన్సీ రూపాయి విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దీంతో అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి రూ.90 దాటింది. ఈ క్రమంలో క్షీణిస్తున్న రూపాయి విలువ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఎయిర్ కండిషనర్ల నుంచి టెలివిజన్ ప్యానెల్‌ల వరకు ఉత్పత్తుల ధరలను 10 శాతం వరకు పెంచాలని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థలు భావిస్తున్నాయి. రూపాయి విలువ తగ్గడంతో పాటు, కంపెనీలు మెమరీ చిప్‌లకు సంబంధించి ముడిసరుకు ఖర్చులు, పెరుగుతున్న రాగి, ప్లాస్టిక్, ఇతర ముడిసరుకుల ఖర్చులను కూడా పరిశీలిస్తున్నాయి. దీనివల్ల పూర్తిగా తయారీలో ఖర్చులు ఎక్కువగా మారుతున్నాయని కంపెనీ చెబుతున్నాయి. ఫలితంగా స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర పెద్ద గృహోపకరణాల కంపెనీలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉన్నాయి. వివిధ బ్రాండ్‌ల కింద టీవీలను సరఫరా చేసే తయారీ కంపెనీ ఇప్పటికే 7–10 శాతం మేర ధరలను పెంచుతున్నట్లు ప్రకటించగా, ప్రముఖ గృహోపకరణాల తయారీ కంపెనీ తన రిఫ్రిజిరేటర్లు, ఏసీల ధరలను 5–7 శాతం పెంచాలని చూస్తోంది. ఈ పెంపు ప్రభావాన్ని ప్రజలు రాబోయే వారాల్లో లేదా 2026 ప్రారంభంలో చూడవచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.




## లక్మే సహ వ్యవస్థాపకురాలు సిమోన్ టాటా కన్నుమూత

ఇండియన్ కాస్మొటిక్స్, రిటైల్ రంగంలో ప్రముఖ వ్యక్తి, లక్మే సహ–వ్యవస్థాపకురాలు సిమోన్ టాటా (95) గురువారం తెల్లవారుజామున ముంబైలో వయసు మీద పడటంతో కన్నుమూశారు.ప్రముఖ వ్యాపారవేత్త, ప్రస్తుత టాటా ట్రస్టస్ ఛైర్మన్ నోయల్ టాటా కు తల్లి కాగా, దివంగత రతన్ టాటాకు ఆమె సవతి తల్లి. 1930లో స్విట్జర్లాండ్‌లో సిమోన్ జెజీభాయ్‌గా జన్మించిన ఆమె 1955లో టాటా కుటుంబ సభ్యుడు నావల్ హెచ్.టాటాను వివాహం చేసుకుని భారత్‌లోనే స్థిరపడ్డారు. ఈ ఇద్దరు దంపతులు నోయల్ టాటా, నెవిల్ టాటా అనే ఇద్దరు కుమారులను దత్తత తీసుకున్నారు. కాగా, సిమోన్ టాటా భారతదేశంలోనే మొదటి ప్రీమియం బ్యూటీ ప్రాడక్ట్ బ్రాండ్ లక్మేని 1952లో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కోరిక మేరకు సహ–వ్యవస్థాపకురాలిగా వ్యవహరించి.. ఆ బ్రాండ్‌ను దశాబ్దాల పాటు అగ్రపథంలో నడిపించారు. ఆ తర్వాత ట్రెంట్ రిటైల్ కంపెనీకి ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. సిమోన్ టాటా మరణం పట్ల టాటా ఫ్యామిలీ, దేశంలోని రిటైల్–బ్యూటీ రంగ వ్యాపారవేత్తలు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.




## షమీకి జాతీయ జట్టులో చోటు లేకపోవడంపై హర్భజన్ సెలక్టర్లను తీవ్రంగా విమర్శించారు



భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ మధ్య ఇటీవల చర్చనీయాంశమైన విషయం మొహమ్మద్ షమీకి జాతీయ జట్టులో చోటు లేకపోవడం. డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నప్పటికీ, సెలక్టర్లు అతన్ని పక్కకు పెట్టడం సరైనదేనా అని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశ్నించారు. షమీ లాంటి ప్రతిభావంతుడైన ఫాస్ట్ బౌలర్‌ను అవకాశం ఇవ్వకపోవడం ద్వారా టీమ్ సెలక్షన్ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని హర్భజన్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆయన తన సోషల్ మీడియా ద్వారా తీవ్ర వ్యాఖ్యలు చేశారు, ఇది క్రికెట్ ప్రేమికులలో కూడా చర్చకు దారితీసింది. భారతీయ క్రికెట్ బోర్డు (బీసీసీఐ) సెలక్టర్లు మంచి ప్రతిభలను సైడ్‌లైన్ చేస్తున్నారని హర్భజన్ ఆరోపించారు. డొమెస్టిక్ టోర్నీల్లో మెరిసే బౌలర్లు జాతీయ జట్టులోకి రాకపోవడం ద్వారా టీమ్‌కు దెబ్బ తగులుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్య భారత క్రికెట్ భవిష్యత్తుకు ఆటంకంగా మారుతోందని, సెలక్టర్లు ప్రదర్శనల ఆధారంగా మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని హర్భజన్ సూచించారు. ఇలాంటి తప్పిదాలు కొనసాగితే, యువతరం డిస్కరేజ్ అవుతుందని ఆయన హెచ్చరించారు.ప్రసిద్ధ్ కృష్ణ మంచి బౌలరే అని ఒప్పుకున్నప్పటికీ, అతనికి ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉందని హర్భజన్ పేర్కొన్నారు. వైట్ బాల్ క్రికెట్‌లో మ్యాచ్‌లు గెలిపించే స్థాయి బౌలర్లు ప్రస్తుత భారత టీమ్‌లో లేరని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ లోపాన్ని పరిష్కరించడానికి షమీ లాంటి అనుభవజ్ఞులను తిరిగి తీసుకురావాలని హర్భజన్ కోరారు. టీమ్ కంబైనేషన్‌లో మార్పులు తప్పని సరి అని, ఇది భారత క్రికెట్‌కు మేలు చేస్తుందని ఆయన నమ్ముతున్నారు. సమీపంలో సింధు మాస్టర్స్ అథ్లెటిక్ ట్రోఫీలో సర్వీసెస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో షమీ అద్భుతమైన ప్రదర్శన చేశారు.

## దుమ్ములేపిన మిచెల్ స్టార్క్.. 334 పరుగులకు ఇంగ్లాండ్ ఆలౌట్



అత్యంత ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ జరుగుతోంది.మిచెల్ స్టార్క్ దెబ్బకు 9 వికెట్లు కోల్పోయి 325 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్ 334 పరుగుల వద్ద ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో జో రూట్ 138 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ జాక్ క్రాలీ 76 పరుగులతో రాణించాడు. ఆఖర్లో వచ్చిన జోఫ్రా ఆర్చర్ 38 పరుగులు జోడించడంతో ఇంగ్లీష్ జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించగలిగింది. బెన్ డకెట్, ఓలీ పోప్, జెమీ స్మిత్, బ్రైడన్ కార్స్ సున్నా పరుగులకే పెవిలియన్ చేరారు. బెన్ స్టోక్స్ (19), విల్ జాక్స్ (19), గస్ అట్కిన్సన్ (4) తక్కువ స్కోరుకే ఔటయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6 వికెట్లు, మైఖేల్ నెసర్, స్కాట్ బోలాండ్, పాట్ కమిన్స్ తలో ఒక వికెట్ తీసుకున్నారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా 77 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ (33) గస్ అట్కిన్సన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.

## ఆ సిక్స్‌తోనే అర్థమైంది

దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో విరాట్ కోహ్లి జోరు మీదున్నాడని అతడు ఆరంభంలో కొట్టిన సిక్స్‌తోనే అర్థమైందని దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ అన్నాడు. ''దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో కోహ్లి సెంచరీ చేస్తాడని అనుకోలేదు కానీ.. ఓ మంచి ఇన్నింగ్స్ ఆడబోతున్నాడని ముందే అర్థమైంది. అతడు ఓ హుక్ షాట్ సిక్స్‌తో ఖాతా తెరిచాడు. సాధారణంగా విరాట్.. ఇన్నింగ్స్ మొదట్లో అలా గాల్లోకి షాట్ ఆడడు. రాంచి తొలి వన్డేలో సెంచరీ చేయడంతో వచ్చిన ఆత్మవిశ్వాసమది. అప్పుడే అనిపించింది అతడు జోరు మీద ఉన్నాడని. అలాంటి ఫామ్‌లో ఉన్న బ్యాటర్ సెంచరీ చేయడం సహజమే'' అని సన్నీ తెలిపాడు. కోహ్లి మద్దతుతో రుతురాజ్ గైక్వాడ్ సైతం సత్తా చాటాడని.. మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడని గావస్కర్ ప్రశంసించాడు. ''రుతురాజ్ ఎదుర్కొన్న తొలి బంతే బౌన్సర్. ఎలాగోలా దాన్ని బౌండరీకి పంపగలిగాడు. వెంటనే విరాట్ వచ్చి అతడితో మాట్లాడాడు. తర్వాత రుతురాజ్ ఆట మారింది. ఆత్మవిశ్వాసంతో ఆడాడు.



## అందుకే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికా

### వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్

ఇటీవలే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్‌కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు అతడిని రిలీజ్ చేసింది. అనంతరం అతడు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ యాజమాన్యం రస్సెల్‌ను పవర్ కోచ్‌గా నియమించుకుంది. అయితే తాను ఐపీఎల్‌కు వీడ్కోలు నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో, తాజాగా.. 'క్రిక్‌బజ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు. 'ఐపీఎల్ పెద్ద టోర్నీ. ఇందులో మ్యాచ్‌లు ఎక్కువ. ప్రయాణాలు కూడా అధికం. ప్రాక్టీస్, జిమ్, వర్క్‌లోడ్.. వీటన్నింటినీ సమతూకం చేసుకోవడం చాలా కష్టం. ఆల్‌రౌండర్‌గా నాకు మరింత ఛాలెంజింగ్. నేను కేవలం బ్యాటింగ్ చేస్తేనే సరిపోదు. ఒక మ్యాచ్‌లో కనీసం రెండు ఓవర్ల పాటు బౌలింగ్ చేయాలి. నేను చక్కగా బౌలింగ్ చేయగలిగాను అనుకున్నప్పుడే.. బ్యాటింగ్‌లో కూడా రాణించగలను. నేను కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చి, సిక్స్‌లు కొడితే సరిపోతుందనుకోను. బ్యాటింగ్, బౌలింగ్ రెండూ చేసినప్పుడే నేను ఆటను ఆస్వాదించగలను' అని ఆండ్రీ రస్సెల్ వివరించాడు. ''హాయ్ కేకేఆర్ ఫ్యాన్స్, నేను మీ ఆండ్రీ రస్సెల్. కేకేఆర్ అభిమానులకు ఓ విషయం చెప్పాలి. ఐపీఎల్ నుంచి నేను రిటైర్ అవుతున్నా. కేకేఆర్ నాకు ఎన్నో మంచి అవకాశాలను, అద్భుతమైన జ్ఞాపకాలను ఇచ్చింది. భారీ సిక్స్‌లు కొట్టడం, మ్యాచ్‌లు గెలవడం ఇవన్నీ ఒక గొప్ప ఆటగాడిలా మీ ముందుంచాయి.



# తెలుగు కుర్రాడు నితీశ్‌కు చాన్స్?



భారత్, సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ రసవత్తరంగా మారింది. తొలి వన్డేలో భారత్ విజయం సాధించగా.. రెండో వన్డేలో సౌతాఫ్రికా గెలిచి సిరీస్ 1–1తో సమం చేసింది. రెండో వన్డేల్లో భారత్ 359 పరుగుల లక్ష్యం పెట్టినా సౌతాఫ్రికా ముందు చిన్నదే అయిపోయింది. ఇప్పుడు సిరీస్ ఫలితం వైజాగ్‌లో రేపు జరిగే ఆఖరిదైన మూడో వన్డేపై ఆధారపడింది. కాబట్టి, ఈ మ్యాచ్ ఇరు జట్లకు డూ ఆర్ డై. ఇరు జట్ల ప్రదర్శనను చూస్తే ఈ మ్యాచ్ కూడా హోరాహోరీగా సాగడం ఖాయంగానే కనిపిస్తుంది. ఈ క్రమంలోనే భారత జట్టు తమ లోపాలను సరిదిద్దుకునే పనిలో పడింది. మూడో వన్డేకు తమ తుది జట్టులో పలు మార్పులు చేసే అవకాశం ఉంది.గత రెండు మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమైన తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి మూడో వన్డేలో చోటు దక్కే అవకాశం ఉంది. బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆకట్టుకోలేదు. రెండు మ్యాచ్‌ల్లో కలిపి 3 వికెట్లే తీశాడు. అంతకుమించి భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో అతనిపై టీమ్ మేనేజ్‌మెంట్ వేటు వేసే అవకాశాలే ఎక్కువ. అతని స్థానాన్ని నితీశ్‌తో భర్తీ చేయొచ్చు. నితీశ్ రాకతో బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్ దళానికి బలం చేకూరినట్టు అవుతుంది. అయితే, గత రెండు మ్యాచ్‌ల్లో బ్యాటర్లు బాగానే రాణించినా బౌలర్ల వైఫల్యమే కనిపించింది. మరి, స్పెషలిస్ట్ పేసర్ ప్రసిద్ధ్‌ను కాకుండా పేస్ ఆల్‌రౌండర్ నితీశ్‌ను తీసుకుంటారా? అన్న ప్రశ్న కూడా ఉంది. గాయం నుంచి కోలుకున్న తర్వాత రిషబ్ పంత్‌కు ఇదే తొలి వన్డే సిరీస్. అయితే, తొలి రెండు మ్యాచ్‌ల్లో అతనికి తుది జట్టులో చాన్స్ దక్కలేదు. రుతురాజ్ గైక్వాడ్‌ను తీసుకున్నారు. రెండో వన్డేలో గైక్వాడ్ శతకం బాదడంతో అతన్ని తప్పించడం కష్టమే. కానీ, టీమ్ మేనేజ్‌మెంట్ పంత్‌ను ఎలాగైనా తుది జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. అందుకోసం స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌పై వేటు వేయనున్నట్టు తెలుస్తోంది. సుందర్ రెండు వన్డేల్లోనూ నిరాశ పరిచాడు. తొలి మ్యాచ్‌లో 13 రన్స్ చేయగా.. రెండో వన్డేల్లో ఒక్క పరుగే చేసి పెవిలియన్ చేరాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. దీంతో సుందర్‌ను తప్పించి తుది జట్టులోకి పంత్‌ను తీసుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచనగా తెలుస్తోంది. సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో పంత్ రెండు మ్యాచ్‌ల్లోనూ నిరాశపరిచిన విషయం తెలిసిందే.

# అన్నగారు వచ్చేలా లేరు



నిర్మాతలకు వచ్చే ఆర్థిక చిక్కులు పెద్ద రిలీజులను ఎంత ఇబ్బంది పెడతాయో అఖండ 2 విషయంలో చూస్తున్నాం. అయితే ఇలాంటి ప్రాబ్లమ్స్ మనకే కాదు పక్క రాష్ట్రాల ప్రొడ్యూసర్లు సైతం ఫేస్ చేస్తున్నారు. కార్తీ హీరోగా రూపొందిన వా వతియార్(తెలుగులో అన్నగారు వస్తారు) డిసెంబర్ 12 విడుదల కావాల్సి ఉంది. ఆ మేరకు అధికారిక ప్రకటన ఇచ్చి ప్రమోషన్లు మొదలుపెట్టారు. కానీ ఈలోగా మదరాసు హై కోర్టు దాన్ని ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి తనకు రావాల్సిన 21 కోట్ల 78 లక్షలకు సంబంధించి కేసు వేయడంతో ఇప్పుడీ చిక్కుముడి వచ్చింది. ఆ సొమ్మును చెల్లిస్తే అన్నగారు వస్తారుకి రూట్ క్లియర్ అవుతుంది. నిర్మాత జ్ఞానవేల్ రాజా కంగువ నుంచే పలు ఇబ్బందులు పడుతున్న వైనం గురించి మీడియాలో చాలా కథనాలు వచ్చాయి. అది డిజాస్టర్ కావడం తీవ్ర ప్రభావం చూపించింది. రెండో భాగం ఆగిపోయింది. స్వయంగా సూర్య బంధువు కావడంతో ఇప్పటి దాకా ఎలాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకోలేదు. నిజానికి అన్నగారు వస్తారు చాన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తోంది. ఏదోలా అన్ని క్లియర్ చేసుకుని డిసెంబర్ కు రెడీ అయ్యారు. తీరా చూస్తే ఇప్పుడీ ట్విస్టు మళ్ళీ ఆగిపోయేలా చేసింది. ఇంకో వారం టైం ఉంది కాబట్టి పరిష్కారం చేస్తారేమో. కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన అన్నగారు వస్తారుకి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. కామెడీ టచ్ ఉన్న పోలీస్ ఆఫీసర్ గా కార్తీ ఇందులో విక్రమార్కుడు తరహా పాత్ర చేశాడు. ప్రోమోలు చూస్తే అదే అనిపిస్తోంది. ఇప్పటికైతే కార్తీ దీని గురించి స్పందించలేదు.

# అవకాశాన్ని ఆంధ్రకింగ్ వాడుకుంటాడా



రివ్యూస్, పబ్లిక్ టాక్ బాగున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయిన ఆంధ్రకింగ్ తాలూకా రెండో వారం నుంచి పికప్ ఆశిస్తున్నామని హీరో రామ్ తో పాటు టీమ్ మొత్తం అదే కాన్ఫిడెన్స్ చూపించడం తెలిసిందే. అయితే అఖండ 2 తాండవం పెద్ద ఎత్తున రిలీజ్ ఉండటంతో రామ్ చెప్పింది జరగదేమో అనుకున్నారందరూ. కానీ అనూహ్యంగా బాలయ్య సినిమా చివరి నిమిషంలో వాయిదా పడటంతో తెలుగు రాష్ట్రాల్లో వందలాది స్క్రీన్లకు అత్యవసరంగా ఫీడింగ్ అవసరమయ్యింది. దీంతో వారం చాలనుకుని తీసేసిన థియేటర్లలో సైతం ఆంధ్రకింగ్ తాలూకాని కొనసాగించబోతున్నట్టు ట్రేడ్ సమాచారం.సరే ఇదంతా బాగానే ఉంది కానీ ఇప్పటికిప్పుడు ఆంధ్రకింగ్ తాలూకా ఏ మేరకు పికప్ అందుకుంటుందనేది చూడాలి. అఖండ 2 ఉందనే ఉద్దేశంతో ఇతర నిర్మాతలెవరూ తమ రిలీజులు ప్లాన్ చేసుకోలేదు. పోటీలో ఇబ్బంది అవుతుందని భావించి డిసెంబర్ 12కు వెళ్లిపోయారు. సో ఆడియన్స్ కి వేరే ఆప్షన్ లేకుండా పోయింది. మరీ అనూహ్యంగా కాకపోయినా డీసెంట్ గా పుంజుకున్నా ఆంధ్రకింగ్ తాలూకాకు కొత్త వీకెండ్ కలిసి వస్తుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను కాస్త కదిలిస్తే మెరుగైన నెంబర్లు చూడొచ్చు. మైత్రి బృందం సరికొత్త ప్రమోషన్ ప్లాన్ లో ఉన్నట్టు అంతర్గతంగా వినిపిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే ఆంధ్రకింగ్ తాలూకాకి ఇది లాస్ట్ ఛాన్స్. మార్పు చూపించకపోతే ఇక చేతులు ఎత్తేసినట్టే. ఎందుకంటే డిసెంబర్ 12 కొత్త సినిమాలున్నాయి. ఒకవేళ సమస్య పరిష్కారం అయితే అఖండ 2నే రావొచ్చు. ఆపై ఓటిటి స్ట్రీమింగ్ దగ్గర ఉంటుంది కాబట్టి ఇంకెలాంటి అవకాశాలు ఉండవు.

# సాయిపల్లవి నిర్ణయాలు అందుకే ఆలస్యం



గ్లామర్ షో చేయకుండా నటననే నమ్ముకుని హీరోయిన్ గా నెగ్గుకురావడం చాలా కష్టం. రెగ్యులర్ పాత్రలకు దూరంగా ఉంటానంటే కెరీర్ ముందుకు వెళ్ళదు. కానీ ఈ థియరీ తప్పని రుజువు చేసిన నాయికగా సాయిపల్లవి స్థానం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. రామాయణలో సీతగా నటించిన తర్వాత తను కొత్తగా కమిట్ అయిన ప్రాజెక్టులు లేవు. రజనీకాంత్ హీరోగా కమల్ హాసన్ నిర్మించబోయే సినిమాలో తనను అడిగారట కానీ ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెన్నై టాక్. పారితోషికంగా పదిహేను కోట్లు అడగటంతో పాటు కాసిన్ని ఎక్కువ డిమాండ్లు పెట్టినందు వల్లే పెండింగ్ లో ఉందనే గాసిప్ తిరుగుతోంది.ఇది కాకుండా వెట్రిమారన్ తీస్తున్న అరసన్ కోసం సాయిపల్లవినే అడిగారట. పెర్ఫార్మన్స్ అవసరమైన క్యారెక్టర్ కావడంతో ఆమె మీదే హీరో శింబు సైతం ఆసక్తి చూపించాడట. ఇది కూడా ఇంకా తేలలేదు. నాలుగు వేల కోట్ల బడ్జెట్ తో రూపొందిన రామాయణలో తన పాత్ర ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవడం ఖాయమని నమ్ముతున్న సాయిపల్లవి ఆపై చేయబోయే సినిమాల విషయంలో తొందరపడకూడదని భావిస్తోందట. అందుకే డెసిషన్లు లేట్ అవుతున్నాయని సన్నిహితుల మాట. రామాయణ మొదటి భాగం పూర్తయిపోయింది. సెకండ్ పార్ట్ కొంచెం అవ్వగా మిగిలింది త్వరలోనే రీ స్టార్ట్ చేయబోతున్నారు. లైఫ్ టైం సీత లాంటి రోల్స్ చేశాక ఏ హీరోయిన్ అయినా డోలాయమానంలో పడటం సహజం. అయితే ఆదిపురుష్ తర్వాత కృతి సనన్, శ్రీరామ రాజ్యం తర్వాత నయనతార తమ రెగ్యులర్ పంథాలో హీరోయిన్లుగా కొనసాగుతున్నారు.


# నటనకు అవకాశం ఉన్న పాత్ర చేశా..



హీరో శ్రీ నందు నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ యామిని భాస్కర్ మీడియాతో ముచ్చటించారు. "నర్తనశాల' తర్వాత రెండేళ్లు గ్యాప్ వచ్చింది. డైరెక్టర్ వరుణ్ ఫ్రెండ్ ఈ కథ చెప్పాడు. డైవర్స్ తీసుకున్న అమ్మాయి, తనకు ఒక పిల్లాడు కూడా వుంటాడు. ఈ క్యారెక్టర్ చేస్తావా అని అడిగారు. కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేనుచేయలేదు. తర్వాత డైరెక్టర్ వరుణ్‌ని కలిశాను. ఆయన కథ చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను. పర్ఫార్మెన్స్‌కి చాలా స్కోప్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా తర్వాత నాకు మరిన్ని అవకాశాలు వస్తాయనే నమ్మకం ఉంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ బయటకు వచ్చిన తర్వాత అర్జున్ రెడ్డితో పోలికలు ఉన్నాయని చాలా మంది అన్నారు. అయితే పోస్టర్ లుక్కు అలా ఉంటుందేమో కానీ ఈ కథకు అర్జున్ రెడ్డికి సంబంధం లేదు. అర్జున్ రెడ్డి, సిద్ధార్థ ఈ రెండు క్యారెక్టర్స్ టోటల్ డిఫరెంట్. ఇందులో నా క్యారెక్టర్ పేరు శ్రావ్య. ఒక హానికరమైన రిలేషన్ నుంచి బయటకు వచ్చి స్వతహాగా బతకాలనుకుంటుంది. ఇదే సమయంలో సిద్ధార్థకి బ్రేక్ అప్ అయి ఉంటుంది. తను అన్ని వదిలేసి ఒక బస్తీలో ఉండడానికి వస్తాడు. అక్కడ మేము కనెక్ట్ అవుతాము. అప్పుడు ఒక ప్రేమ కథ మొదలవుతుంది. అక్కడి నుంచి చాలా బ్యూటీఫుల్ జర్నీ ఉంటుంది. ఇది ఒక సహజమైన ప్రేమ కథ. అందరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది' అని కథానాయిక యామిని భాస్కర్ చెప్పారు.

# ఆది పినిశెట్టి ఎంగేంజింగ్ థ్రిల్లర్ మూవీ "డ్రైవ్" టీజర్ రిలీజ్

ఆది పినిశెట్టి హీరోగా నటిస్తున్న థ్రిల్లర్ మూవీ "డ్రైవ్". ఈ చిత్రంలో మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్ గా కనిపించనుంది. "డ్రైవ్" సినిమాను భవ్య క్రియేషన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ వి.ఆనంద్ ప్రసాద్ నిర్మించారు. జెనూస్ మొహమద్ దర్శకత్వం వహించారు. ఈ నెల 12న "డ్రైవ్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. "డ్రైవ్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే – తన తండ్రి



స్థాపించిన ప్రజా మీడియా కార్పొరేషన్ వారసుడిగా సంస్థను విజయవంతంగా నిర్వహిస్తుంటాడు హీరో ఆది పినిశెట్టి. సౌత్ ఇండియాలో పేరున్న ఈ సంస్థ అక్కౌంట్స్ ను ఒక హ్యాకర్ హ్యాక్ చేస్తాడు. ఈ హ్యాక్ తో ప్రజా మీడియా కార్పొరేషన్ గౌరవం, క్రెడిబిలిటీ ప్రశ్నార్థకంలో పడతాయి. ఈ హ్యాకర్ ఎవరు ?, ప్రజా మీడియా కార్పొరేషన్ తో పాటు హీరో పర్సనల్ లైఫ్ ను ఎందుకు టార్గెట్ చేశాడు ?. ఆ హ్యాకర్ ను హీరో పట్టుకోగలిగాడా ? లేదా ? అనేది టీజర్ లో ఆసక్తి కలిగిస్తోంది.

# అందర్నీ భయపెట్టే 'ఈషా'



వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ 'ఈషా' చిత్రాన్ని ఈనెల 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సమర్పకుడు ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, 'దర్శకుడు శ్రీనివాస్ నాకు పదిహేను సంవత్సరాల నుంచి తెలుసు. సినిమా అంటే ఎంతో పాషన్ ఉన్న వ్యక్తి. వాసు, వంశీ నాకు సోదరుల లాంటి వారు. వీళ్ళ జర్నీ చూస్తే నాకు వాళ్లు చిన్న సినిమాలకు ఇస్తున్న ఆశ, సపోర్ట్ ఎంతో గొప్పది. డబ్బుంటే సినిమా చేయవచ్చు.కానీ ఆ సినిమాను థియేటర్ వరకు తీసుకెళ్లాలంటే కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి ప్లానింగ్ కావాలి. అది ఇప్పుడు వాసు, వంశీ చేస్తున్నారు' అని అన్నారు. 'మా మీద నమ్మకంతో దామోదర ప్రసాద్ ఈ సినిమాను మా చేతిలో పెట్టారు. 'అందరిని భయపెట్టే సినిమా. చివరి పదిహేను నిమిషాలు సినిమా అందరికి ఎంతో థ్రిల్‌ను కలిగిస్తుంది. చివరి పదిహేను నిమిషాలు అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇక ఈ సినిమాను హార్ట్ వీక్‌గా ఉన్నవాళ్లు మాత్రం చూడొద్దు' బన్నీవాస్ అన్నారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ, 'ఈ సినిమా చూసిన తరువాత నేను ఆత్మలు ఉన్నాయని నమ్ముతున్నాను' అని చెప్పారు.

# అందమైన అనుబంధానికి ప్రతీక..

హీరో నాగ శౌర్య నటిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. గురువారం మేకర్స్ సినిమాలోని 'పొమ్మంటే..' అనే ఎమోషనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన ఈ పాట మెలోడీ, ఎమోషన్‌తో ఆకట్టుకుంది. విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబంధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్రబోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు.

గాయకులు విజయ్ యేసు దాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్‌తో మరింత హార్ట్ టచ్చింగ్‌గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది. విజువల్‌గా ఈ పాటలో నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్ మిస్ అండర్ స్టాండింగ్ ద్వారా విడిపోయిన బ్రదర్, సిస్టర్స్‌గా కనిపించారు. ఇది తోబుట్టువుల ప్రేమకు మనసుని కదిలించే సాంగ్ అని చిత్రయూనిట్ తెలిపింది.





సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ నివాసంలో కలిసిన సైనిక్ వెల్ఫేర్ ప్రతినిధులు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఈ సందర్భంగా ఆయన లక్ష రూపాయల విరాళం అందించారు. అనంతరం బోల్డ్ అండ్ బ్రేవ్ పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. కార్యక్రమం లో సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కర్నల్ రమేష్ కుమార్, కెప్టెన్ శ్రీనేష్ కుమార్, కెప్టెన్ నరోత్తమ్ రెడ్డి, కెప్టెన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియాకు అడుగులు

**మొదటి పేజీ తరవాత..**

మరమ్మతులకు చేసే బదులు నూతన భవనాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. సైకిల్ ట్రాక్‌లు, వాకింగ్ పాత్‌లతో పాటు ప్రతి పనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం తెలిపారు. ఉస్మానియా విద్యార్థుల పోరాట ప్రతిమను ప్రతిబింబించే చిహ్నాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీని ఈ నెల 10వ తేదీన సందర్శించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అకడమిక్ బ్లాక్‌లు, హాస్టళ్లను పరిశీలిస్తానని సీఎం తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధి పనులకు సంబంధించి విద్యార్థులు, బోధనా సిబ్బంది అభిప్రాయాలు స్వీకరించాలని సీఎం అధికారులకు సూచించారు. తొలుత అభివృద్ధి నమూనాలు వారి ముందు ఉంచాలని.. తర్వాత వారి అభిప్రాయాలు తెలిపేందుకు డ్రాప్ బాక్స్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వారి అభిప్రాయాలకు ప్రాధాన్యమిస్తూ ఈ నెలాఖరు నాటికి అభివృద్ధి ప్రణాళికలపై తుది నిర్ణయం ఖరారు కావాలని సీఎం తెలిపారు.



సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టుకు హైడ్రా కమిషనర్ క్షమాపణ

**బతుకమ్మకుంట కేసు విచారణలో రంగనాథ్**

**కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలిపిన కోర్టు**

**వుదయం, హైదరాబాద్:**



హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ కోర్టుకు వచ్చారు.

**అసలేం జరిగింది..**

హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ ఎ.సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు

# ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సందేశం**

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**



2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే దిశలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కీలక భూమిక పోషిస్తుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనుం డడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నందుకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి సోనియా గాంధీ అభినంద నలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక, ప్రాముఖ్యమైన ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కాదల్చిన వారికి ఈ సమ్మిట్ ఒక వేదికగా అందిస్తుందని ఆమె తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ-వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇస్తూ మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా గాంధీ ఈ లేఖలో ప్రస్తావించారు. తెలంగాణలోని మానవ వనరులు, సహజ వనరులు, ప్రజల వ్యాపార నైపుణ్యం, అంతర్జాతీయ ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని ఆమె తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే వారందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం ఆదేశిస్తే.. రాజీనామా

**ఎమ్మెల్యే దానం నాగేందర్**

**వుదయం, హైదరాబాద్ :**



ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తం లోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ (అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ.1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు. "రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తాను. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుంది'' అని దానం నాగేందర్ అన్నారు.







# విజన్‌కు రూపకల్పన

**మొదటి పేజీ తరవాత..**

'ఈజ్ ఆఫ్ అట్రాక్టింగ్ టాలెంట్'పై కూడా దృష్టిసారించింది. మేధస్సును ఆకర్షించే తొలి భారత రాష్ట్రంగా నిలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుంది. 2047 నాటికి ప్రతి తెలంగాణ రైతు ఉత్పత్తిదారునిగా, ప్రాసెసర్‌గా, బ్రాండ్ యజమానిగా, ఎగుమతిదారుగా ఎదగాలన్నదే ప్రభుత్వం లక్ష్యం. ఆధునిక టెక్నాలజీతో పాటు సుస్థిర సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సాహించనుంది. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ, నైపుణ్యాలు, అవకాశాలు కల్పించి తద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ప్రణాళికలు చేస్తున్నారు. బాలికలకు నాణ్యమైన పాఠశాల విద్య, డిజిటల్ లెర్నింగ్, స్టెమ్ (ఎస్టీఈఎం) పరిజ్ఞానం ద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుంది.

# వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా



**మొదటి పేజీ తరవాత..**

ఎంత వేగంగా వినియోగదారులకు అందిస్తాయన్న దానిపైనే అసలైన ఫలితం ఆధారపడి ఉంటుంది. అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది ఆర్బీఐ. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది.

హోమ్‌లోన్ వినియోగదారులకు గుడ్‌న్యూస్.. హోమ్‌లోన్ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. రెపోరేటును మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో రెపోరేటు 5.25 శాతానికి దిగి వచ్చింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు నాలుగు సార్లు ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించింది. దీంతో ఏడాదిలో 125 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటు తగ్గింది. దీనివల్ల హోమ్‌లోన్ తీసుకున్నవారికి పెద్ద మొత్తంలో ఆదా అవుతోంది. ఆర్బీఐ 100 బేసిస్ పాయింట్లు రెపోరేటును తగ్గించడంతో వడ్డీ ప్రయోజనాన్ని ఇప్పటికే బ్యాంకులు రుణ గ్రహీతలకు బదిలీ చేశాయి. తాజాగా మరో 25 బేసిస్ పాయింట్లు కూడా తగ్గించడంతో ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటుతో (ఈబీఎల్‌ఆర్) ముడిపడిన గృహ రుణాల ఈఎంఐ భారం త్వరలో తగ్గనుంది. గతేడాది వరకు 9 శాతం ఉన్న వడ్డీ రేట్లు ఇప్పుడు 7.5 శాతం కంటే తక్కువకే లభిస్తున్నాయి. దీనివల్ల దీర్ఘకాలంలో పెద్దమొత్తంలో వినియోగదారులకు ఆదా అవుతుంది. రూ.50 లక్షల రుణంపై 125 బేసిస్ పాయింట్లు తగ్గింపు వల్ల దీర్ఘకాలంలో దాదాపు రూ.9 లక్షల మేర ఆదా అవుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

ఉదాహరణకు 'ఏ' అనే వ్యక్తి 20 ఏళ్ల కాలానికి రూ.50 లక్షలు రుణం తీసుకున్నాడనుకుందాం. ఆర్‌బీఐ రెపో రేట్లు తగ్గించకముందు 8.50 శాతం వడ్డీ అనుకుంటే నెలనెలా రూ.43,391 చొప్పున ఈఎంఐ రూపంలో చెల్లించాల్సి వచ్చేది. రెపో రేటు తగ్గించడం వల్ల వడ్డీ 7.25 శాతానికి దిగి వస్తుంది. దీంతో ఈఎంఐ భారం రూ.39,518కు తగ్గుతుంది. అంటే నెలకు దాదాపు రూ.4వేలు ఆదా అయినట్లే. దీర్ఘకాలంలో రూ.9.29 లక్షల మేర ఆదా అవుతుంది. వడ్డీ రేటు తగ్గించిన మునుపటిలానే ఈఎంఐ చెల్లిస్తూ వెళితే రుణ కిస్తీల సంఖ్య తగ్గుతుంది. అలా దాదాపు 42 నెలల ఈఎంఐ భారం తగ్గుతుంది. దీనివల్ల దాదాపు రూ.18 లక్షలు ఆదా అవుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ బ్యాంకులు/ ఆర్థిక సంస్థలు వడ్డీ ప్రయోజనాన్ని బదిలీ చేసినప్పుడు ఈఎంఐ తగ్గించుకోవడానికి బదులు చెల్లింపు వ్యవధి కాలాన్ని తగ్గించుకోవడానికి మొగ్గుచూపడం మంచిదని సూచిస్తున్నారు.

**ఎఫ్‌డీ రేట్లు తగ్గుముఖం..**

ఆర్‌బీఐ రెపోరేటు తగ్గించడం వల్ల రుణ వినియోగదారులకు లాభమే అయినా.. డిపాజిట్‌దారులకు మాత్రం ఖేదమనే చెప్పాలి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై (ఎఫ్‌డీ) వడ్డీ రేట్లను తగ్గించనున్నాయి. అయితే, ఇప్పటికే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినవారిపై ప్రభావం లేకపోయినా.. కొత్తగా డిపాజిట్ చేసే వారికి మాత్రం తక్కువ వడ్డీ లభించనుంది. ప్రస్తుతం దీర్ఘకాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కొన్ని బ్యాంకులు గరిష్ఠంగా 7-7.25 మధ్య వడ్డీని అందిస్తున్నాయి. ఇకపై ఈ మొత్తం ఇంకా తగ్గనుంది.



# గ్లోబెల్ సమ్మిట్‌కు విద్యుత్ శాఖ విస్తృత ఏర్పాట్లు

**మొదటి పేజీ తరవాత..**

నియమించడం జరిగింది. దీనికి తోడు దాదాపు 150 మంది విద్యుత్ అధికారులు, సిబ్బంది రేపు శనివారం నుండి సదస్సు ముగిసే వరకు ఆ ప్రాంతంలో సరఫరా తీరును పర్యవేక్షిస్తుంటారని సీఎండీ తెలిపారు. శుక్రవారం ఉదయం చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో సీఎండీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబెల్ సమ్మిట్ కు దేశ, విదేశాలకు సంబంధించిన పలువురు ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొంటారని విద్యుత్ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది, అధికారులు ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ సర్కిళ్ల సిబ్బంది తప్పనిసరిగా సేఫ్టీ జాకెట్లు ధరించాలని, క్విక్ రెస్పాన్స్ టీం వాహనాలు, ఇతర పరికరాలు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఫ్యూచర్ సిటీలో ఏఐ యూనివర్సిటీ

**ఏఐ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుకు ఆస్ట్రేలియాతో కీలక ఒప్పందం**

- సీఎం రేవంత్‌రెడ్డి కృషితోనే రాష్ట్రానికి విదేశీ విశ్వవిద్యాలయం
- 'డిజిటల్ ఇండియా'కు తెలంగాణ ముఖ ద్వారం

**ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి**




**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

ఆస్ట్రేలియాకు చెందిన డీకిన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కృత్రిమ మేధకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే ఈ తరహా నైపుణ్య శిక్షణ కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్) మొట్టమొదటిది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యా మంత్రి జూలియన్ హిల్ తో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల బాబు ఎంఓయు వివరాలను వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను నెలకొల్పనున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. డీకిన్ అప్లయిడ్ ఆర్టిఫిషియల్ ఇన్ స్టిట్యూట్ ఈ ఎక్సెలెన్స్ సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిర్వహిస్తుందని ఆయన వివరించారు.

కాలేజీల నుంచి అకడమిక్ గ్రాడ్యుయేట్లను కాకుండా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో కూడిన ప్రతిభావంతులను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆస్ట్రేలియా ప్రభుత్వంతో ఈ భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్టు ఆయన చెప్పారు. విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకురావడానికి సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఒప్పందం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ పాలన, ఆరోగ్యం, విద్య, ఐటీ, లైఫ్ సైన్సెస్, వ్యవసాయం, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మెటల్స్ రంగాల్లో పరిశోధన, నైపుణ్య శిక్షణ అందజేయడానికి ఈ సెంటర్ ఎక్స్ లెన్స్ ఉపయోగపడుతుంది. డిజిటల్ ఇండియా భవిష్యత్తుకు తెలంగాణ ముఖ ద్వారం కానుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

"రాష్ట్రంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో కూడా నైపుణ్య శిక్షణ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాను సందర్శించిన సందర్భంగా డీకిన్ యూనివర్సిటీని రాష్ట్రంలో క్యాంపస్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించాం. తెలంగాణలో నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన ఎకోసిస్టం ఉంది. దీనికి ఈ ఎక్స్ లెన్స్ సెంటర్ సేవలు మరింత ఉపయోగపడతాయి. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులకు తమ దేశంలో ఉన్నత స్థాయి నైపుణ్యాల్లో శిక్షణ అందించడానికి కూడా ఆస్ట్రేలియా అంగీకరించింది". ఎంఓయు కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు ఐ.సాయిక్రిష్ణ, ఆస్ట్రేలియా ప్రతినిధులు క్యామ్ గ్రీన్, కరేన్ సాండర్ కాక్, నథానియెల్ వెబ్, స్టీవెన్ బిడిల్, హిల్లరీ మెక్ గీచి, స్టీవెన్ కానోలీ, విక్రం సింగ్, ఐటీ శాఖ చీఫ్ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కడుపునిండా విషమే

- సిరీస్ ఫ్యాక్టరీ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆర్ కాదా?
- అయ్య ముఖ్యమంత్రిగా, కొడుకు మంత్రిగా వేల ఎకరాలు ధారాదత్తం చేశారు
- హిల్ట్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి కౌంటర్

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

కేటీఆర్ కడుపునిండా విషమే ఉంది. విషం కక్కడానికి కూడా ఒక హద్దు, అదుపు, పద్ధతి ఉంటుంది. కేటీఆర్ ది కడుపుమంట అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ విమర్శలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిప్పికొట్టారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ ఆరోపణలపై మీడియా అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. హిల్ట్ పాలసీలో రెండు అంశాలు బీఆర్ఎస్ పాలనలో వచ్చినవే, ఆ ఫైల్‌పై మంత్రిగా కేటీఆర్ సంతకం చేసిన సంగతి మరిచారా? గత ప్రభుత్వంలో కోకాపేట, నియోపోలిస్ ప్లాట్లు వేలం వేశారు.. హిల్ట్‌ను దోపిడీ పాలసీ అంటున్న కేటీఆర్‌కు ఇవి గుర్తులేవా? అని విమర్శించారు. ఓఆర్ఆర్ నిర్వహణను కూడా వేలం వేశారు. అయ్య ముఖ్యమంత్రిగా కొడుకు పరిశ్రమల శాఖ మంత్రిగా కావలసిన వారి దగ్గర ముడుపులు తీసుకొని భూములను కన్వర్షన్ చేశారనీ గుర్తు చేశారు. ప్రభుత్వ భూములు వేలం వేశారనీ తెలిపారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా వేలాది ఎకరాలు వేలం వేశారు.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌బి నగర్‌లోని దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పివి రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇవ్వడం జరిగింది. అక్కడ కెమికల్ ఫ్యాక్టరీ తోటి భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని అక్కడి ప్రజలు ఆందోళన కూడా చేశారు. ఈ కెమికల్ ఇండస్ట్రీని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది బిఆర్ఎస్ కాదా? ఈ ఫైలుపై అయ్య కొడుకులు సంతకాలు చేయలేదా? ఏ పాలసీతో ఈ కన్వర్షన్ చేశారు. ఐడిపిఎల్ లో కూడా ఇదే విధంగా చేశారు. విషపూరితమైన ఆలోచననీ పొంగులేటి దుయ్యబట్టారు.



# భారత్‌కు ఇంధన సరఫరా కొనసాగిస్తాం

- సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతాం
- *96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే*
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

**న్యూ ఢిల్లీ :** భారత పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ.. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్– రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్–రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకరాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్– యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్–రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.

**ఉగ్రవాదంపై పోరుకు కలిసి నడుస్తాం: ప్రధాని మోదీ**

మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్ – రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కోలోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.



Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. **RNI No.: TELTEL/2000/00272**. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.